


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

18వ వసంతంలోకి తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :148 సోమవారం , సెప్టెంబర్ 15, 2025, పేజీలు -20 వెల :5/-


## రాష్ట్ర అభివృద్ధిలో ఇంజనీర్స్ భాగస్వాములు కావాలి..

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)




తమ మేధోశక్తితో మానవ మనుగడకు ఎన్నో ఫలాలను అందించిన ఘనత ఇంజనీర్లదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఇంజనీర్స్ డే సందర్భంగా.. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఇంజనీర్లరందరికీ ముఖ్యమంత్రి ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినమైన (సోమవారం)సెప్టెంబర్ 15ను పురస్కరించుకొని, ఆయన జ్ఞాపకార్థం ఇంజనీర్స్ డే జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశ ఆర్థికాభివృద్ధికి, భారతావని ప్రగతికి బలమైన పునాదులు నిర్మించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విశ్వేశ్వరయ్య ఇంజినీరుగా, దార్శనికుడిగా, విద్యాప్రదాతగా, నిపుణుడిగా, పారిశ్రామిక ప్రగతి చోదకుడిగా ప్రత్యేకతను చాటారన్నారు. అత్యుత్తమ ఇంజనీరింగ్ సాంకేతికతతో వివిధ రంగాలలో ఆయన చేసిన కృషి భారతదేశ ఇంజనీరింగ్ రంగానికి ఆదర్శంగా నిలిచాయని సీఎం చెప్పారు. మూసీ వరదల నుంచి హైదరాబాదు నగరాన్ని రక్షించేందుకు జల నియంత్రణ ప్రణాళికలు రూపొందించారని గుర్తు చేశారు. ఇంకా ఎన్నో గొప్ప నిర్మాణాలు చేపట్టటంలో ప్రత్యేక చొరవ చూపించారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర, ఇంజనీరింగ్ విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పరిశోధకులు అందరూ మోక్షగుండం విశ్వేశ్వరయ్యని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధిలో ఇంజనీర్స్ తమ వంతు పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## మేడారంలో సీతక్క పర్యటన ప్రతిపక్షాలకు స్ట్రాంగ్ కౌంటర్



### ఈ నెల 17 నుంచి పోషణ మాసం ప్రారంభం

- ప్రతి ఇంటిలో పోషణపై చైతన్యం కల్పించడమే ఈ మాసం ప్రధాన ఉద్దేశ్యం
- మెగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి
- ఐసిడిఎస్ ప్రాజెక్టుకు రూ.30 వేలు, ప్రతి జిల్లాకు రూ.50 వేలు నిధులను విడుదల
- జంక్‌ఫుడ్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ

2

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మేడారం మహాజాతర నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. ఈ మేరకు ఆమె మేడారంలో పర్యటించారు. స్థానిక ఎస్పీ శబరీష్‌తో బైక్‌పై తిరుగుతూ పనులను పర్య వేక్షించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మీడియా తో మాట్లాడారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వచ్చే ఏడాది జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించ బోతున్నామని సీతక్క ధీమా వ్యక్తం చేశారు . మేడారం జాతరపై ప్రతి పక్షాలు చిల్లర రాజకీయాలు మానుకో వాలని సీతక్క కౌంటర్ ఇచ్చారు. కొందరు స్వార్థం కోసం మేడారంపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గద్దెలు మారుస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని -మిగతా2లో

## 200 రోజులు గడిచినా మృతదేహాలు వెలికితీయరా



-ఎస్ఎల్‌బిసి ఘటనపై దర్యాప్తు చేయడానికి ఎందుకు ఒక్క బృందాన్ని కూడా పంపలేదు
-కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి): శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బిసి) సొరంగం కూలిన ఘటన జరిగి 200 రోజులు దాటినా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ సర్కారు నేరపూరిత నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కెటిఆర్ ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగురు బాధితుల మృతదేహాలను కూడా వెలికితీయలేకపోయింది, కుటుంబాలకు ఎటువంటి పరిహారం కూడా చెల్లించలేదని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్నపాటి సమస్యలకే జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందాన్ని పంపించి హంగామా సృష్టించిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఎస్ఎల్‌బిసి ఘటనపై దర్యాప్తు చేయడానికి ఎందుకు ఒక్క బృందాన్ని కూడా పంపలేదని ప్రశ్నించారు. -మిగతా2లో

## గ్రూప్-1పై కేటీఆర్ వ్యాఖ్యలు ఎంపీ చామల స్ట్రాంగ్ కౌంటర్

గ్రూపు 1 ఉద్యోగాలు రాకూడదని కెటిఆర్ కుట్ర



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): గ్రూప్-1 పరీక్షలపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. గ్రూప్-1 ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో రాకూడదని కేటీఆర్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. పరీక్షల్లో 563 అభ్యర్థుల దగ్గర రూ.3కోట్ల లెక్కన తీసుకొని ప్రభుత్వం వాళ్లను ఎంపిక చేసిందని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ హయాంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. నిరుద్యోగుల కోసం సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. తల్లిదండ్రులు, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. న్యాయనిపుణుల సలహాలు తీసుకుని, ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డంకులు రావద్దన్న సదుద్దేశంతో గ్రూప్-1 పరీక్షలు నిర్వహించామని గుర్తుచేశారు. 563 మంది అభ్యర్థుల తల్లిదండ్రులందరికీ మూడు కోట్లు పెట్టే స్థోమత ఉంటుందా..? -మిగతా2లో




## తెలంగాణను ప్రముఖ వెడ్డింగ్ గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ధ్యేయం

### అద్భుతమైన వెడ్డింగ్ డెస్టినేషన్ల పరిశ్రమ ఏర్పాటు -మంత్రి జూపల్లి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి):పెళ్లి వేడుకలు జరిపించేందుకు ప్రపంచంలో ప్రముఖ గమ్యస్థానంగా తెలంగాణను చూపించడమే ధ్యేయంగాప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. భారతదేశంలో పెళ్లిళ్ల పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని, దానిలో తెలంగాణ రాష్ట్రం కీలకపాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. 2లో

## 7,441 బి.ఇడి సీట్లు భర్తీ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): రాష్ట్రంలో బ్యాచ్‌లర్ ఆఫ్ ఎడ్యుకేషన్(బి.ఇడి) సీట్ల భర్తీకి నిర్వహించిన రెండో విడత టిజి ఎడ్‌సెట్ కౌన్సెలింగ్‌లో 7,441 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. ఈ మేరకు ఆదివారం టిజి సెట్స్ కన్వీనర్ పాండురంగారెడ్డి సీట్ల కేటాయింపు వివరాలు వెల్లడించారు.రెండో విడత కౌన్సెలింగ్‌లో కన్వీనర్ కోటాలో మొత్తం 10,005 బి.ఇడి సీట్లు అందుబాటులో ఉండగా, 12,076 మంది వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నట్లు పేర్కొన్నారు. మొదటి విడతలో 9,955 సీట్లు కేటాయించగా, 4,474 మంది విద్యార్థులు రిపోర్టింగ్ చేసినట్లు తెలిపారు. రెండో విడత కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 18 వరకు కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాలని అన్నారు. రిపోర్టింగ్ సమయంలోనే ఆయా కాలేజీల్లో విద్యార్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు పాండురంగారెడ్డి పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి):




హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో వర్షం మొదలైంది. నగరంలోని బోడుప్పల్, మేడిపల్లి, ఉప్పల్, రామంతాపూర్, అల్వాల్, సుచిత్ర, కొంపల్లి, హయత్ నగర్, కొటి, రాంనగర్, ఆర్టీసీ x రోడ్డు తదితర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. కాసేపట్లో నగరంలోని ఇతర ఏరియాలకూ విస్తరించే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కూడా వర్షాలు పడుతాయని తెలిపారు.



## ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు మరో స్వర్ణం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి):ప్రపంచబాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు మరో స్వర్ణ పతాకం లభించింది. 48 కిలోల విభాగంలో మీనాక్షి హుడా బంగారు పతకం సొంతం చేసుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కజికిస్థాన్‌కు చెందిన 2లో

## సింగరేణి మనుగడను ప్రభుత్వం కాపాడాలి:కొప్పుల ఈశ్వర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి):



తెలంగాణలో ఏకైక ప్రభుత్వ రంగ పరిశ్రమగా ఉన్న సింగరేణి మనుగడను ప్రభుత్వం కాపాడాలని బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సింగరేణిపై సమీక్ష చేసి, సింగరేణి కార్మిక వర్గాన్ని తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడారని మండిపడ్డారు. 2లో

## అస్సాంలో 5.8 తీవ్రతతో భూకంపం

పరిస్థితిని సమీక్షిస్తున్నాం: సీఎం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి):




అస్సాంలో ఆదివారం నాడు భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.8గా నమోదైంది. ఉదల్‌గిరి జిల్లాకు 16 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందని సంబంధిత అధికారులు గుర్తించారు. భూమికి 5 కిలోమీటర్ల లోతున ఇది సంభవించినట్టు అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో పశ్చిమ బెంగాల్, భూటాన్‌లోనూ ప్రకంపనలు వచ్చాయి.అస్సాంలో భూకంపం - మిగతా2లో

## భారత్‌పై సుంకాల విధింపు అతి పెద్ద పని



వాషింగ్టన్ : రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై తాను విధించిన సుంకాలు వాషింగ్టన్, న్యూఢిల్లీ మధ్య సంబంధాలను దెబ్బతీశాయని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పారు. అమెరికా న్యూస్ నెట్‌వర్క్ ఫాక్స్ న్యూస్‌కు ఆయన శుక్రవారం ఇంటర్వ్యూ ఇస్తూ 'చూడండి రష్యాకు భారత్ అతి పెద్ద వినియోగదారు. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నందున నేను భారత్‌పై యాభై శాతం టారిఫ్ విధించాను. అలా చేయడం అంత తేలికేమీ కాదు' అని అన్నారు. న్యూఢిల్లీపై సుంకాలు విధించడం అతి పెద్ద పని అని తెలిపారు. -మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# మేడారంలో సీతక్క పర్యటన..

-మొదటిపేజీ తరువాయి

తుది డీపీఆర్ ఇంకా సిద్ధం కాలేదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే తుది డిజైన్లు ఫైనల్ అవుతాయని వివరించారు. ఈ మహా మేడారం జాతరకు రూ.150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామని చెప్పుకొచ్చారు. మేడారంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని మంత్రి సీతక్క గుర్తు చేశారు.

## 200 రోజులు గడిచినా మృతదేహాలు వెలికితీయరా

-మొదటిపేజీ తరువాయి

ఒక్క ప్రశ్న కూడా ఎందుకు లేవనెత్తలేదని అడిగారు. బిజెపి బడే భాయ్ ఎందుకు తెలంగాణలో కాంగ్రెస్ చోటే భాయ్‌ని ఎప్పుడూ కాపాడుతున్నారు.. ఇది ఎలాంటి అపవిత్ర బంధం.. అని ఆయన నిలదీశారు. ఆరుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయి 200 రోజులు దాటినా ప్రభుత్వానికి పట్టడం లేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన రోజున, ఆ ఆరు కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని కెటిఆర్ తెలిపారు.ఆ ఆరుగురి ప్రాణాలను బలిగొన్న వారికి శిక్ష పడేలా చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ విధ్వంసం చేసిన ప్రతి దానితో పాటు ఎస్ఎల్‌బిసి సొరంగం కూలిపోవడానికి గల కారణాలకు తాము సమాధానాలు రాబడతాం, ఇది బిఆర్ఎస్ వాగ్దానం అని కెటిఆర్ హామీ ఇచ్చారు.

## అస్సాంలో 5.8 తీవ్రతతో భూకంపం..

-మొదటి పేజీ తరువాయి :

అస్సాంలో భూకంపం సంభవించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారని, పలువురు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారని తెలుస్తోంది. పరిస్థితిని డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందాలు చురుకుగా సమీక్షిస్తున్నాయి. కాగా, ఈ ఘటనలో ఎవరూ గాయపడినట్టు సమాచారం లేదని, తమ టీమ్‌లు అప్రమత్తంగా ఉన్నాయని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఉదల్ గిరిలో 5.6 తీవ్రతతో భూకంపం సంభవించిందని, అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం ఉందని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని తెలిపారు. అస్సాంలో భూకంపం సంభవించిందని, ప్రజల భద్రత కోసం ప్రార్థిస్తున్నానని కేంద్ర మంత్రి, మాజీ ముఖ్యమంత్రి సర్బానంద్ సోనోవాల్ సోమాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం అస్సాం పర్యటనలో ఉన్నారు.

## భారత్‌పై సుంకాల విధింపు అతి పెద్ద పని

-మొదటి పేజీ తరువాయి:

దీనివల్ల భారత్‌తో విభేదాలు తలెత్తాయని చెప్పారు. భారత్, అమెరికా మధ్య సంబంధాలు ఇటీవలి కాలంలో దెబ్బతిన్న విషయం తెలిసిందే. దీనికి కారణం రష్యా నుంచి భారత్ చమురును కొనుగోలు చేయడమే. దీనిపై ఆగ్రహించిన ట్రంప్ భారత్‌పై ప్రతీకార సుంకాలు విధించారు. దీంతో మొత్తం సుంకాల భారం యాభై శాతానికి చేరింది. భారత్ దిగుమతులు ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధానికి ఆజ్యం పోస్తున్నాయని ట్రంప్ ఆరోపిస్తున్నారు. కాగా భారత్, అమెరికా మధ్య జూలైలో ఐదో రౌండ్ వాణిజ్య చర్చలు జరిగాయి. ఆగస్టులో తదుపరి విడత చర్చలు జరగాల్సి ఉన్నప్పటికీ అవి రద్దయ్యాయి. తిరిగి ఎప్పుడు ప్రారంభమయ్యేదీ తెలియడం లేదు. వాణిజ్యంపై ప్రధాని మోడీతో త్వరలోనే చర్చలు జరుపుతానంటూ ట్రంప్ కొద్ది రోజుల క్రితం ప్రకటించారు. దీనిపై మోడీ కూడా సానుకూలంగానే స్పందించారు.

## లండన్‌లో వలస వ్యతిరేక, జాత్యాహంకారానికి వ్యతిరేకంగా నిరసనలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి):

బ్రిటన్ రాజధాని లండన్ శనివారం నిరసనలతో హోరెత్తింది. మితవాద కార్యకర్త టామీ రాబిన్సన్ నేతృత్వంలో నిర్వహించిన 'యునైటెడ్ ది కింగ్‌డమ్' ర్యాలీలో లక్షకు పైగా ఆందోళనకారులు పాల్గొన్నారు. బిగ్ బెన్ నుండి థేమ్స్ నది మీదుగా, వాటార్లు రైల్ స్టేషన్ మీదుగా సుమారు ఒక కిలోమీటరు మేర ఆందోళనకారుల సమూహం నిండిపోయింది. జాత్యాహంకారానికి వ్యతిరేకంగా 'స్టాండ్ అప్ టు రేసిజమ్' పేరుతో మరో నిరసన జరిగింది. ఈ నిరసనలో సుమారు ఐదువేలమంది పాల్గన్నారు. రెండు గ్రూపుల మధ్య విభేదాలు రాకుండా ముందుజాగ్రత్త చర్యగా భారీగా భద్రతా దళాలను మోహరించారు. అయితే యునైటెడ్ కింగ్ డమ్ మద్దతుదారులు ప్రత్యర్థులపై దాడికి పాల్పడ్డారు. కంచెలను దాటుకుని వచ్చేందుకు యత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో పోలీసులపై బాటిల్స్‌ను విసిరిగొట్టడంతో పాటు వ్యక్తిగతంగా దాడికి యత్నించినట్లు మెట్రోపాలిటన్ పోలీసులు తెలిపారు. సుమారు తొమ్మిది మందిని అరెస్ట్ చేశామని అన్నారు. మరికొంతమందిని అదుపులోకి తీసుకోనున్నామని అన్నారు.రాబిన్సన్ అలియాస్ స్టీఫెన్ యాక్సీ లెన్నాన్ జాతీయ వాద మరియు ఇస్లాం వ్యతిరేక ఇంగ్లీష్ డిఫెన్స్ లీగ్‌ను స్థాపించారు. బ్రిటన్‌లో ప్రముఖ మితవాద వ్యక్తుల్లో ఆయన ఒకరు. యుకె ప్రధాని కీర్ స్టార్మర్‌కు వ్యతిరేకంగా మరియు 'వలసలను ఆపండి', 'శరణార్థులను తిరిగి పంపండి, 'మా పిల్లలను రక్షించండి' అంటూ నినాదాలు చేశారు. రెండు రోజుల క్రితం హత్యకు గురైన అమెరికా కార్యకర్త చార్లీ కిర్క్‌కి నివాళులు అర్పించారు. ఇటీవల నిర్వహించిన అతిపెద్ద ర్యాలీల్లో ఇది ఒకటని మెట్రో పాలిటన్ పోలీసులు తెలిపారు. 2023 నవంబర్‌లో పాలస్తీనా మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో సుమారు 3,00,000మంది పాల్గొన్నారు.

# ఈ నెల 17 నుంచి పోషణ మాసం ప్రారంభం

-మొదటి పేజీ తరువాయి: ఈ నెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోషణ మాస మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. చిన్నారులు, మహిళల ఆరోగ్యం, పోషకాహారాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ మహోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తోంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేలా అంగన్వాడీ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికీ పోషణ సందేశం చేరవేసేలా ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేసింది. పోషణ మాసం మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులంతా చురుకుగా పాల్గొనాలని, తమ తమ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాలకు ప్రోత్సాహం కల్పించాలని మంత్రి సీతక్క రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు అందరికి లేఖలు పంపారు. ఈ సందర్భంగా ఆదివారం మంత్రి సీతక్క ఒక ప్రకటన విడుదల చేశారు. కుటుంబ ఆరోగ్యానికి పోషకాహారం మొదటి అడుగు అయిన నేపథ్యంలో, ప్రతి ఇంటిలో పోషణపై చైతన్యం కల్పించడమే ఈ మాసం ప్రధాన ఉద్దేశ్యమని ఆమె పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతి ఐసిడిఎస్ ప్రాజెక్టుకు రూ.30 వేలు, ప్రతి జిల్లాకు రూ.50 వేలు నిధులను విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులను ఉపయోగించి గ్రామస్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు పోషణపై చైతన్య కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు, ఆరోగ్య పరీక్షల క్యాంపులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. జంక్‌ఫుడ్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ ఈ పోషణ మాసం సందర్భంగా చిన్నారులకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యతో పాటు, శరీరానికి అవసరమైన పోషకాహారాన్ని అందించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సీతక్క ఆ ప్రకటనలో తెలిపారు. జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించేందుకు, అలాగే చక్కెర, ఉప్పు, నూనె వాడకంపై ప్రజల్లో అవగాహన పెంచేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో సక్రమమైన ఆహారపు అలవాట్లను పెంపొందించేందుకు అంగన్వాడీ కార్యకర్తల సహకారంతో ప్రతి ఇంటికీ పోషణ సందేశం తీసుకెళుతామని పేర్కొన్నారు. పోషణ మిషన్‌లో పురుషుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా కుటుంబాల్లో పోషకాహారంపై సమగ్ర అవగాహన కలిగించాలన్నదే ఈ కార్యక్రమ ఉద్దేశమని మంత్రి తెలిపారు. వోకల్ ఫర్ లోకల్ నినాదంతో గ్రామీణ స్థాయిలో ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించి ఆత్మనిర్భరతను పెంచే కార్యక్రమాలు కూడా ఇందులో భాగంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. టెక్నాలజీ వినియోగంతో గ్రామస్థాయిలోనూ పోషణ డేటాను సేకరించి, వాటిపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపడతామని వెల్లడించారు. మెగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి పోషణ మాస కాలంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఇప్పటికే చర్యలు చేపట్టినట్టు మంత్రి తెలిపారు. పోషణ తెలంగాణ నిర్మాణం మనందరి బాధ్యత, ప్రతి గ్రామం, ప్రతి కుటుంబంలో ఈ చైతన్యం పెంపొందాలి, ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ మహోత్సవాన్ని విజయవంతం చేసి, ఆరోగ్య తెలంగాణకు బాటలు వేస్తామని అన్నారు. పోషణ మాసంలో భాగంగా ప్రతి రోజు చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను సిద్ధం చేసి జిల్లాలకు పంపించామని, అందుకు అనుగుణంగా ఆయా కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో చేపట్టాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలంతా చురుకైన పాత్ర వహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోషిత, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంలో ఈ పోషణ మాసం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్రూప్-1పై కేటీఆర్ వ్యాఖ్యలు.. ఎంపీ చామల స్ట్రాంగ్ కౌంటర్

-మొదటి పేజీ తరువాయి: బీఆర్ఎస్ కి ఓటేయని ప్రజలు బాధపడుతూ ఉండాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారని చెప్పుకొచ్చారు. రాజకీయ ప్రయోజనం తప్ప ప్రజల మీద బీఆర్ఎస్ నేతలకు ప్రేమ లేదని పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో ప్రభుత్వంపై కేటీఆర్ నిందలు వేస్తున్నారని చామల ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కేటీఆర్‌కి.. గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థుల తల్లిదండ్రులు మీడియా ముందుకొచ్చి బుద్ధి చెప్పాలని అన్నారు. నిన్న(శనివారం) కేటీఆర్ మాట్లాడిన మాటల్లో.. ప్రజలకు నిజం తెలియాలంటే 563 గ్రూపు-1 అభ్యర్థుల తల్లిదండ్రులు స్పందించాలని ఆయన కోరారు. ఇవాళ(ఆదివారం) తాను మాట్లాడిన తర్వాత తక్షణమే వారెక్కడుంటే అక్కడ నుంచి వీడియోలు చెయ్యాలని చామల పిలుపునిచ్చారు. తమ ఆర్థిక స్థోమతను వీడియోలో వివరించాలని కోరారు. ఇది పార్టీ సమస్య కాదని.. మన బిడ్డల సమస్యని స్పష్టం చేశారు. రోడ్డు మీదికి రావాలి.. ప్రెస్‌మీట్‌లు పెట్టాలని సూచించారు. లేని సమస్యను సృష్టిస్తున్న కేటీఆర్‌ను చెప్పు దెబ్బలు కొట్టాలని ఎంపీ చామల ధ్వజమెత్తారు.

# తెలంగాణను ప్రముఖ వెడ్డింగ్ గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ధ్యేయం

-మొదటి పేజీ తరువాయి: ప్రపంచం మొత్తం భారతదేశాన్ని వెడ్డింగ్ డెస్టినేషన్‌గా చూస్తోందని, అలాంటి సమయంలో తెలంగాణను ప్రపంచ పటంలో వివాహ వేడుకల హబ్‌గా నిలపాలన్నదే తమ సంకల్పమని పేర్కొన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని అక్షయ కన్వెన్షన్‌లో పర్యాటక శాఖ సహకారంతో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన నాల్గవ సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్‌లో మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వివిధ థీమ్స్, బడ్జెట్లకు అనుగుణంగా పెళ్లిళ్లను జరిపేందుకు అద్భుతమైన వేదికగా తెలంగాణ రాష్ట్రం ఉందని అన్నారు. పురాతన కోటలు, రాజమహాళ్లు, దట్టమైన అడవులు, నదులు సరస్సులు, కొండలు, ఆధునిక విలాసవంతమైన హోటళ్లు – తెలంగాణలోని ఈ సంపద ప్రపంచ స్థాయి వెడ్డింగ్ డెస్టినేషన్‌గా మార్చగల ఎన్నో అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయని వివరించారు. వెడ్డింగ్ ప్లానర్లు తెలంగాణను కేవలం ఒక రాష్ట్రంగా కాకుండా, ఒక జీవించే సంస్కృతిగా కొత్త దృష్టితో చూసి, దీనిని భారతదేశంలోనే కాక, అంతర్జాతీయంగా పరిచయం చేయాలని మంత్రి జూపల్లి పిలుపునిచ్చారు. పెళ్లి అనేది కేవలం రెండు మనసుల కలయిక మాత్రమే కాకుండా, రెండు కుటుంబాలు, రెండు సంస్కృతుల మిళితమని పేర్కొన్నారు. తెలంగాణలో ఉన్న పర్యాటక ప్రదేశాల్లో పెళ్లి వేడుకలు పూర్తి చేసుకోవాలని, మధుర స్మృతులను పదిలపరచుకోవాలని కాబోయే వధూవరులకు ఆయన సూచించారు. అద్భుతమైన వెడ్డింగ్ డెస్టినేషన్ల పరిశ్రమ ఏర్పాటుకు ప్రణాళికల రూపకల్పన తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గమ్యస్థానాల గురించి వివరాలను ప్రచారంలోకి తీసుకువచ్చి వివాహ వేడుకలను ఎందుకు తెలంగాణలో చేసుకోవాలో తెలిపేలా ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని అద్భుతమైన వెడ్డింగ్ డెస్టినేషన్లను పరిశ్రమకు ప్రత్యక్షంగా పరిచయం చేసేందుకు ప్రత్యేక పర్యటనలు ఏర్పాటు చేస్తామని అన్నారు. లైసెన్సులు, అనుమతులు, లాజిస్టిక్స్ , వివాహాల నిర్వహణకు అవసరమైన అనుమతులు వేగంగా మంజూరు చేస్తామని తెలిపారు. ప్రైవేట్-పబ్లిక్ భాగస్వామ్యంతో ఈ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కొత్త విధానాలు సిద్ధం చేస్తున్నామని చెబుతూ "మీరు ఆలోచించండి, మేము అమలు చేస్తాం' అనే నినాదంతో పర్యాటక శాఖ ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. మీరు దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ వెడ్డింగ్ ఈవెంట్‌గా నిరూపించుకున్నారని, ఇప్పుడు దేశవ్యాప్తంగా నెంబర్ వన్ వెడ్డింగ్ ఈవెంట్‌గా ఎదిగే సమయం వచ్చిందని అన్నారు. తదుపరి ఎడిషన్‌కు సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ పేరును ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్‌గా మార్చి రాజస్థాన్, పంజాబ్, కాశ్మీర్, గోవా వంటి భారతదేశంలోని వివిధ సంస్కృతులను ఒకే వేదికపై పరిచయం చేయాలని నిర్వాహకులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, టీసీఈఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు, ప్రధాన కార్యదర్శి రవి బురా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు మరో స్వర్ణం

-మొదటిపేజీ తరువాయి: ప్రపంచబాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు మరో స్వర్ణ పతాకం లభించింది. 48 కిలోల విభాగంలో మీనాక్షి హుడా బంగారు పతకం సొంతం చేసుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కజికిస్థాన్‌కు చెందిన నాజిమ్ క్రైజైబేపై 4-1 స్ప్లిట్ డెషిషన్‌తో మీనాక్షి విజయం సాధించింది. కాగా, పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతాకం సాధించిన నాజిమ్‌కి భారత బాక్సర్ మీనాక్షి గట్టి పోటీ ఇచ్చింది. తొలి రౌండ్లో ప్రత్యర్థిపై పంచ్‌ల వర్షం కురిపించింది. దీంతో తొలి రౌండ్‌ను 4-1తో సొంతం చేసుకుంది. కానీ, రెండో రౌండ్‌లో నాజిమ్ కమ్‌బ్యాక్ ఇచ్చింది. రెండో రౌండ్‌లో మీనాక్షిపై 3-2 తేడాతో విజయం సాధించింది. మూడో రౌండ్ హోరాహోరీగా సాగింది. కానీ, ఈ రౌండ్‌లో ఎవరూ నిర్ణీత సమయంలో పాయింట్ సాధించలేకపోయారు. దీంతో నలుగురు జడ్జిలు మీనాక్షికి అనుకూలంగా ఓటు వేశారు. దీంతో మీనాక్షి 4-1 తేడాతో విజయం సాధించింది స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. ఇప్పటికే ఈ టోర్నమెంట్‌లో భారత బాక్సర్ లంబోరియా 57 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించింది.

# సింగరేణి మనుగడను ప్రభుత్వం కాపాడాలి:కొప్పుల ఈశ్వర్

-మొదటిపేజీ తరువాయి: సింగరేణి పట్ల డిప్యూటీ సిఎం భట్టికి మరింత శ్రద్ధ ఉండాలని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రాంతం పట్ల, సింగరేణి సంస్థ పట్ల ప్రేమ లేదు అని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడిన మాటలను ఆయన ఖండించారు.తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. సింగరేణిని కాపాడాలని కెసిఆర్ అనేక ప్రయత్నాలు చేశారని, కార్మికుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టారని తెలిపారు. దేశవ్యాప్తంగా 1400 బొగ్గు బ్లాకులను ప్రయివేటీకరణకు నిర్ణయం తీసుకున్నారని, కార్పొరేట్ సంస్థలను కాపాడటం కోసం బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరణ చేశారని చెప్పారు.తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాకులన్నీ సింగరేణికి దక్కాలని కెసిఆర్ అన్నారని గుర్తు చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక 4 బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరణ చేశారని, 4 బొగ్గు బ్లాకులను కాపాడటం కోసం కెసిఆర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. కేంద్రంలో బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి,డిప్యూటీ సిఎం భట్టి బొగ్గు బ్లాకుల వేలం పాటలో కలిసి పాల్గొన్నారని గుర్తు చేవారు. సింగరేణిని కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాకు ఎట్లా వచ్చిందని, కర్ణాటకలో కాపర్, బంగారం గనులను సింగరేణి దక్కించుకుందని సింగరేణి సంస్థ ప్రకటించిందని అన్నారు. కేంద్రంలో,రాష్ట్రంలో అధికారంలో ఉన్నా కాంగ్రెస్ సింగరేణికి ఏం చేయలేదని విమర్శించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ తెస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, సింగరేణి సంస్థలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మంత్రులు, ఎంఎల్ఎలు ఆధిపత్యం పెరిగి, సింగరేణి నాశనం అయ్యే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. సింగరేణి సిఎండి కాంగ్రెస్ చెప్పుచేతల్లో పనిచేస్తున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థ మనుగడ ప్రమాదంలో పడిందని అన్నారు. సింగరేణి మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం సింగరేణి కార్మికుల్లో భరోసా నింపాలని పేర్కొన్నారు. నాలుగు బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకు అప్పగించాలని కోరారు. తెలంగాణపై బిజెపి, కాంగ్రెస్ కక్షగట్టారని మండిపడ్డారు. సింగరేణిపై వివక్ష ఎందుకు%ొ% సింగరేణికి ఎందుకు బ్లాకులు ఇవ్వడం లేదని కొప్పుల ఈశ్వర్ నిలదీశారు.

# యూరియా కోసం రైతు ఆత్మహత్య యత్నం

-ప్రభుత్వ అసమర్ధత వలన రైతుల ఆత్మహత్యలు.
-ౖరైతులు ఎవరు అధర్య పడొద్దు ధైర్యంగా నిలబడి ప్రభుత్వంతో కొట్లాడి పంటలను కాపాడుకోవాలి.
-రైతు నరసయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక





యూరియా దొరకక ఆత్మహత్యాయత్నం చేసుకున్న రైతు నరసయ్యను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ...కొత్తగూడెం మండల కేంద్రం, బూర్క గుంపు కు చెందిన మల్లెల నరసయ్య గత నెల రోజులుగా యూరియా కోసం తిరిగి తిరిగి ఒక్క బస్తా కూడా దొరకక విసిగి పోయిన రైతు, పంట తన కళ్ళముందుటనే నష్టపోతుంటే చూడలేక ఆత్మహత్యాయత్నం చేసుకున్న రైతును శనివారం రోజు నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ..ఈ సందర్భంగా మాట్లాడుతూ..రైతులు ఎవరు అధైర్య పడొద్దు ధైర్యంగా నిలబడి ప్రభుత్వంతో కొట్లాడి పంటలను కాపాడుకోవాలి..రైతులు తమ పంటలను కోల్పోయి అధైర్యపడి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రావడానికి ప్రధాన కారణం ప్రభుత్వం అసమర్ధతే..స్థానిక మంత్రి సీతక్క తన నియోజకవర్గ రైతులను కాపాడుకునే స్థితిలో లేకపోవడం దురదృష్టకరం ,ఇప్పటికైనా రైతులకు అదనంగా యూరియా అందించి పంటలను, రైతులను కాపాడుకోవాలని మంత్రి సీతక్క కి విజ్ఞప్తి చేస్తున్నాను..రైతుల ఈ దుస్థితికి కారణమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,స్థానిక మంత్రి సీతక్క వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాను,ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నాగేల్ వెంకటనారాయణ గౌడ్, కొత్తగూడెం మండల పార్టీ అధ్యక్షుడు వేణు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి వేనుముద్దుల శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేవోజు సదానందం, వార్డ్ అధ్యక్షులు ఇతర మండల పార్టీ నాయకులు క్లస్టర్ బాధ్యతలు పాల్గొన్నారు

# మట్టి మనుషులను పోరాట యోధులు గా మార్చింది ఎర్ర జెండానే

-తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే
-సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ప్రకాష్ రావు

సదాశివపేట,సెప్టెంబర్ 14,(తెలంగాణ పత్రిక)



చరిత్రను బిజెపి నేతలు చెరిపేసినంత మాత్రాన చెరిగిపోదని తెలంగాణ సాయుధ పోరాటం నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి. ప్రకాష్ రావు అన్నారు. ఆదివారం సదాశివపేటలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను సిపిఐ జిల్లా కార్యదర్శి తాజోద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి ప్రకాష్ రావు మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15 స్వాతంత్రం వచ్చిన హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం పరిపాలనలో ఉందన్నారు. ఇక్కడి ప్రజలను దొరలు, దేశ్ ముఖ్ లు, జమీందా ర్ లు, జాగిర్దార్ లు అనేక రకాల ఇబ్బందులకు గురి చేశారన్నారు. నిజాం సంస్థానం భారతదేశంలో విలీనం కావాలని 1947సెప్టెంబర్ 11న తెలంగాణ సాయుధ పోరాటానికి సిపిఐ నేతలు రావి నారాయణరెడ్డి, మగ్దూ0 మొయియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, చాకలి ఐల్లమ్మ, దొడ్డి కొమురయ్య, షోయిబుల్లా ఖాన్, రాజాబ్ అలీ లు పిలుపునిచ్చారని కమ్యూనిస్టులో పోరాటంతో 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బిజెపి నేతలు వక్రీకరిస్తున్నారని ఆయన ఆరోపించారు. చరిత్ర కలిగిన సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తూ హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరిస్తుందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రెహమాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు షఫీ అహ్మద్, మండల కార్యదర్శి పాండు, పట్టణ కార్యదర్శి అనసూజా, మునిపల్లి మండల కార్యదర్శి గంగమ్మ, సిపిఐ నాయకులు బుజ్జమ్మ, ముస్తఫా, పూలమ్మ, శంకరప్ప, సాధిక్ అలీ, బిపాషా, సంజీవ్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

-ప్రభుత్వ బడుల బలోపేతానికి విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలి -
-ఎండి. సలీం షరీఫ్ కోదాడ మండల విద్యాధికారి

కోదాడ : సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక )



జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జడ్పీహెచ్ఎస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు ముక్కామల జానకిరామ్, డాక్టర్ పెండం కృష్ణ కుమార్ ఫౌండేషన్ వారి జిల్లా బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత బడుగుల సైదులు ను శాలువా పూలమాలలతో సన్మానించడం జరిగింది. ముఖ్యఅతిథిగా కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు ఉన్నతికి ఉపాధ్యాయుల చేసిన కృషిని కొనియాడినారు అవార్డులు సన్మానాలు మరింతగా బాధ్యతలు పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ వాకర్స్ క్లబ్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా తిప్పలు తప్పవా

-యూరియా బస్తా కోసం పడిగాపులు గాస్తున్నా రైతన్న
-యూరియా వచ్చేదెప్పుడు రైతుల కష్టం తీరేదిఎప్పుడు
-రైతును నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్
-అన్నదాతల యూరియా అరిగోసకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం
-6.12లక్షల మెట్రిక్ టన్నులు పంపిన కేంద్రం..
-1.76లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రంవద్ద నిల్వలు..
-19,600వేల మెట్రిక్ టన్నులు పంపిణీకి సిద్దం..
-బ్లాక్ మార్కెటులో రైతుల సబ్సిడీ యూరియా..
-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ధ్వజం..

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 14 ( తెలంగాణ పత్రిక )





తెలంగాణ రాష్టంలో రైతులు యూరియా కోసంలబో దిబో అని అర్థనాదాలు చేస్తున్న ప్రజల గురుంచి,రైతన్నల గురుంచి, సర్కార్ చిన్నచూపు చూస్తూ ఇచ్చిన 6 గ్యారంటీ లను, 420 హామీలను గాలికి వదిలేసి మొద్దు నిద్రపోతున్న కాంగ్రెస్ సర్కార్.తెలంగాణా రాష్టంలో యూరియాకోసం రైతులు పడుతున్న అరిగోసకు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలే కారణమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం కోరినట్లు 6.12లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపించినట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంవద్ద 1.76లక్షల యూరియా నిల్వలు ఉందని, అయినా యూరియా కొరత ఏర్పడటం సందేహాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ నేతలు వ్యాపారులతో కుమ్మక్కై యూరియాను బ్లాక్ మార్కెటుకు తరలించారని ఆరోపించారు. రాష్టానికి సరిపడా నిల్వలు పంపించినారని ముఖ్యమంత్రి తెలుపగా, మంత్రులు మాత్రం ఆ నెపాన్ని కేంద్రంపై రుద్దే విఫల ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షా 85వేల మెట్రిక్ టన్నుల డిఎపి, 7లక్షల 20వేల మెట్రిక్ టన్నుల ఎన్పికెఎస్, 42వేల మెట్రిక్ టన్నుల ఎన్ఎస్పి సకాలంలో రాష్టానికి కేంద్రప్రభుత్వం సరఫరా చేసిందని సురేష్ రెడ్డి లెక్కలు బహిర్గతం చేశారు. రైతులకు యూరియా సరిగ్గా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారెంటీలు, 420హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. ముఖ్యమంత్రి తనకు ఆప్తుడని పదేపదే ప్రకటించే ఎమ్మెల్యే విజయరమణారావు నియోజకవర్గంలో రైతులకు ఏం సమాదానం చెబుతారని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం యూరియా అడిగిన రైతులకు బేడీలు వేసి జైళ్ళకు పంపించిన ఘనతను మూటగట్టుకుందని గుర్తు చేశారు. రైతుల కన్నీళ్ళతో కాలం వెళ్ళదీస్తున్న ఇరుపార్టీలకు తగిన గుణపాటం చెప్తామని హెచ్చరించారు. ఇప్పటికైన ప్రభుత్వం మేల్కొని రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, జిఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కనుకుంట్ల జోగేందర్, బొడ్డుపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల బోధనా ఫీజులు,ఉపకారవేతనాల బకాయిలను సత్వరమే విడుదల చేయాలి

-ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శివకుమార్ గౌడ్

రంగారెడ్డి సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక):-




పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల బోధనా ఫీజులు,ఉపకారవేతనాల బకాయిలను సత్వరమే విడుదల చేయాలి అని ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శివకుమార్ గౌడ్ అన్నారు.ఈ నెల 15వ తేదీ నుండి తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ,పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్(టీపీడీపీఎంఏ),ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇనిస్టిట్యూషన్స్ (ఫతీ) వృత్తి విద్యా కళాశాలలు చేపట్టనున్న కళాశాలల బంద్ కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు.రాష్ట్రంలో ఏటా 12.50 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారని వారు అన్నారు.ఇప్పటికే కోర్సులు పూర్తి చేసిన,చదువుతున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,ఈబీసీ విద్యార్థులకు ఉపకారవేతనాలు,ఇప్పుడు 2025-26 విద్యా సంవత్సరానికి 1000 కోట్ల అదనపు ఫీజులు అవసరం పడుతుందన్నారు.ఫీజు బకాయిలను సంక్షేమ శాఖల ద్వారా కళాశాలలకు టోకెన్లు ఇస్తున్నా,ట్రెజరీ నుండి మాత్రం నిధులు మంజూరు కావడం లేదని ఆరోపించారు.ఉన్నత విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దసరా పండగలోపే విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు.

## వాగులో మునిగి మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

-కొండు బానేష్ రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సభ్యులు

వాంకిడి ,సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక):-




కొమరం భీమ్ జిల్లా వాంకిడి మండలం ధాబా గ్రామానికి చెందిన మొహర్లె నిర్మల (35) , మొహర్లె గణేష్, (12) వడై మహేశ్వరి (9), అదే శశికళ (9), ప్రమాదవశాత్తు చిక్లి వాగులో మునిగి మృతి చెందారు. ధాబా గ్రామానికి చెందిన నిర్మల ఖాళీ ఎరువుల బస్తాలను చిక్లి వాగులో కడుగు తుండగా ఒక ఖాళీ ఎరువుల బస్తా వాగులో కొట్టుకు పోగా ఆ ఎరువుల బస్తాను గణేష్ తీసుకు రావడానికి వెళ్ళి వాగులో మునిగి పోయాడు. గమనించిన నిర్మల మరియు సమీప బంధువుల అమ్మాయిలు వడై మహేశ్వరి (9), అదే శశికళ గణేష్ ను కాపాడే ప్రయత్నం లో ముగ్గురు కూడా ప్రమాదవశాత్తు వాగులో మునిగి పోయి మృతి చెందారని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం సత్వరమే అన్ని విధాలుగా ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు 30 మంది విద్యార్థుల ఎంపిక

-అభినందించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్..



వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 14 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని ఘన్ముకుల మోడల్ స్కూల్ విద్యార్థులు ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలలో పాల్గొని,కబడ్డీ, ఖోఖో, వాలీబాల్,అథ్లెటిక్స్ పోటీలలో విజేతలుగా నిలిచి,30 మంది విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు షాబీర్ పాషా, ఉపాధ్యాయులు అభినందించారు.

## మేధ హై స్కూల్ లో ప్రిన్సిపల్ మధుకర్ రెడ్డి కరాటే మాస్టర్ రామ్మోహన్ రెడ్డి కరాటే బెల్ట్ టెస్ట్ ప్రోగ్రాం

తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్14




కరాటే మాస్టర్ మాట్లాడుతూ వైట్ బెల్ట్ నుండి ఎల్లో బెల్ట్ తీసుకున్న 12 మంది విద్యార్థులను అభినందించారు ప్రిన్సిపల్ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల ప్రతి అమ్మాయి తనను తను రక్షించుకుంటుంది చాలా ఉపయోగం ఉంటుంది అన్నారు ఈ కార్యక్రమంలోమాస్టర్ మాతంగి ప్రవీణ్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

## ఈనెల 19న ఛలో హైదరాబాద్



ముధోల్,14సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

ఈనెల 19న ఇంద్ర పార్క్ వద్ద జరగబోయే లంబడిల, గిరిజనుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన శక్తి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రామ్ నాథ్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎడ్ బిడ్ తండాలో ఛలో హైదరాబాద్ ఆత్మగౌరవ సభ పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడీలు, గిరిజనుల మీద కొంత మంది కావాలని దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. లంబాడీల మీద చేస్తున్న అవాస్తవాలను తిప్పి కొట్టాలని అన్నారు. లంబాడీలు, గిరిజనుల మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు కుట్ర లు చేస్తున్నారన్నారు. ఆత్మగౌరవ సభకు లంబాడీలు, గిరిజనులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ పోస్టర్లను విడుదల చేసిన వారిలో సురేష్, దత్తు, రాజు, మురళి, పండిత్ తోపాటు తదితరులున్నారు.ం

## పెన్షనర్స్,సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

సత్తుపల్లి సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక)



పట్టణంలోని కళాభారతి ఫంక్షన్ హాల్ నందు సత్తుపల్లి డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో ఈద్ మిలాద్ ఉన్ నబి ర్యాలీ



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు పట్టణంలో జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబి పురస్కరించుకుని ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో BRS నాయకుడు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. మిలాద్ ఉన్ నబి అనేది ప్రవక్త మొహమ్మద్ (SAW) జన్మదినోత్సవాన్ని గుర్తు చేసుకునే ప్రత్యేక ఉత్సవమని ఆయన అన్నారు. శాంతి, ప్రేమ, మానవత్వం, పరస్పర గౌరవానికి ఇది ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి మతం, వర్ణం, భాషకు మించి సమాన హక్కులు ఉండాలని, పరస్పర సహనం, ఐక్యత, స్నేహపూర్వక వాతావరణంలోనే సమాజ అభివృద్ధి సాధ్యమని ప్రిథ్వీరాజ్ అభిప్రాయపడ్డారు. ర్యాలీలో పాల్గొన్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## కుర్చీలు అందజేత

ఆలేరు, తెలంగాణ పత్రిక ప్రతినిధి:



ఆలేరు మండలంలోని శారాజిపేట ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ రచ్చ కావ్య శ్రీ రామ నర్సయ్య ఆలేరు మూడో వార్డు మాజీ కౌన్సిలర్ బేతి రాములు 30 కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్పత్రి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అనంతరం దాతలకు కృతజ్ఞతలు తెలియజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కృష్ణారెడ్డి, శోభారాణి ,యాకయ్య, అనుజ, సునీల్ ,పజల్, మరియమ్మ ,పార్వతి, మల్లేష్ ,రవి ,సరపు సంతోష్ ,అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంలో వరద సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే



కల్లూరు సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక)

మున్సిపాలిటీ కేంద్రంలోని జాతీయ రహదారి సమీపంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తమ అధికారిక కార్యక్రమాలు పూర్తి చేసుకొని తల్లాడ నుంచి భారీ వర్షంలో సత్తుపల్లి వెళ్తుండగా మార్గ మధ్యలో కల్లూరు ఆర్ అండ్ బి ఆఫీస్ దగ్గర భారీగా నీటి ప్రవాహాన్ని గమనించిన ఎమ్మెల్యే భారీ వర్షం లో కారు దిగి మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు తో చరవాణిలో మాట్లాడి మున్సిపాలిటీ బృందాన్ని అప్రమత్తం చేసి అక్కడ ఉన్న నదీ ప్రవాహం లాంటి వరద సమస్యను పరిష్కరించడం జరిగింది, అర్ధరాత్రి వర్షంలో ఎమ్మెల్యే గంటకు పైగా నడిరోడ్డుపై ఉండి అకాల వర్షంతో కాలనీలోకి వస్తున్న వరద నీటిని యుద్ధ ప్రాతిపదికన మున్సిపాలిటీ సిబ్బందితో కాలనీ వాసులకు సమస్య తలెత్తకుండా పరిష్కరించిన ఎమ్మెల్యే పై ప్రశంసల వెలుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

## చలో ఖమ్మం కలెక్టరేట్

-సర్వీస్ రోడ్డు ఏర్పాటుకై

పెనుమల్లి సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక)



మండల పరిధిలోని పాత కారాయి గూడెం,కొత్త కార్యగూడెం రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు కావాలని రహదారికి చిన్న వంతెనలు నిర్మించడంతో, వ్యవసాయ పనులకు ట్రాక్టర్స్, వరి కోత యంత్రాలు వెళ్లడం లేదని రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం సాగులో ఉన్న భూములను తక్కువ ధరకే ప్రభుత్వానికి ఇచ్చిన సందర్భంలో పొద్దున ఒప్పందం ప్రకారం హైవే అథారిటీ అధికారులు రైతు సోదరులకు ఇచ్చిన మాట తప్పడం వలన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ నేతృత్వంలో రైతు సోదరులతో జిల్లా కలెక్టర్ ను నేరుగా కలిసి సమస్య శాశ్వత పరిష్కారానికి సత్తుపల్లి నియోజకవర్గం నుంచి హైవే సర్వీస్ రోడ్డు బాధిత రైతులతో భారీ ర్యాలీ నిర్వహించి ఖమ్మం బయలుదేరుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,

# యూరియా కోసం తంటాలు...

-ఇబ్బడి ముబ్బడిగా సాగు...
-పంట చేతికొచ్చేనా...?
-ప్రకటనలతో సరిపెడుతున్న పాలకులు.

మణుగూరు సెప్టెంబర్ 14, తెలంగాణ పత్రిక.

ఆరుగాలం రైతన్న కష్టించి పండించిన పంట చేతికొచ్చేదాకా అనుమానాలు వెంటాడుతూనే ఉంటాయి.. కానీ రైతు మాత్రం ఆశల పల్లకిలో నిత్యం ఊరేగుతూనే ఉంటాడు. ఈనేపథ్యంలో రైతు పరిస్థితి అయోమయంగా మారింది సేంద్రియ ఎరువుతో పంటదిగుబడి చూసి గతంలో తెగసంబరపడిపోయిన రైతుకు కృత్రిమ ఎరువులు అలవాటు చేసి ఇప్పుడు వాళ్ళ జీవితాలతో అందరూ ఆటలాడు తున్నారనే విమర్శలు వెల్లువె త్తుతున్నాయి. అపర రాత్రి వేళ పొలం బాట పట్టి పొలం పనులు చూసుకునే రైతులు ఎరువు కోసం సొసైటీలు, రహదారులు, కొందరు ఎరువుల దుకాణాలు వద్ద నిద్రలు చంపుకుని ముప్పుతిప్పలు పడుతున్నారు. ఇదంతా ప్రత్యేకంగా చూస్తున్నా పాలకులు మాత్రం ఎవరికి వారు ప్రకటనలతో సరిపెడుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అడపాదడపా కురిసే భారీ వర్షాలకు పంట పొలాలు కొంత నష్టానికి





గురయ్యాయి. ఇది లా వుంటే ఈసారి రైతులు 16 లక్షల 73 వేల ఎకరాలకు పైగా పంట సాగవుతోంది. ముఖ్యంగా మొక్క జొన్న, వరి, పత్తి పంటలను రైతులు సాగు చేస్తున్నారు. అయితే పంటల దిగుబడికి ఎరువులు అవసరం. ప్రస్తుతం యూరియా కొరత కారణంగా రైతులు ఆందోళన చెందు తున్నారు. వేసిన పంటలు ఎక్కడ దెబ్బతింటాయోనని గాబర పడిపోతున్నారు. పంటలసాగు విస్తీర్ణంకు తగినంత యూరియా లేక రైతులు తంటాలుపడు తున్నారు. సంబంధిత అధికారులు కూడా రైతులకు నచ్చచెప్పేందుకు ధైర్యం చేయడం లేదని తెలుస్తోంది.

కడుపు మండిన రైతులు ఆగ్ర హిస్తే పరిస్థితులు దారుణంగా ఉంటాయని అధికారులు ముందడుగు వేయడం లేద "ని సమాచారం. ప్రతీ సంవత్సరం రైతు లు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఏటా యూరియా కొరతఏర్పడు తుందా.. ? లేక నల్లబజారుకు తరస్తున్నారా..? అనేది తెలియడంలేదు. అయితేపా లకులు మాత్రం సమస్య తీవ్రతను చోద్యం చూస్తున్నారనే విమ ర్శలు వచ్చిప డు తున్నాయి. ఇప్పటికైనా జటిల సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉంది.

## మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 14:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రోడామేస్త్రి నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ ప్రాంతాల్లో ముస్లిం సోదరులు నిర్వహించిన మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన ముస్లిం సోదరులతో కలిసి పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, "ప్రవక్త ముహమ్మద్ బోధించిన శాంతి, దయ, ఐక్యత



వంటి విలువలను మనందరం ఆచరిస్తూ ముందుకు సాగాలన్నారు. ఇస్లాం మత వ్యవస్థాపకుడైన ప్రవక్త పుట్టినరోజున ర్యాలీ నిర్వహించి వారి సిద్ధాంతాలను, సేవలను స్మరించడం ఎంతో గర్వకారణం" అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ముస్లిం సోదర, సోదరీమణులకు, ప్రజలకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహంగీర్ భాయ్, మహమ్మద్ అబ్దుల్ సలీం, మహమ్మద్ ఫెరోజ్ ఖాన్, సయ్యద్ ఇమ్రాన్, సయ్యద్ గౌస్ ఖాద్రి, మహమ్మద్ యునుస్ ఖాన్, ఎస్కె నాయబ్రసూల్, షబ్బీర్, హాజీ అలీ కమిటీ మహ్మద్ రషీద్ సహాబ్‌తో పాటు ముస్లిం సోదరులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్లా నర్సింహా రెడ్డి జన్మదిన వేడుకలు

-శుభాకాంక్షలు తెలియజేసిన యాచారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

రంగారెడ్డి సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక):-

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి జన్మదిన వేడుకలు కర్మన్‌ఘాట్ లోని చంద్రా గార్డెన్ లో ఆదివారం రోజు ఘనంగా జరిగాయి.ఈ యొక్క కార్యక్రమంలో యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పూల బొకే అందించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ యొక్క



కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,ఎఎంసి డైరెక్టర్,డీసీసీ ఉపాధ్యాక్షులు గులాం అక్బర్,డీసీసీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్,మాజీ ఎంపీటీసీలు మస్కు ఈశ్వర్,లక్ష్మిపతి గౌడ్,గడల మల్లేష్,మోటే శ్రీశైలం,కిసాన్ సెల్ మండల్ ప్రెసిడెంట్ లిక్కి పాండు రంగారెడ్డి,నాయకులు గౌర్రారం వెంకట్ రెడ్డి,చీర శేఖర్,చింతుల్ల అంబాజీ లక్షయ్య,కృష్ణ,ఈశరయ్య,యూత్ నాయకులు గొరిగే హరికిషన్,పాశం జయప్రకాశ్,ప్రకాష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రవక్త మహమ్మద్ బోధనలు మానవత్వానికి మార్గదర్శకం

-బి ఆర్ ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 14:

జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్‌లో మిలాద్-ఉల్-నబీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "తన బోధనలతో ప్రపంచానికి శాంతి, ప్రేమ, మానవత్వాన్ని మార్గనిర్దేశనం చేసిన మహోన్నత



వ్యక్తి ప్రవక్త మహమ్మద్" అని పేర్కొన్నారు. అనంతరం వేడుకల భాగంగా నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అంతకుముందు నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువాతో ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, బిఆర్ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఎం.డి. అజమ్, సయ్యద్ సాజిద్, మక్బూద్ అలీ, మహమూద్, సోహైల్, ఇబ్రహీం, అన్వర్, సల్మాన్, ఖదీర్, తాహేర్, శౌకత్ అలీ, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ద్వితీయ వార్షికోత్సవం






-వీణవంక జడ్.పి.హెచ్.ఎస్ ఎస్ఎస్సి 1986-87 పూర్వ విద్యార్థులు...
-ప్రకృతి ఒడిలో సంబరాల సమ్మేళనం..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 14 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ 1986-87 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అదివారం మరో మారు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగాజరుపుకున్నారు.వీణవంక ఓల్డ్ హైస్కూల్లో మిత్రులందరు కలుసుకొని , గత స్మృతులను నెమరువేసుకున్నారు.సంతోషంగా గ్రూప్ ఫోటోలు దిగారు. పాఠశాలలో తాము చదివిన తరగతులను చూసుకుంటూ మురిచిపోయారు. కోర్కల్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో పూర్వ విద్యార్థులు సామూహికంగా ప్రత్యేక పూజలు జరిపారు.అనంతరం కోర్కల్ తీరాన పర్వళ్ళు తొక్కుతున్న జల సవ్వడిని , ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ, తమ పరిచయాలను పంచుకుంటూ, ఒకే వేదికపై మానేరు తీరాన ఆటపాటలతో మిత్రులతో సరదాగా గడిపారు.ఈ రెండవ వార్షికోత్సవంలో పి నాగేష్, వి రాజయ్య,వీరాచారి, కే గంగారెడ్డి, ఆర్ రాజేందర్, ఈ రాజేంద్రప్రసాద్. డి అంకుష్, డి బుచ్చన్న, డి మల్లయ్య,బి సమ్మయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు హమీద్ పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గుమ్మడిదలలో భాజపా సేవా పక్షం పక్వాడ వర్క్‌షాప్

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో సేవా పక్షం పక్వాడ వర్క్‌షాప్ కార్యక్రమం ఆదివారం మండల అధ్యక్షుడు కావలి ఐలేష్, పలుగు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సీనియర్ నాయకుడు, అందూరు మున్సిపాలిటీకి చెందిన నర్సింగ్ రావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల అధ్యక్షుడు ఐలేష్ మాట్లాడుతూ పార్టీ పిలుపు మేరకు అన్ని శక్తి కేంద్ర ఇన్‌చార్జిలతో,



బూత్ అధ్యక్షులతో సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ సీట్లు గెలుచుకునే ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు అంజిరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సృజన లక్ష్మి, యువమోర్చా అధ్యక్షుడు అనిల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సంజీవ్, బూత్ అధ్యక్షులు ముత్యాల గౌడ్, వీరారెడ్డి, తాళ్ల నరసింహ, కొత్తపల్లి మధు, యాదిరెడ్డి, పెంటారెడ్డి, బొంతపల్లి శ్రావణ్‌కుమార్, మహిళా నాయకురాలు అనిత, అనురాధ, మురళి యాదవ్, అంజి గౌడ్, రామగౌడ్, సబిత నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

-త్వరలో సంక్షేమ సంఘం భవన విస్తరణ

-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గ సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం రామచంద్రపురం డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమ సంఘం రామచంద్రపురం యూనిట్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్మించిన పెన్షనర్ల సంక్షేమ సంఘం భవనం ప్రస్తుత అవసరాలకు సరిపోవడం లేదని సభ్యులు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇదే భవనంలో గల రామచంద్రాపురం ప్రెస్ క్లబ్ సభ్యులతో చర్చించి మరో అంతస్తు నిర్మించేందుకు



నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్ మొత్తాన్ని పెన్షనర్ల సంక్షేమ సంఘానికి కేటాయించడంతోపాటు.. నూతనంగా 30 లక్షల రూపాయలతో నిర్మించబోయే పై అంతస్తులో ప్రెస్ క్లబ్ కు కార్యాలయం నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి అతి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఎంతో అనుభవం గల ప్రభుత్వ పెన్షనర్లు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని



ఆయన విజ్ఞప్తి చేశారు. తమ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తూ అనునిత్యం అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్ ను పెన్షనర్ల ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించింది. ఈ సమావేశంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్, పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, జర్నలిస్టులు దుర్గ వల్లభ్, వాసు, సులేమాన్, శ్రీనివాస్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి పారదర్శకంగా విద్యా వాలంటీర్ల ఎంపిక

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

-త్వరలో ఎంపికైన అభ్యర్థుల వివరాల ప్రకటన..

శశపటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో విద్య వాలంటీర్ల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విద్యా వాలంటీర్ల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంపిక కమిటీ సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 16 విద్యా వాలంటీర్లు.. 16 ఆయా పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యా వాలంటరీ పోస్ట్ కోసం



ప్రధానంగా ఇంటర్మీడియట్ అర్హతతో పాటు ప్రీ ప్రైమరీ టీచర్ శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు ఒంటరి మహిళ అభ్యర్థులకు అదరపు మార్కులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఆయమ్మ పోస్టుల కోసం ఏడవ తరగతి ఉత్తీర్ణతతో కూడిన అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే అధ్యక్షతన ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ తో కూడిన ఎంపిక బృందం ఆధ్వర్యంలో ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు. ఎటువంటి సిఫార్సులను అనుమతించకుండా కేవలం మెరిట్ ప్రతిపాదికన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో తయారుచేసిన తుది జాబితాను జిల్లా కలెక్టర్ కు పంపడం జరుగుతుందని తెలిపారు. అతి త్వరలో ఎంపికైన అభ్యర్థుల వివరాలను ఆయా మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయంలో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని మండలాల తహసిల్దార్లు, విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పిట్టల వాడకు వెళ్లే ప్రధాన రహదారి బురదమయంగా మారింది

-కనీసం నడుచుకుంటూ వెళ్లలేని దుస్థితిలో రోడ్డు

-సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తు చేయించిన నెల్లూరు గ్రామానికి చెందిన రంగారెడ్డి

-అధికారులు వెంటనే స్పందించి సీసీ రోడ్డు పనులు చేపట్టాలని పిట్టలవాడ ప్రజల విజ్ఞప్తి

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,14(తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం నెల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దాపురం పిట్టల వాడ గ్రామస్తులు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల



నేపథ్యంలో పిట్టల వాడకు వెళ్లే ప్రధాన రహదారి బురదమయంగా మారింది, కనీసం నడుచుకుంటూ వెళ్లలేని స్థితిలో రోడ్డు మారిపోవడంతో స్థానికుల విజ్ఞప్తి మేరకు నెల్లూరి గ్రామానికి చెందిన రంగారెడ్డి అనే వ్యక్తి తన సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపించారు. బురదమైన మారిన రోడ్డుపై మట్టి పోసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. ప్రభుత్వం స్పందించి పిట్టల వాడ గ్రామస్తులకు ఇబ్బందులు కలగకుండా సీసీ రోడ్డు పనులు, కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేసిన పెద్దాపురం పిట్టల వాడ గ్రామ ప్రజలు

# ఈ రోడ్డు పై ప్రయాణం అంటే ఓ......రణరంగమే చేయాల్సిందే మరీ..



-దారి మధ్యలో ఆగితే వాహనం అంతే సంగతులు మరి...

-బురదలో...దిగాల్సిందే వాహనమును తోయాల్సిందే... ఎల్తే ఓకే...లేదంటే టాక్టర్ రావాల్సిందే మరి.. తోచన్ పెట్టాల్సిందే..-

-పూర్తికాని బ్రిడ్జ్ ఇబ్బంది

-కొలహరి రోడ్డుపై ప్రయాణం అంటే ఒక యుద్ధమే

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 14 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం



లోని బజార్హత్నూర్ మండలం లోని కొలహరి గ్రామం యందు ఉన్న బ్రిడ్జ్ వద్ద మితి మీరిన వర్షాల ప్రభావం వలన వాహనాల రాకపోకలు అంతరించాయి. వర్షాకాలం పూర్తి అయినా పనులు మాత్రం పూర్తి కాకపోవడం తో ఇచ్చోడా నుండి కిన్వాట్ వెళ్ళడానికి ప్రధాన



మార్గం అవడంతో వచ్చి పోయే ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా ఉందని. అలాగే గత కొన్ని రోజులుగా ఆర్టీసీ బస్సు కూడ నడవడం లేదు అని ప్రయాణికులు ఆవేదన వెక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అదికారులు చర్యతీసుకోవాలని అన్నారు.

## ఆలేరు పట్టణ మున్నూరు కాపు అధ్యక్షునిగా అంజయ్య




సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి బీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నిక కాగా అధ్యక్షునిగా ఎలగల అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్ , గౌరవాధ్యక్షులుగా శ్రీనివాస్, సలహాదారుడుగా చిరిగే శ్రీనివాస్, కోశాధికారిగా పత్తి రాములు, ఉపాధ్యక్షుడిగా శివుడు, కార్యదర్శిగా మహేందర్, లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏలుగల స్వామి, పగడాల రాంబాబు, పంతం కృష్ణ, తోట మల్లయ్య, నారాయణ, పాపయ్య ,కుమారస్వామి, బాలరాజు, మహేందర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మించాలని రైతుల ఆవేదన

-కొలనుపాక ,పటేల్ గూడెం గ్రామాల మధ్య రాకపోకలు బందు.

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామం నుండి పటేల్ గూడెం గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి రోడ్డు తెగిపోవడంతో రెండు గ్రామాల మధ్యన రాకపోకలు



నిలిచిపోయాయి. గ్రామానికి చెందిన నరసింహారెడ్డి, బొంకూరు సంతోష్, నలవాల సోమలింగం, రఘుపతి రెడ్డి ,మోత్కూరు ఐలయ్య, గాదె రాజిరెడ్డి, సోమిరెడ్డి, రాములు మోహన్ రెడ్డి రఘుపతి రెడ్డి బాలయ్య రాజయ్య నాగేందర్ ఐలయ్య గతంలో ఈ రోడ్డుకు సొంత డబ్బులు వేసుకొని నాలుగు లేదా ఐదు సార్లు కాజు వే ఏర్పాటు చేశామన్నారు. వర్షం వచ్చినప్పుడల్లా ఈ రోడ్డు ఇలాగే కొట్టుకుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వచ్చిందంటే చాలు రెండు గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురి కావాల్సిందే. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యేకు చెప్పిన పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వెల్లుబుచ్చుతున్నారు. ఇప్పుడైనా ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రైతుల కోరారు.

## 2000 - 2001,ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులందరూ కలిసి

-తమ దోస్త్ బైరి విలాస్ కుటుంబానికి 60 వేల ఆర్థిక సహాయం...



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 14 :-

మిత్రులు అంటే దావత్ లకు, పండగలకు పంపాలకు వచ్చేవారు కాదు.... కష్ట సుఖాలలో సైతం మేమున్నామంటూ వచ్చే వారే దోస్తులు.. వారే మన..2000 - 2001 బ్యాచ్ మా మిత్రుడు బైరి విలాస్ ఆడేగామా - కె అకాల మరణము చెందినటువంటి విషయాన్ని తెలుసుకున్న టువంటి 2000 - 2001,SSC బ్యాచ్ మిత్రులందరూ కలిసి ఆర్థిక సహాయం కింద రూపాయలు 60, 002 ఆరవై వేల రెండు రూపాయలు మరియు ఒక క్వింటాల్ 50 కేజీలు రైస్, 5 కేజీ చక్కెర విలాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం క్రింద వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఇంకా మేమున్నామని ధైర్యాన్ని తెలియజేస్తూ విలాస్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి ఇంటి వద్దకు వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.. గతంలో కూడా మా 2000- 2001,బ్యాచ్ కు సంబంధించినటువంటి అకాల మరణము పొందినటువంటి భోజన్న మరియు నాగరాజ్ మిత్రులకు కూడా ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది...

## కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన ఏనుగుల సుశాంత్



ఇల్లంతకుంట సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన ఏనుగుల సుశాంత్ ఇల్లంతకుంట లోని వాణినికేతన్ హైస్కూల్లో 6 వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం కరీంనగర్ లో నిర్వహించిన సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించాడు. గోల్డ్ మెడల్ సాధించిన సుశాంత్ ను గ్రామస్తులు, పాఠశాల యాజమాన్యం అభినందించారు.



## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 14



కథలాపూర్ మండల పరిధిలోని దులూరు గ్రామ శివారు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సయ్యద్ నజీర్ అను అతనికి చెందిన టీజీ 16టీ1280 నెంబర్ గల టిప్పర్ ను పోలీసు వారు పట్టుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపినారు.

## సంగారెడ్డి వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి వినతి పత్రం



సంగారెడ్డి సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి పట్టణంలో జీవో నెంబర్ 81 లో మిగిలిపోయిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ, సంగారెడ్డిలో ఆదివారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఇంకా 61 మందికి ఉద్యోగాలు రాలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సరియైన న్యాయం చేస్తానని జగ్గారెడ్డి వారికి హామీ ఇచ్చారు. అందరికీ ఉద్యోగాలు ఇచ్చి 61 మందికి ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని పూర్వపరాలు తెలుసుకొని సరియైన పద్ధతులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం జరిగేలా చూస్తారని హామీ ఇవ్వడం జరిగినది.

## ప్రజా సేవకై నిరంతరం కృషి చేస్తా

-ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్



ముధోల్,14సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

ప్రజా సేవకై నిరంతరం కృషి చేస్తానని ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్ అన్నారు. మండలంలోని బోరిగాం గ్రామంలో ఇటీవలే ప్రమాదవశాత్తు గ్రామానికి చెందిన లక్ష్మీ ఇల్లు దగ్ధమైంది. దీంతో విషయాన్ని తెలుసుకున్న మోహన్ రావు పటేల్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల చెక్కుతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట సమయంలో ఎల్లప్పుడు బోస్లే మోహన్ రావు పటేల్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుభాష్ పటేల్, నాయకులు కిష్టయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మాతృదేవోభవ ఏలైట్ ఫార్మ్ హౌస్





మంచాల సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక):-

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం లింగంపల్లి పరిధిలోని మనోహరాబాద్ లో మాతృదేవోభవ ఏలైట్ ఫార్మ్ హౌస్ ఆదివారం ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి,నవీన్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గొలనుకొండ కుమ్మర సంఘం ఎన్నిక ఏకగ్రీవం

ఆలేరు,తెలంగాణ పత్రిక ప్రతినిధి



ఆలేరు మండల పరిధిలోని గొలనుకొండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆలేరు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్, కో కన్వీనర్ జివికపల్లి సత్యనారాయణ హాజరై కార్యక్రమాన్ని నడిపించారు. ఈ సమావేశంలో గొలనుకొండ గ్రామశాఖ నూతన కమిటీలో గ్రామశాఖ అధ్యక్షునిగా కట్కూరి బాలస్వామి, ఉపాధ్యక్షుడిగా కట్కూరి రాములు, ప్రధాన కార్యదర్శిగా కట్కూరి ఆంజనేయులు, కోశాధికారిగా కట్కూరి శివకుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ –"మన కుమ్మరి సంఘం కేవలం ఒక సంస్థ కాదు, ఇది మన గౌరవం, మన ఐక్యత, మన భవిష్యత్తు. మన పూర్వీకులు మట్టి చక్రం మీద చెమటోడ్చి కుటుంబాలను నిలబెట్టారు. వారు అందించిన వృత్తి జీవనాధారం మాత్రమే కాకుండా, మన సంస్కృతికి ప్రతీక. కాలం మారినా మన విలువలు, మన ఐక్యత మాత్రం ఎప్పటికీ మారకూడదు. సంఘం బలపడాలంటే ఒక్కొక్కరం కాకుండా అందరం కలసి నడవాలి" అని అన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోగంగాధరి సత్తయ్య,గంగాధరి పరమేశ్వర్, నిడిగొండ ఆంజనేయులు,గంగాధరి కిరణ్ కుమార్,కట్కూరి రామస్వామి,కట్కూరి యాదగిరి,కట్కూరి బిక్షపతి,తీగుళ్ల బాలయ్య,కట్కూరి ఎల్లయ్య,కట్కూరి చిన్న యాదగిరి,కట్కూరి నరసయ్య,కట్కూరి సత్యనారాయణ, కట్కూరి పెద్ద బాలరాజ్,కట్కూరి చిన్న బాలయ్య,కట్కూరి ఇస్తారి,కట్కూరి స్వామి,కట్కూరి నరేష్ గొలనుకొండ గ్రామ కుమ్మర కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

కల్లూరు సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో అత్యంత వేగంగా అభివృద్ధి, సంక్షేమం అందిస్తున్న సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు, స్కూల్ విద్యార్థిని, విద్యార్థుల దగ్గర్నుంచి ఐటీఐ, నర్సింగ్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి ఉన్నత చదువులు చదువుతున్న యువతకు ఇన్స్పైరింగ్ క్లాసెస్ వంటి వేదికలను ఏర్పాటు చేసి వేలాదిమంది విద్యార్థులకు సమాజంలో చదువుకుంటే ఏ విధంగా విలువలు ఉంటాయి. అత్యున్నత స్థానాలకు చేరుకోవాలంటే ఎలా చదువుకోవాలి బాధ్యతగా క్రమశిక్షణతో చదువుకుంటే ఏ స్థాయిలో ఉంటారు. తమ కుటుంబ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉంటుందని ప్రతి తల్లిదండ్రుల కలలను సాధించడానికి ఎమ్మెల్యే మట్టా దంపతులు ఎప్పటికప్పుడు యువతకు పేదరికాన్ని అంతం చేసే శక్తి ఒక్క చదువుకు మాత్రమే ఉంటుందని యువతకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమాలు. మరియు ఆశ ఫౌండేషన్ ద్వారా విద్యార్థినీలకు వేలాది సైకిళ్లు తోపాటు వారికి కావలసిన బుక్స్ స్టేషనరీ తో పాటు ఆర్థిక సాయం, వైద్యానికి సాయం వంటి ఎన్నో కార్యక్రమాల ద్వారా సేవలు అందిస్తున్నారు. విద్యార్థులు చదువుతోనే వారి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకుంటారని నమ్మకంతో నిలువెత్తు సాక్ష్యంగా ఎమ్మెల్యే దంపతులు ప్రముఖ డాక్టర్స్ కావడం, వారి కుటుంబంలోనే 30 మందికి పైగా డాక్టర్లు ఉండడం,వందల మంది పేరు ప్రతిష్టలు సంపాదించిన ప్రముఖ డాక్టర్స్ వారికి స్నేహితులు కావడంతో తమ నియోజకవర్గంలో ప్రభుత్వ స్కూల్లలో అత్యాధునిక సౌకర్యాలతో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్స్, కాలేజీలు, గురుకుల హాస్టల్స్ ను తీర్చిదిద్దాలని సంకల్పించారు, యువత పట్ల వారు తీసుకుంటున్న ప్రత్యేక చొరవతో గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ స్కూల్స్, కాలేజీల్లో రాంక్స్ రావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,యువతకు అత్యంత ప్రాధాన్యత కల్పించడం భావితరాల విద్యార్థుల లోకానికి సరికొత్త ఆధ్యాయం లిఖించిన ఎమ్మెల్యే దంపతులకు నియోజకవర్గ విద్యార్థులు తల్లిదండ్రులు నుంచి ప్రశంసలు వెలువెత్తుతున్నాయి.



# కాంగ్రెస్ మండల బీసీ నాయకుడు సిరిగద్దె ఉపేందర్ కు పితృవియోగం

-సిరిగద్దే ముత్తయ్యకు నివాళులర్పించిన ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన మండల బీసీ నాయకుడు మాజీ సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్ తండ్రి సిరిగద్దే ముత్తయ్య అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున చనిపోగా వారి పార్థివ దేహానికి సందర్శించి పూలువేసి నివాళు లర్పించిన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ముత్తయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇబ్రాయిల్ బోడ మంగీలాల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్ బత్తుల రవికుమార్ చీమ లక్ష్మయ్య శ్రీధర్ గద్దల వెంకట్రావు ఉడుగు ఉపేందర్ రెడ్డి దొడ్డి గుంతేటి వెంకటేశ్వర్లు వీరబాబు ఆధర్ బాబా శ్రీను మాజీ సర్పంచ్ తమీర వెంకటరెడ్డి మట్టా కృష్ణారావు ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము మండల కాంగ్రెస్ నాయకులు బత్తుల రవి కుమార్ గుగ్గిల అంబేద్కర్ తాటికొండ కిరణ్ షేక్ సైఫుద్దీన్ మాజీ ఎంపిటిసి గోళ్ళ లింగయ్య గొల్ల చీమ లక్ష్మయ్య కర్నాటి శ్రీను యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ పోలేపొంగు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి మండలంలో విస్తృతంగా పర్యటించిన కందాళ

(తెలంగాణ పత్రిక )సెప్టెంబర్ 14కూసుమంచి



కూసుమంచి మండలం పలు కుటుంబాల్ని ఓదార్చి మనోధార్యాన్ని కల్పించిన లిపాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి చౌటపల్లి గ్రామం నూకల సాయి కిరణ్ జక్కేపల్లి గ్రామం సామ కృష్ణారెడ్డి, కొత్త భూపాల్ రెడ్డి ఇటీవల కాలంలో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి మరియు అనారోగ్యంతో బాధపడుతున్న దేవునితండా బానోత్ రాందాస్, పెరికసింగారం గ్రామంలో ఆవుల మురళి, తిప్పాని భుజంగారెడ్డి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందళ ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో లికూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, కార్యదర్శి ఆసిఫ్ పాషా, మాజీ DCCB డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాజీ జెడ్పిటిసి రామచంద్రనాయక్, జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న సొసైటీ చైర్మన్లు వాసంశెట్టి వెంకటేశ్వర్లు, నల్లబోలు చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీలు బజ్జూరి రామ్ రెడ్డి, జర్పుల బాలాజీ నాయక్ కందుల వెంకట్ నారాయణ,మాజీ సర్పంచులు బానోత్ కిషన్ నాయక్, బానోత్ బిక్షం నాయక్, జక్కుల వెంకటేశ్వర్లు,లింగయ్య, పడిశాల గోపి, సోషల్ మీడియా అధ్యక్షుడు బాలకృష్ణ యూత్ ప్రెసిడెంట్ తంగేళ్ల బుచ్చిబాబు గ్రామ శాఖ అధ్యక్షులు మహిళా అధ్యక్షురాలు తిప్పాని అలివేలమ్మ, K.పాపిరెడ్డి , శీలం శంకర్, దాసరి బాలకృష్ణ,వద్యా సాయి,బానోత్ శ్రీను నాయక్, పాలతీయ రామ్మూర్తి , ప్రభాకర్ రెడ్డి , వద్యా సైదులు,కొమ్ము వెంకటేశ్వర్లు,సంద్ర బజారు, కొత్త లక్ష్మారెడ్డి, తేజావతు శ్రీను ,బులికొండ శ్రీకాంత్ బక్కతట్ల అప్పారావు మండల నాయకులు ఉడుగు వెంకటేశ్వర్లు యాదగిరి,బులికొండ వెంకన్న,m శ్రీనివాస్ రెడ్డి బొక్క నరసింహారెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, అంజిరెడ్డి,జూకూరి జానకి రాములు ,భారీ రమేష్, సతీష్, నాగయ్య,కోటి,బానోత్ చోటే,బానోత్ సుదీర్, వద్యా రాజేష్, ఉదయ్,వద్యా రవి, ప్రసాద్, ఆయా గ్రామాలలో నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్నా డీసీసీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

వాంకిడి, సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక):-





వాంకిడి మండలం లోని ధాబా గ్రామ శివారులో శనివారం ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందిన మొహర్లె నిర్మల, గణేష్ వడై మహేశ్వరి, అదే శశికళ మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు పరమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించి ధైర్యాన్ని ఇచ్చి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులె నారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండోకర్ అనిల్, ఓబీసీ సెల్ అధ్యక్షులు జాబోరె గణేష్, యూత్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు దుర్గం జీవన్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుర్నులే మెంగజీ, మాజీ సింగల్ విండో చైర్మన్ చైర్మన్ మండోకర్ దాదాజీ, యూత్ నాయకులు జాడే సునీల్ మాజీ ఉప సర్పంచ్ సెల్వట్కర్ పెంటు తదితరులు ఉన్నారు.

# దాబా గ్రామంలో ముగిసిన “ఆ నలుగురి” అంత్యక్రియలు

వాంకిడి,సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలం లోని సమీప చిక్లి వాగులో ఎరువుల బస్తాలను కడగ డానికి వెళ్ళి వాగులో మునిగి మృతి చెందిన మొహర్లె నిర్మల ,గణేష్, వడాయి మహేశ్వరి ,అదే శశికళ అంత్యక్రియలు స్వగ్రామం లో ఆదివారం సాంప్రదాయ బద్దంగా కుటుంబ సభ్యుల ,బంధు మిత్రుల మరియు పరిసర ప్రాంతాల జనాల నడమ పుట్టెడు దుఃఖంలో ముగిశాయి.

కుటుంబ సభ్యులు చనిపోయిన వారి కోసం గుండెల విసేలారోదించిన ఘటన అక్కడ ఉన్న వారిని కంటతడి పెట్టించింది. అంతిమ యాత్రలో వేల సంఖ్య లో జనాలు హాజరు కావడం తో గ్రామం మొత్తం జన సంద్రోహం గా మారింది.

**బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి ఎంఎల్ఏ కోవ లక్ష్మి**





వాగు లో పడి మృతి చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం సత్వరమే ఆదుకోవాలని ఆసిఫాబాద్ నియోజక వర్గం ఎంఎల్ఏ గౌరవ శ్రీమతి కోవ లక్ష్మి అన్నారు.ఆదివారం మండలం లోని దాబా గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మృత దేహాలను చూసి కన్నీరు పెట్టుకున్నారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని భరస కల్పించారు.ఇలాంటి సంఘటనలు పునవృతం కాకుండా అధికారులు చూడాలని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా పాలనాధికారి , ఉన్నతాధికారులతో చర్చించి తక్షణ ఆర్థిక సహాయం అందించేలా కృషి చేస్తానని చెప్పారు.మాజీ జడ్పీటిసి అజయ్ కుమార్ ,సింగల్ విండో చైర్మన్ జాబొరె పెంటు, మాజీ సర్పంచ్ లు అయ్యూబ్, భీం రావు తదితరులు ఉన్నారు.

# చిత్తశుద్ధి ఉంటే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**-బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్**

వేములవాడ, సెప్టెంబర్, 14, తెలంగాణ పత్రిక.

విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుతోందని, చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు.ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటికీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని అన్నారు.అగ్రహారం డిగ్రీ కాలేజీ విద్యార్థులు రోడ్డుపై ధర్నాలు చేయాల్సిన స్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు.600-800 మంది విద్యార్థులకు మాత్రమే వసతులు కలిగిన కాలేజీలో జేఎన్టీయూ



విద్యార్థులను రెండు సంవత్సరాల ఒప్పందం పేరుతో మూడు సంవత్సరాలు నెట్టేస్తూ, వారికి కేటాయించిన భూమిలో ఇప్పటికీ భవన నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికీ విద్యార్థుల సమస్యపై స్పందించకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేసి, వెంటనే జేఎన్టీయూ విద్యార్థులకు భవనం నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేగుల రాజకుమార్ మాట్లాడుతూ.విద్య, వైద్యంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రద్ధ ఉంటే ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల భవిష్యత్తు దిశగా నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, పిన్నింటి హనుమాన్లు, బిల్లా కృష్ణారి, సిద్రం రవి, కటకం శ్రీనివాస్, వివేక్ రెడ్డి, అన్నం నరసయ్య, మైలారం శ్రీనివాస్, నామాల శేఖర్, సగ్గు రాహుల్, వావిలాల నరసయ్య, గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి, గుంటి కనకయ్య, జవ్వాజి రాజశేఖర్, డాక్టర్ వెంకన్న, కీసర యశ్వంత్, మామిండ్ల లక్ష్మీరాజ్యం, హరీష్ గౌడ్, తడక రాజు, ముధం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సి.పి.ఐ ఆధ్వర్యంలో ర్యాలీ

**-జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ సిపిఐ పార్టీ ఇంచార్జ్ కదారి రాములు**

వేములవాడ, సెప్టెంబర్,14, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం నుండి కామ్రేడ్ గుమ్మి పుల్లయ్య స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించగా, అనంతరం గుమ్మి పుల్లయ్య స్థూపం వద్ద వేములవాడ నియోజకవర్గ సిపిఐ పార్టీ ఇంచార్జ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కదారి రాములు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మంద సుదర్శన్ పాల్గొని నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. గతంలో వేములవాడ నియోజకవర్గంలో సిపిఐ పార్టీ హయాంలో పేదల కోసం విస్తారమైన భూములు పంచడం జరిగిందని, 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్రలో బడుగు, బలహీన వర్గాల కోసం పార్టీ ఎన్నో త్యాగాలు చేసిందని గుర్తుచేశారు. నాంపల్లి పల్లగుట్ట, తిప్పపురం భూడిదకుంట, మర్రిపెల్లి, వేములవాడ ఎల్లమ్మ ప్రాంతాలలో పేదలకు ఇచ్చిన భూములను బ్లాక్‌లిస్టులో పెట్టారని, వాటిపై విచారణ జరిపి రైతులకు న్యాయం






చేయాలని డిమాండ్ చేశారు. కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణ రెడ్డి, గడ్డం తిరుపతి రెడ్డి, అనబేరి ప్రభాకర్ రావు, కె.వి. శ్రీనివాస్ రెడ్డి, గుమ్మి పుల్లయ్య వంటి విప్లవ నాయకులు పేదల విముక్తి కోసం అహర్నిశలు పనిచేశారని, వారి ఆశయాలకు తగినట్లుగా పేదలకు ఇండ్లు, స్థలాలు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూడాలని కోరారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతూ, రైతులకు యూరియా సరఫరాలో ఘోర వైఫల్యం, ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాల హామీ అమలు కాని పరిస్థితి, చదువుకున్న యువత నిరాశలో మగ్గుతున్న దుస్థితి, కార్మికుల హక్కులు బడా కార్పొరేట్ల కోసం తుంగలో తొక్కబడుతున్నాయని తీవ్ర విమర్శలు చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి నేరుగా ప్రభుత్వ ఉద్యోగాలకే నియామకాలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కార్యదర్శి ఎల్ల దేవరాజు, రూరల్ మండల కార్యదర్శి పండుగ పోచమల్లు, భీడి కార్మిక సంఘం జిల్లా నాయకురాలు కె.వి అనసూర్య, మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి పందుల మల్లేశం, గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు దుద్రపెల్లి రవీందర్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్, కళ్ళేపెల్లి నర్సయ్య, కోరేపు క్రాంతి, పెంట లింగం, గాజుల రమేష్, గుమ్మి పుల్లయ్య వారసులు గుమ్మి పవన్, మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్మికులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అత్యంత పేద కుటుంబమైన దాసరి ప్రశాంతి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి

**-మండల అధ్యక్షుడు గూకుంటి క్రాంతికుమార్,ప్రధాన కార్యదర్శి నిమ్మల గజానంద్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 14:-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం తలమడుగు మండలం లోని సుంకిడి గ్రామంలో ఆగస్టు 7/8/25 తారీఖున దాసరి ప్రశాంత్ చనిపోయిన సందర్భంగా అత్యంత పేద కుటుంబమైన దాసరి ప్రశాంతి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఉద్దేశంతో మాల సంక్షేమ సంఘం తలమడుగు మండల శాఖ ఆధ్వర్యంలో దాతల ద్వారా సేకరించినటువంటి విరాళాలు 10,000 పదివేల రూపాయలను మరణించిన దాసరి ప్రశాంత్ కుటుంబా సభ్యులకు అందించడం జరిగింది ఈ కుటుంబంలో ఉమ్మడి ఆస్తి అయినటువంటి భూమి 7 ఎకరాలకు సంబంధించి భూమి పంచి ఇవ్వని కారణంగా మానసిక శోభకు గురై ప్రశాంత్ పెదనాన్న ఆయన దాసరి పెద్ద లింగన్న ఆస్తి పంచి ఇవ్వని కారణంగా ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ ఆత్మహత్యకు ప్రధాన కారకులుగా వారి పెదనాన్న దాసరి పెదలింగనని ఎస్పీ కి



కలెక్టర్ కి మరి మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేయడమైనది కాని ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు కాబట్టి అధికారులు వెంటనే స్పందించి దాసరి ప్రశాంత్ కుటుంబానికి సంబంధించిన మూడున్నర ఎకరాల భూమిని పంచి ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడమైనది ఈ కార్యక్రమంలో తలమడుగు మండల అధ్యక్షుడు గూకుంటి క్రాంతికుమార్ , ప్రధాన కార్యదర్శి నిమ్మల గజానంద్ , కోశాధికారి మగ్గిడి ప్రకాష్ , గడుగు పోచ్చన్న , నర్సింలు, మాజీ అధ్యక్షులు అల్లూరి భూమన్న , మండల సభ్యులు ఆయా గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులు దేవన్న , శ్రీనివాస్ , ప్రవీణ్ ,లింగన్న , ప్రభాకర్ ,రాజేశ్వర్ , తాజా మాజీ ఎంపీటీసీ నర్సింలు ,రాజనాల కృష్ణ , మరియు సుంకిడి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాకు కుర్చీలను అందించిన ఉపాధ్యాయులు



జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్14(తెలంగాణ పత్రిక)

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణను గణనీయంగా మెరుగుపర్చాలనే సంకల్పంతో జన్నారం మండలం కలమడుగు గ్రామంలోని పల్లెదవాఖానాకు రూ. 14 వేలు విలువ చేసే త్రీ సీటర్ కుర్చీల రెండు సెట్లను ఉపాధ్యాయులు బండ శ్రీనివాస్ - అపరంజిత దంపతులు విరాళంగా అందజేశారు. వారి అమ్మానాన్నలు కీ.శే బండ సాయిలు - మరియమ్మల జ్ఞాపకార్థంగా ఆదివారం రోజున అందించారు. సొంత గ్రామం కోసం ఉపాధ్యాయ దంపతులు అందించిన ఈ దాతృత్వాన్ని గ్రామస్థులంతా కొనియాడుతూ వారి సేవలను అభినందించారు.ఈ సేవా కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ గంగాదేవి, ఆసుపత్రి సిబ్బంది, గ్రామ నాయకులు బొంతల మల్లేష్, నేరెళ్ల రాజన్న, విష్ణు, గౌరయ్య, ప్రభాకర్, బండ రాజారావు, దయాకర్, శ్రీకాంత్ మనికాంత్, హేమంత్, యూత్ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రా ఫల పుష్పాలంకరణ కార్యక్రమం,ధోతి కట్టించు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ..**

నర్సంపేట సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక



నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట పట్టణానికి చెందిన రావుల సారంగపాణి - విజయ దంపతుల కుమార్తె శాన్వి కు నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ,కుమారుడు హిమానీష్ కు ధోవతి కట్టించు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్,ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్ర బాబు,కందకట్ల నాగరాజు,ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్ ,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద అమ్మాయి వివాహానికి కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ చేయూత



కోరుట్ల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 14

మెట్‌పల్లి కి చెందిన యువతి సానియా బేగం వివాహ ఖర్చుల కోసం 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్. స్థానిక మెట్ పల్లి పట్టణ బీఆర్ఎస్ నాయకుల ద్వారా సానియా బేగం కుటుంబ సభ్యులకు అందచేసారు. ప్రజల కష్టాలను విని స్పందించడం, అవసరమైన చోట సహాయం చేయడం నిజమైన ప్రజా సేవ.ఆ సేవకు మారుపేరు ఎమ్మెల్యే సంజయ్.నాయకుడు అంటే కేవలం పదవిలో కూర్చోవడం కాదు, ప్రజల సంతోషం కోసం కృషి చేయడం, వారి ఇబ్బందుల్లో తోడుగా నిలవడం అన్నది కల్వకుంట్ల సంజయ్ ఆచరణలో చూపిస్తున్నారు.ప్రతి ఒక్కరినీ తన కుటుంబ సభ్యుల్లా భావిస్తూ ఎప్పుడూ అందరికీ అండగా ఉంటున్న సంజయ్ సేవా హృదయం ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటుంది.చిన్న సహాయం అయినా, అది ఒక నిరుపేద కుటుంబానికి మహా ఆశీర్వాదంగా మారుతుందనే విషయాన్ని మళ్లీ నిరూపించారు. డా. కల్వకుంట్ల సంజయ్ కి సానియా బేగం కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## బాదిత కుటుంబాన్ని పరామర్శ

**-ఆర్థిక సాయం అందజేత**

**-జిల్లా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సాహూరే కమల రాజేశ్వరరావు**

ఆత్మకూరు సెప్టెంబర్ 14, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన కోడపాక భద్రయ్య ఇటీవల మృతి చెందారు. కాగ విషయం తెలుసుకున్న జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు సాహూరే కమల రాజేశ్వరరావు. ఆదివారం భద్రయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన వెన్నంటి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మనకున్నారని ప్రతి కార్యకర్త ధైర్యంగా ఉండాలని పేర్కొన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# భూపాల్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు



(తెలంగాణ పత్రిక )సెప్టెంబర్ 14

కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందినలితెలుగుదేశం పార్టీ సీనియర్ నేత భూపాల్ రెడ్డి పార్థివ దేహానికి తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించిన కొండబాల కరుణాకర్ మరియు కూసుమంచి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు లితెలుగుదేశం పార్టీని స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఒకటే నినాదం అన్న ఆశయమే నా ఆశయం అంటూ తన ఇంటికి తెలుగుదేశం పార్టీ గుర్తులు వేయించడమే కాకుండా తను రోజువారి వాడే ప్రతి వస్తువు తెలుగుదేశం పార్టీ కలర్ తో కూడిన వస్తువై ఉండాలి అనే అంతగా గుండె నిండా అభిమానం పెంచుకున్న ఇలాంటి నాయకులు చాలా అరుదుగా ఉంటారు అలాంటి అభిమానం ఉన్న భూపాల్ రెడ్డి ని వారి కుటుంబమే కాకుండా పార్టీ కూడా కోల్పోయింది. ఏది ఏమైనా వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాములిఈ కార్యక్రమంలో పాలు ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ మండల అధ్యక్షుడు మందపల్లి కోటి ఉపాధ్యక్షుడు అడపా శివ గ్రామ శాఖ అధ్యక్షులు వీరబాబు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తుర్కపల్లి సెప్టెంబర్ 13,(తెలంగాణ పత్రిక)

తుర్కపల్లి మండలం మాదాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2010-11 పదవ తరగతి బ్యాచ్ మాదాపూర్లోని శ్రిసాయి కల్యాణ వేదికలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేలనాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా పాఠశాల పూర్వవిద్యార్థుల ఉపాధ్యాయులను వేదిక పైకి ఆహ్వానించి ,శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.పూర్వ విద్యార్థులందరూ ఉపాధ్యాయులను ఒకరికి ఒకరు పరిచయం చేసుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు .పాఠశాలలో అప్పటి జ్ఞాపకాలను ఉపాధ్యాయులతో నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమాచార్యులు,మక్సుద్దీన్ ,మనోజ్ కుమార్,మల్లేశం,చిత్తరంజన్,రాజు, వసంత ,సుజాత,గీత,పుష్పలత,వసంత పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బోధన పట్టణంలోని రమకాంత్ ఫంక్షన్ హాల్లో

**-బోధర్ పట్టణంలోని ఫోటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు**



తెలంగాణ పత్రిక బోధన్ సెప్టెంబర్ 14



బోధన్ పట్టణంలోని ఫోటోగ్రఫీ అండ్ వీడియో గ్రాఫ్ సభ్యులు కొన్ని సంవత్సరాలుగా బోధన్ పట్టణంలో ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ అసోసియేషన్ లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది ఇప్పుడు నూతన కమిటీ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగింది యొక్క అసోసియేషన్ ఏర్పాటు చేయడం వలన చుట్టుపక్కల ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ వాళ్లు హాజరవ్వడం జరిగింది మరియు వారికి ముఖ్యంగా ఒక గుర్తింపు లభించింది ఇట్టి అసోసియేషన్ ఏర్పాటుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బోధన్ ఏసిపి శ్రీనివాస్ చీఫ్ గెస్ట్ గా మరియు రమేష్ చీఫ్ గెస్ట్ గా ఫోటోగ్రఫీ ఉసైన్ చీఫ్ గెస్ట్ గా ఈ కార్యక్రమానికి రావడం మరియు అలాగే బోధన్ టౌన్ సిఐ వెంకట్ నారాయణ రూరల్ సీఐ విజయ్ బాబు రూరల్ ఎస్సై మర్చందర్ రెడ్డి పోలీస్ శాఖ వారు మాట్లాడుతూ త్రిబుల్ రైడింగ్ చేయకూడదు అని దానివల్ల ఎంతో మంది ప్రాణం జరుగుతుందని ముందుగా జాగ్రత్తలు పాటించాలని పోలీస్ శాఖ వారు సూచించడం జరిగింది.

# యూరియా కొరత తెచ్చి రైతుల ఆదాయానికి గండి వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం







**-యూరియా రైతులకోసం బిఆర్ఎస్ పార్టీ పోరు బాట..!!**

**-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకత్వంలో ఇచ్చోడ మండల బి ఆర్ ఎస్ పార్టీ నిరసన .!!**

**-బిఇచ్చోడ బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ క్రిష్ణరెడ్డి**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 14:-

-రైతులు ఇబ్బంది పడుతున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది. కేసీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెచ్చింది -రైతు రాజ్యం కాదు.. కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం రేవంత్ రెడ్డి చేసిన అప్పుతో ఢిల్లీకి మూటలు కట్టుడు తప్ప ఎం చేసాడు సమాధానం ఉందా? ఒక్క సంచి యూరియా కోసం చెప్పులు, పట్టా పుస్తకాలు లైన్లో పెట్టి గంటలు తరబడి నిలబడి రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని బిఆర్ఎస్ పార్టీ ఇచ్చోడ మండల అధ్యక్షులు, ఏనుగు క్రిష్ణ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఒక్క యూరియా బస్తా కుడా దొరకని పరిస్థితి ఉంది అని ఆయన తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగారైతులు యూరియా కావాలని మొత్తుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి కి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది అని ఆయన అన్నారు.రైతులు యూరియా కోసం అరిగోస పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వలో చలనం లేదు అని ఆయన ఆరోపించారు.అటు రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత ఉంది అని తెలిపారు. పక్స్ కేంద్రాల వద్ద యూరియా కోసం రాత్రంబవళ్ళు తిండి నిద్రా హారాలు మాని రైతులు పడిగాపులు కాసిన పరిస్థితి ఉంది అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కి ఓటేస్తే పాత రోజులు వస్థాయని కేసీఆర్ ఎప్పుడో అన్నారు. అని ఆయన గుర్తు చేశారు.కేసీఆర్ అన్న మాటనే నిజమైంది అని ఇప్పుడు రైతులు గుర్తు చేసుకుంటున్నారు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేసాం అని రైతులు బాధపడుతున్నారు అని ఆయన అన్నారు .కేసీఆర్ రాకున్నా మొదలు ఏ పరిస్థితులు ఉన్నాయో కాంగ్రెస్ పార్టీ వచ్చాక మళ్ళీ అవే పరిస్థితులు వచ్చాయి అని ఆయన తెలిపారు పత్తి,మొక్క జొన్న కాయదశకు పంట వచ్చింది ఈ రెండు మూడు రోజుల్లో యూరియా అందకపోతే దిగుబడి రాదు. రైతు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది అని ఆయన స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అనాడు అనేక ఆగం మాటలు మాట్లాడినారు,మాది రైతు ప్రభుత్వం అని మోసం మాటలు చెప్పారు.కాని ఇది రైతు రాజ్యం కాదు దగా రాజ్యాంగ మారింది అని ఆయన అన్నారు.2 లక్షల రుణమాఫీ అన్నారు, రుణమాఫీ పూర్తి గా చేయకుండా రైతులను మోసం చేసారు అని ఆయన అన్నారు.15000 రైతు భరోసా అని చెప్పి ఉన్న రైతుబందు ఎగొట్టారు అని ఆయన అన్నారు.వడ్లకు 500 బోనస్ అని చెప్పారు దాని ఊసే లేదు.వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అని చెప్పి రోజు నాలుగైదు సార్లు కోతలు పెడుతున్నారు అని ఆయన తెలిపారు.ఒక్క యూరియా బస్తా ఇచ్చాడు చాతకాదు కానీ లక్ష యాభై వేల కోట్లతో మూసి రివర్స్ ఫ్రంట్ చేస్తా అంటాడు,రైతులకు ఒక్క యూరియా బస్తా ఇయ్యచేత కాదు కానీ లక్షల కోట్లతో ఫ్యూచర్ సిటీ కడుత అంటాడు రేవంత్ రెడ్డి,హామీల అమలు గురించి అడిగితే కేసీఆర్ అప్పులు చేసిండు అని మాట్లాడుతున్నారు అని ఆయన అన్నారు.మహిళలకు 2500 ఏమయ్యాయి, తులం బంగారం ఎక్కడ పోయింది,ఇంట్లో అవ్వ తాత లకు ఇద్దరికీ ఇస్తామన్నా 4000 పెన్షన్ ఏమైంది,ఇప్పటి కైనా కమిషన్ లు తీసుకునుడు ఢిల్లీకి మూటలు పంపుడు లాంటి పనులు, బుడ్డర ఖాన్ మాటలు మాట్లాడటము అపి పాలనా మీద ధ్రుష్టి పెట్టి రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేసి ఇచ్చిన హామీలు అమలు చేయమని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముండే పాండరంగ్, ఎంపీటీసీ ఘడ్గే సుభాష్,మాజీ ఎంపీటీసీ నర్వాడే రమేష్,గణేష్,షేక్ మైముద్, భీంరావ్, మహేష్, ప్రవీణ్, గోపు వినోద్, లక్ష్మి, పెంటన్న మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీల ఎన్నిక

మంగపేట,సెప్టెంబర్ 14(తెలంగాణ పత్రిక)

తెలంగాణ అంబేద్కర్ సంఘం (రి జిస్టర్ న. 184/85) రాష్ట్ర కమిటీ,అధ్యక్షులు ఎర్రుల శ్రీహరి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సెట్రిక్ ల ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థపకులు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, యెంపెల్లి సమ్మయ్య, గంగర్ల రాజారత్నం, పళ్ళికొండ యాదగిరి మరియు సీనియర్ నాయకుల సూచనల మేరకు తెలంగాణ అంబెద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, ఏటూరునాగారం సబ్ డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ, తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండలం అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగపేట మండలం లోని అన్ని గ్రామాలలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని, అంబేద్కర్ సిందాతాన్ని ముందుకు తీసుకువెళ్ళాలనే ఉద్దేశంతో, తెలంగాణ అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయాలనే ఆలోచన తో గ్రామాల్లో తెలంగాణ అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీలను నియమించడం జరిగింది. కమలాపురం అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ... అధ్యక్షులు.. దాసరి బుజ్జి ప్రధాన



కార్యదర్శి,గాజర్ల అశోక్ ఉపాధ్యక్షులను,గోలి శేఖర్ మరియు కార్యదర్శులను, సలహాదర్లు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. మంగపేట అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు కోలుకుల సతీష్, ప్రధాన కార్యదర్శి దాసరి శంకర్, కోశాధికారి బనాల నవీన్, ప్రచార కార్యదర్శి నవీన్, ఉపాధ్యక్షులు, కార్యదర్సులు, సలహా ద్దరులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. తిమ్మంపేట అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ.అధ్యక్షులు... దుర్గం శివ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి... బోడ శివయ్య కోశాధికారి. కొండగొర్ల శ్రీను, ప్రచార కార్యదర్శి గా బోడ సురేష్, క్రీడా కార్యదర్శి గా జాడి శ్యాం ప్రసాద్ మరియు ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సలహా ధర్లు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.చేరుపల్లి అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ. అధ్యక్షులు.. బేత శ్రీను, ప్రధాన కార్యదర్శి.. యెంపెల్లి సతీష్ కోశాధికారి గంపల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి గా సాధనపెల్లి పోతురాజు మరియు ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సలహాదర్లు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.బోర్ నర్సాపూర్ అంబేద్కర్ సంఘం నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు లంజపెల్లి నర్సయ్య ప్రధాన కార్యదర్శి.. మూగల చంటి కోశాధికారి కాపుల వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి గద్దల మురళి మరియు ఉపాధ్యక్షులు,కార్యదర్శులు, సలహా దారులు, కార్యవర్గ సభ్యులను ఎన్నిక చేయడం జరిగింది.నీలాద్రిపేట గ్రామ నూతన కమిటీ అధ్యక్షులు..జాడి రవి ప్రధాన కార్యదర్శి.. జనగాం చుక్కయ్య మరియు ఉపాధ్యక్షలు, కార్యదర్శులు, సలహాదర్లు మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎదురుగట్ల రామస్వామి,జాడి సాంబాశివారావు, బసరికాని నాగార్జున, గాజర్ల రాజు, దాసరి ఎల్లయ్య, జనగాం బాను, మెడిపెల్లి శశి,తదితరులు పాల్గొన్నారు.

# గౌడ పట్టణ కమిటీని సన్మానించిన గౌడ జర్నలిస్టులు

నర్సంపేట సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ గౌడ సంఘం నూతన కమిటీని నర్సంపేట గౌడ జర్నలిస్టులు సన్మానించారు.గౌడ పట్టణ కమిటీని ఇటీవల ఎన్నుకోగా ఆదివారం పట్టణ గౌడ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు గౌడ్ ,ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్ తో పాటు కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు,సంఘం అభివృద్ధి కోసం ప్రతీ ఒక్క గౌడబిడ్డ పాటుపడాలని కోరారు.నర్సంపేట పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నుండి 7 వరకు కంఠమహేశ్వర స్వామి సూరమాంబదేవి,రేణుక ఎల్లమ్మతల్లి జమదగ్ని బోనాల మహోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వెంకటేశ్వర్లు గౌడ్ పిలుపునిచ్చారు.



**గౌడ జర్నలిస్టులకు సన్మానం..**

నర్సంపేట పట్టణ జర్నలిస్టులను నూతనంగా ఎన్నికైన నర్సంపేట పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం ఉపాధ్యక్షుడు గాదగోని సాంబయ్య గౌడ్,ఆర్థిక కార్యదర్శులు నాతి సదానందం గౌడ్,గిరగాని కిరణ్ గౌడ్,డైరెక్టర్లు తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్,మొగలగాని సురేష్ గౌడ్,వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగెల్లి ప్రమోద్ గౌడ్,చుక్క రవి గౌడ్,సంఘ సభ్యులు తాళ్ళపెల్లి చంద్రమౌళి గౌడ్, తాబేటి లక్ష్మణ్ గౌడ్,కోల చరణ్ గౌడ్,జర్నలిస్టులు కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్,రడం శ్రీనివాస్ గౌడ్,బుర్ర వేణు గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్,జూలూరి హరిప్రసాద్ గౌడ్,తడుక రమేష్ గౌడ్,వడ్లకొండ పవిత్రన్ గౌడ్,వడ్లకొండ రాజ్ కుమార్ గౌడ్, కొయ్యడి సనత్ గౌడ్,గోపగాని శోభన్ గౌడ్,బండారి సుమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక పిహెచ్సి డాక్టర్ బదిలీ.. రోగులకు సకాలంలో అందని వైద్యం

**-బదిలీ అయిన డాక్టర్ కావాలంటూ.. రోగుల ఆవేదన..**

**-24 గంటల వైద్య సదుపాయం.. ఉత్తమటేనా..?**

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 14 ( తెలంగాణ పత్రిక ).




వీణవంక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గత రెండు సంవత్సరాలుగా రోగులకు సేవలందిస్తూ ప్రశంసలు పొందుతున్న తరుణంలో, ఉత్తమ సేవలందిస్తున్న డాక్టర్ వరుణ ను బదిలీ చేయడం రోగులను తీవ్రంగా కలిచి వేసింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సేవలందిస్తూ, తక్కువ సమయంలోనే రోగులతో మమేకమై, కుటుంబంలో వ్యక్తి వలె మారిపోయి అమితమైన ప్రేమానురాగాలను చూరగొన్న డాక్టర్ ను అర్ధాంతరంగా బదిలీ చేయడం పిహెచ్సి పరిధి గ్రామాల ప్రజలను అయోమయంలో పడవేసింది. డాక్టర్ వరుణ బదిలీ అయిన అనంతరం రెడ్డిపల్లి పల్లె దవఖాన డాక్టర్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించిన, రోగులకు సేవలు అందించడంలో విఫలమవుతున్నారని, అంతేకాక పి హెచ్ సి లో తగిన సిబ్బంది లేక రోగులకు సత్వర వైద్య సేవలు అందక అయోమయానికి గురవుతున్నారు. వీణవంక పిహెచ్సి పరిధి గ్రామాలలో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని, గ్రామాలలో ఏఎన్ఎంలపై పర్యవేక్షణ కరువైందని, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిరంత వైద్య సేవలు అందించడానికి కావలసిన వైద్య సిబ్బందిని నియమించాలని, ఇటీవల బదిలీలో వెళ్లిన డాక్టర్ వరుణ ను, తిరిగి వీణవంక డాక్టర్ గా నియమించాలని, ప్రజాప్రతినిధులను, జిల్లా అధికారులను రోగులు, పిహెచ్సి పరిధి గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల నిర్మాణం

**-తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గూర్చి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదు**

**-ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక





తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో మరపురాని ఘట్టమని, రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. దుగ్గొండి మండలం గిర్నిబావి జి ఆర్ బి ఫంక్షన్ హాల్లో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలోతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులు అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డి చిత్రపటాలకు సమావేశం పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 మొదలుకొని 1951 వరకు కొనసాగిందని, ఈ పోరాటంలో కమ్యూనిస్టులు నిజాం సర్కార్ కు నిజాం కు తొత్తులుగా ఉన్న రజాకార్లకు, దేశ్ ముఖ్, మరియు భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటంలో అసెంబ్లీ టైగర్ మద్దికాయాల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డి చేసిన పోరాటం బావి తరాలకు ఆదర్శనీయమని, నేటి యువత అలాంటి గొప్ప కమ్యూనిస్టు ల చరిత్రను తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా నిరంకుశ పాలన నుండి సుమారు మూడువేల గ్రామాలు విముక్తిని పొంది కమ్యూనిస్టుల పాలనలోకి వచ్చాయని, అదేవిధంగా నాలుగు వేల 500 మంది అమరులు అయ్యారని, వారి త్యాగ ఫలితంగానే తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగిందని అన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు త్యాగాలు చేస్తే, సాయుధ పోరాటంతో ఎలాంటి సంబంధం లేని బిజెపి నాయకులు రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య జరిగిన కొట్లాటగా మాట్లాడడం వారి రాజకీయ అవగాహన లేమికి నిదర్శనమని, సాయుధ పోరాటం గురించి మాట్లాడి నైతిక హక్కు వారికి లేదని అన్నారు. సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాలలో ప్రజలను పెద్ద మొత్తంలో భాగస్వామ్యం చేయడానికి పార్టీ కార్యకర్తలు పోనుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, వంగల రాగసుధ, కన్నం వెంకన్న, మండల కార్యదర్శులు సంగతి మల్లికార్జున్, దామ సాంబయ్య, కలకోట్ల యాదగిరి,గాజుల వెంకటయ్య, డివిజన్ కమిటీ సభ్యులు గటికె జమున, తడుక కౌసల్య, గీసపాక కొమురయ్య, బుడిమే సురేందర్, బత్తిని కుమారస్వామి,అనుముల రమేష్, సొల్లేటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు

# నిర్మల్ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా ప్రేమాకుమార్

**-కో ఆర్డినేటర్ మొహమ్మద్ ముబీన్ నియమ పత్రాలు అందజేసిన**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 14:-



యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా నిమితులైన వారికీ నియామక పత్రం అంద చేసిన యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధానకార్యదర్శి రోషిని జైస్వాల్ మరియు తెలంగాణా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శనివారం రోజు గాంధీభవన్ లో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు శ్రీ ఉదయ్ బాను చీబ్ హాజరై సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ ని మరియు యూత్ కాంగ్రెస్ నాయకులకు ఓట్ చోరీ మరియు స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు ఎలా పనిచేయాలో మరియు ప్రజాపాలన లో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసేలా చేయాలనీ దిశనిర్దేశం చేశారు ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు మరియు ఖానాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు పాలొగొన్నారు.

# సౌదీ అరేబియాలో గల్ఫ్ జనసేన ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు





కరీంనగర్ టౌన్,సెప్టెంబర్14(తెలంగాణ పత్రిక)

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు రియాద్ జనసేన అధ్యక్షుడు మురారి తాటికాయల నాయకత్వంలో, జనసేన ప్రముఖ నాయకులు ఉష, గురుకిరణ్, శ్రీనివాస్ రావూరి, సీతారామ్, యాకుబ్ ఖాన్, ఆనందరాజు, ఎర్రన్న, మరికొందరు నాయకుల సహకారంతో శుక్రవారం సౌదీ అరేబియాలో తెలుగు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన జనసైనికులు, వీరమహిళలు, మెగా అభిమానులు, అలాగే పలు తెలుగు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఇండియా నుండి జనసేన సౌదీ అరేబియా రీజినల్ కన్వీనర్ శ్రీ అమీర్ ఖాన్ తన సందేశాన్ని పంపిస్తూ, మురారి తాటికాయల నాయకత్వం మరియు నూతన కార్యవర్గం సహకారంతో ఎన్ఆర్ఐ జనసేన మరింత బలపడుతుందని అభిలాషించారు. ప్రత్యేక ఆహ్వానంపై యస్ఎటీఏ రియాద్ అధ్యక్షుడు శ్రీనివాస్ మచ్చ పిలుపుమేరకు యస్ఎటీఏ కోర్ టీమ్ సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్, మిధున సురేష్, అస్లాం, లోకేష్ తాళ్ల, కోకిల ఒతులూరి, ముదిగొండ శంకర్, సింగు నరేష్, యోగేష్, షాహాభాజ్ అహ్మద్ యస్ఎటీఏ సభ్యులు హాజరయ్యారు. యస్ఎటీఏ సభ్యురాలు కోకిల ఒతులూరి తన పాటలతో అందరిని అలరించారు. అలాగే ప్రత్యేక ఆహ్వానంతో టీఎయస్ఏ ఫౌండర్ స్వామి స్వర్ణ, రియాద్ వైస్ ప్రెసిడెంట్ మహేంద్ర వాకాటి, టిఎయస్ఏ ముఖ్య సభ్యులు అనిల్ మంత్రి, ఇబ్రహీం షేక్, నటరాజ్, అజయ్ రావూరి, సాయి మరియు టీ ఎ యస్ ఎ సభ్యులు పాల్గొన్నారు. ఈ రెండు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, తెలుగు వారందరం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఒకరికి ఒకరు సహకరించుకుంటూ ముందుకు సాగాలని, ఎప్పుడూ మన తెలుగు ప్రజలకు అండగా నిలుస్తామని తెలిపారు. అలాగే జనసేన కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ, తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. చివరగా రియాద్ జనసేన అధ్యక్షుడు మురారి తాటికాయల మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా కుల, మత ప్రస్తావనలేని రాజకీయాల కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎన్ ఆర్ ఐ తెలుగు ప్రజల కోసం జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**-ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్...**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలంలోని ముకురాల గ్రామానికి చెందిన ముద్దమల్ల అంకమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ముకురాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దారమోని గణేష్, కొత్త నరేందర్ రెడ్డి,యాపర్ల నరేందర్ రెడ్డి, నారమల్ల శరత్,మాజీ వార్డు సభ్యులు మల్లేష్, అరవింద్, శ్రీను గౌడ్, సైదులు, వెంకటయ్య, తిరుపతిగౌకారి,తిరుపతయ్య మరియు గ్రామస్తులు ఉన్నారు.

# హైకోర్టు జస్టిస్ విజయ్ సేన్ రెడ్డిని కలిసిన కల్వకుర్తి న్యాయవాదులు

**-నూతన కోర్టు భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరిన న్యాయవాదులు.**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తిలో ప్రస్తుతం నడుస్తున్న కోర్టు భవనం శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉండడంతో కోర్టు విధులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గత సంవత్సరం నుండి నూతన భవన నిర్మాణం కొరకు న్యాయవాదులు తీవ్రంగా కృషి చేయడంతో నూతన భవన నిర్మాణానికి హైకోర్టు వారు అనుమతించారు. కానీ నిధులు విడుదల చేయకపోవడంతో భవన నిర్మాణం ఆలస్యం జరుగుతుంది. ఇట్టి విషయం దృష్టిలో ఉంచుకొని ఆదివారం కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి నాయకత్వంలో హైకోర్టు అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ కమిటీ మెంబర్ జస్టిస్ విజయసేన్ రెడ్డిని కలిసి మెమోరండం, వినతి పత్రం అందజేశారు. తాము జస్టిస్ ను కలిసిన తర్వాత వారు సానుకూలంగా స్పందించారని శిథిలాస్థకు చేరిన భవన ఫోటోలను వీడియోలనుచూసి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. నూతన భవన నిర్మాణా నిధులకై తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంట ఏ జి పి వెంకట్ రెడ్డి న్యాయవాదులు భాస్కర్ రెడ్డి ఎస్ మల్లేష్ ఏ మల్లేష్ తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నాయకులు

**-మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం బలుసులపల్లి తండా గ్రామ పంచాయతీకి చెందిన పాత్లావత్ భాస్కర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ రెండు రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది,వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ నాలుగు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్, దాసు నాయక్, హాట్య నాయక్, రవి నాయక్, శ్రీకాంత్ బాలకృష్ణ,మరియు తండా వాసులు ఉన్నారు.

## లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన గోడ పోస్టర్లను ఆవిష్కరించిన

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



నర్సంపేట సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చేతుల మీదుగా గాంధీజీ విగ్రహాల ప్రదర్శన గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ యొక్క ఆశయాల మార్గంలో నేటి తరం అవలంబించే విధంగా ముందుకు సాగాలని 100 సంవత్సరాలకు పూర్వమే గ్రామ స్వరాజ్యంపై గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై గాంధీజీ కలలుగన్నారని అన్నారు. అనంతరం గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన కార్యక్రమానికి నాంది పలికిన- గాంధీ జ్ఞానం ప్రతిష్టం,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ పులి అనిల్ కుమార్ రాజేందర్ రెడ్డి ఫౌండేషన్ కమిటీ సభ్యులు, మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ పాల్గొన్నారు.

## మెదక్ లో నీ బగల ముఖి అమ్మవారి పూజలు నిర్వహించిన సిడిసి చైర్మన్ ఐరేని నర్సయ్య

కామారెడ్డి, సెప్టెంబర్14, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మెదక్ జిల్లాలోని శివంపేట గ్రామంలో ని బగలాముఖి( దశ మహా విద్యలు ) అమ్మవారి ఆలయంలో కామారెడ్డి జిల్లా దోమకొండ పట్టణానికి చెందిన మాజీ సి డి సి చైర్మన్ ఐరేని నర్సయ్య ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం ఎంతో గొప్పదని అందువల్లనే దోమకొండ నుండి మెదక్ చేరుకొని అమ్మవారిని దర్శించుకొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆయనతోపాటు దోమకొండకు చెందిన పలువురు పాల్గొన్నారు.౹

## ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ



కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 14 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి పట్టణ కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఫోటోగ్రాఫర్ల జిల్లాస్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో సెప్టెంబర్ 19,20,21 జరుగబోయే ఫోటో ఎక్స్పో కి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది జిల్లా లో ఉన్న ఫోటోగ్రాఫర్స్ పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరడం జరిగింది పి ఎస్ టి లు సానుకూలంగా స్పందించారు రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్ గారు జిల్లా అధ్యక్షులు అసం శ్రీనివాస్ కార్యదర్శి హరలే సురేష్ కోశాధికారి భూపాల్ రెడ్డి జిల్లా గౌరవ సలహా దారు గంగాధర్ యాదవ్ ముఖ్య సలహాదారు ప్రభు గారు మరియు కుటుంబ భరోసా ఇంచార్జి శ్రవణ్ గారు మరియు కార్యవర్గ సభ్యులు మండలాల పి ఎస్ టి లు పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా బూడిదగడ్డ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన

**-బూడిద గడ్డ రెండో వార్డ్ యూత్**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. బూడిదగడ్డ ప్రాంతమైన 2 వ వార్డు లో మహమ్మద్ ప్రవక్త జన్మదినాని పురస్కరించుకొని, అన్నదాన కార్యక్రమం నిర్వహించి. మాట్లాడుతూ. మహమ్మద్ ప్రవక్త ఆశయ సాధనలో. అందరూ మమేకమై. జీవించాలని. ముస్లిం సోదరులకు. దిశా నిర్దేశ సూచించినారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎస్ కే సాబీర్ పాషా పాల్గొని మహమ్మద్ ప్రవక్త గురించి. ఆయన చేసిన. త్యాగాల గురించి. క్రుప్తంగా వివరించారు, ఆయను స్మరించుకొని, ముస్లిం సోదరులు అని యొక్క అడుగుజాడల్లో నడవాలని. ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ టౌన్ ఉపాధ్యక్షులు, మహమ్మద్ అక్బర్, షఫీ, అక్రమ్, గౌస్. ఇమ్రాన్. చందు, జాకీర్ , మసీద్, యాకూబ్, రియాజ్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం త్యాగమే కమ్యూనిస్టుల ధ్యేయం

**-కుత్బుల్లాపూర్‌లో ఘనంగా కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 14:



ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్‌లోని పొట్లూరి నాగేశ్వరరావు భవన్‌లో సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్ అధ్యక్షతన జరిగింది. అనంతరం మహాసభల విజయవంతం కోసం కృషి చేసిన కార్యకర్తలు, వాలంటీర్లను సాంబశివరావు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులు నిత్యం ప్రజా జీవితంలో ఉంటూ ఎలాంటి మచ్చలేని నిస్వార్థ పరులు అని, సురవరం, సీతారాం ఏచూరి, గద్దర్ వంటి మహనీయులు మరణించినప్పుడు ప్రజలు నీరాజనాలు పలికారని గుర్తుచేశారు. వందేళ్లుగా కమ్యూనిస్టు పార్టీ ప్రజల పోరాటాల సింహాసనం లాంటిదని పేర్కొన్నారు. ఎన్నికలు ధన ప్రవాహాలుగా మారిపోయినా, మతోన్మాద శక్తులు ప్రజలను విభజించాలన్నా వాటికి ఎదురొడ్డి సీపీఐ నిలబడిందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగం నుండి సెక్యులర్, సోషలిజం పదాలను తొలగిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలను తమ గుప్పెట్లో పెట్టుకుందని ఆరోపించారు. అలాంటి శక్తులకు ఎర్రజెండా భయమని, అందుకే కమ్యూనిజాన్ని దేశంలో నిలువనీయకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఎర్రజెండాలను మరింత ఎరుపెక్కించడం సురవరం సుధాకర్‌రెడ్డికి నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ సమితి సభ్యులు యూసుఫ్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్. బోస్ మాట్లాడుతూ సురవరం సుధాకర్‌రెడ్డి లేని లోటు వామపక్షాలకే కాకుండా దేశ ప్రజలకు తీరని నష్టం అని అన్నారు. ఆయన రాజకీయాల్లోనే కాకుండా విద్యార్థి, యువజన ఉద్యమాల్లోనూ అంతర్జాతీయ స్థాయిలో సైతం కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దామోదర్ రెడ్డి, సాయిలు గౌడ్, ధర్మేంద్ర ఏసురత్నం, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి, ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ సమావేశం

**-పార్టీఅధ్యక్షురాలు ఓదెల రాజేశ్వరి మాణిక్ రావు..**

సదాశివపేట, సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక)



బిజెపి పట్టణ పార్టీ సమావేశం పార్టీ కార్యాలయంలో అధ్యక్షురాలు శ్రీమతి ఓదెల రాజేశ్వరి మాణిక్యరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి పార్టీ శ్రేణులను ఉద్దేశించిఆమె మాట్లాడారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సేవ పక్షం కార్యక్రమంలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసి పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి,అనంతరం దాన శిబిరం జిల్లాలోని అన్ని మండల మున్సిపాలిటీలలో నిర్వహించడం జరుగుతుందనిఒక్కో రక్తదాన శిబిరంలో కనీసం 75 యూనిట్లు తగ్గకుండా చూడాలన్నారు.18 న ఆత్మ నిర్భర భారత్. వికసితభారత అంశాలపై మహిళా మోర్చాఆధ్వర్యంలో చిత్రలేఖనం,స్వచ్ఛభారత్, శక్తి కేంద్రం మండల కేంద్రంలో ముఖ్యమైన స్థానాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా పరిశోధన శుభ్రత వంటి కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని.25 న ప్ర వాస్ కార్యక్రమం ద్వారా బూత్ స్థాయిలో మొక్కలు నాటడం, దీన్ దయాల్ జి కి నివాళులర్పించడం. 27న దివ్యాంగులకు సన్మానం. ఉపకరణ లు పంపిణీ 28న విశిష్ట పద్మశ్రీ పద్మభూషణ్. అర్జున అవార్డు వ్యక్తులకు సన్మానకార్యక్రమం. 2.10.2025 గాంధీ జయంతి. లాల్ బద్రుశ్య శాస్త్రి జయంతి సందర్భంగా చిత్రపటాలకు పుష్పాంజలి మరియు ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు కార్యక్రమాలు నిర్వహించుకావాలని ఇట్టి కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావ్. జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్. పట్టణ ప్రధాన కార్యదర్శి హెూసన్న గారి శ్రీశైలం. కిసాన్ మోర్చా అధ్యక్షులు శివలింగం. సీనియర్ నాయకులు శ్రీకాంత్ రాజ్ సంగమేశ్వర్ ,ప్రధాన కార్యదర్శి అనిత. భవాని ప్రసాద్ యాదవ్. ధారా రాజేష్. తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో 51ని రద్దు చేయాలి

**-సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ల్యాండ్ వర్కర్స్ యూనియన్ కల్వకుర్తి మండల మహాసభ యూనియన్ మండల అధ్యక్షులు మహేష్ అధ్యక్షతను సిఐటియు కార్యాలయంలో జరిగినది. మహాసభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ గ్రామపంచాయతీ కార్మికులను మల్టీపర్పస్ విధానం పేరుతో జీవో నెంబర్ 51 తెలంగాణ ప్రభుత్వ హ్యాంలో తీసుకొచ్చి మందు వలన గ్రామపంచాయతీ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా దాని ఉసెత్తడం లేదని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానం రద్దు చేసేదాకా ప్రభుత్వంపై పోరాడుతామని అదేవిధంగా జి పి కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేస్తూ ఇన్సూరెన్స్ 20 లక్షలు కల్పించాలని మరియు వయస్సు అయిపోయి రిటైర్మెంట్ అయ్యే వారికి ఐదు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించి పనిచేసే కార్మికులకు నెలల తరబడి వేతనాలు పెండింగ్లో ఉంచుతున్నారని ప్రతినెల 5వ తారీఖు లోపల జీతాలు ఇవ్వాలని కోరారు. మండల మహాసభలో మండల మహాసభలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొని సందేశాన్ని ఇచ్చారు. యుటిఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీ. మల్లయ్య కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. పరశురాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మహేష్, ప్రధాన కార్యదర్శిగా శంకర్, ఉపాధ్యక్షులు అర్జున్, బాల మైసమ్మ సహాయ కార్యదర్శులు సాయమ్మ , వెంకటయ్య కోశాధికారి వెంకటేష్ మరియు 12 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి కళాకారుడు జగన్ గ్రామపంచాయతీ కార్మికులు చంద్రయ్య మంజుల కృష్ణమ్మ లక్ష్మమ్మ పరశురాములు హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## ప్రైడ్ హార్ట్ హాస్పిటల్ ప్రారంభోత్సవం చేసిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ








సంగారెడ్డి సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి పట్టణంలో కొత్తగా నిర్మించబడిన ప్రైడ్ ఆర్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అను ప్రైవేట్ హాస్పిటల్ ను, రాష్ట్ర మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ అండ్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదివారం ఉదయం ప్రారంభోత్సవం చేశారు. ఈ విషయంలో ఆయన మాట్లాడుతూ ఆటకు సంబంధించినటువంటి హాస్పిటల్స్ సంగారెడ్డి పట్టణంలో ఉండడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. అలాగే మేనేజ్మెంట్ సంబంధించిన డాక్టర్ కృష్ణమోహన్ వారు మాట్లాడుతూ ఈ హాస్పిటల్ ను చిన్న వయసులో హార్ట్ ఎటాక్ వస్తుంది కాబట్టి అలాంటివి రాకుండా ఇలా చేయాలని ఆలోచనతో హాస్పిటల్ ను స్థాపించామని ఆయన తెలిపారు. వయసుతో నిమిత్తం లేకుండా ఈ మధ్యలో వస్తున్నటువంటి హాట్ పేషెంట్లు ఎక్కువయ్యారని. కరోనా వచ్చినప్పుడు నుంచి ఆ యొక్క ఇంజక్షన్లు తీసుకున్నటువంటి వారికి ఎక్కువ హార్టు వస్తుందని చిన్న పెద్ద తేడా లేకుండా అందరికీ ఆర్టు పేషెంట్లుగా మారుతున్నారని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు అందరికీ అందుబాటులో ఉండేటటువంటి సౌకర్యాలతో అధునాతన సౌకర్యాలు పరిశీలించి సంగారెడ్డి పట్టణంలో పాత గోకుల హాస్పిటల్ ఉంది కనుక దానిలో రిపైర్ చేసి నూతన హాస్పిటల్ గా తయారుచేసి ప్రైడే ఆటో హాస్పిటల్ గా నమోదు చేశామని ఆయన తెలిపారు. ఇలాంటి సదుపాయాలు ఎక్కడ కూడా ఉన్నాయని మన సంగారెడ్డి పట్టణంలో అందుబాటులోకి వచ్చినటువంటి ప్రైడ్ ఆర్ట్ ఇన్స్టిట్యూట్ అనే సంస్థ ఆధీనంలో నడుస్తున్నటువంటి ఈ యొక్క ప్రైవేట్ సంస్థను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగినది. 24 అవర్స్ అందుబాటులో ఉండేటటువంటి అధునాతనమైన హాస్పిటల్ నిత్యం అందరికీ అందుబాటులో ఉంటుందని ఆయన సూచించారు. ప్రైడ్ హార్ట్ హాస్పిటల్ అంటేనే చిరునామాగా భారత్ గ్యాస్ ఆపోజిట్ గా ఉంటుందని ఆయన తెలియజేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 14:**



ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ ముందుకు వస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ దొమ్మర పోచంపల్లి శ్రీ సత్యసాయి కాలనీవాసి మహమ్మద్ కలీంకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.60,000 చెక్కును లబ్ధిదారుని ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ "ప్రజలకు ఇబ్బందులు తలెత్తినపుడు, ముఖ్యంగా ఆర్థిక కష్టాలు వచ్చినపుడు ప్రభుత్వం నుంచి అందే సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని" పేర్కొన్నారు. క్షణికానందమే కాకుండా ప్రజల జీవితంలో స్థిరమైన భరోసా కల్పించేందుకు తాను ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాది రెడ్డి పాల్గొని లబ్ధిదారుడికి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రజలు సహాయాన్ని స్వాగతిస్తూ, తమ సమస్యలకు ఎప్పటికప్పుడు అండగా ఉంటున్న భూపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# మానవ సంబంధాల వారధి... మానవత్వపు బహుమతి

**- యాత్రాదానం కార్యక్రమానికి ఆర్టీసీ శ్రీకారం**

**- సిద్ధిపేట డిపో మేనేజర్ టి.రఘు**

**సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 14 (తెలంగాణ పత్రిక):**



యాత్రాదానం అనే వినూత్న కార్యక్రమానికి తమ సంస్థ శ్రీకారం చుట్టిందని టీజీఎస్ ఆర్టీసీ సిద్ధిపేట డిపో మేనేజర్ టి.రఘు తెలిపారు. ఆదివారం ఆయన సిద్ధిపేటలో మీడియాతో మాట్లాడుతూ వ్యక్తుల పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభ కార్యాలు తదితర ఆనందదాయకమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ పుణ్య క్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు,విహార యాత్రలకు తీసుకుని వెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఎవరైనా తాము జరుపుకునే సంతోషకరమైన రోజున తగిన మొత్తాన్ని సంస్థకు విరాళంగా అందిస్తే అనాథలు, వృద్ధులు, దివ్యాంగులకు టీజీఎస్ ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పిస్తుందని తెలిపారు. సంతోషకరమైన రోజుల్లో చూపించే చిన్న సహాయం, ప్రేమ, అనాథలు, వృద్ధులు, దివ్యాంగుల జీవితాల్లో ఆనందాన్ని నింపుతుందని తెలిపారు. అనాథలు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. వ్యక్తులతో పాటు ప్రజా ప్రతి నిధులు, అసోసియేషన్లు, కార్పొరేట్ సంస్థలు, ఎన్నారైలు, ఎన్జీవోలు సహాయం చేయడం ద్వారా అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధి చెందిన దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్ల వచ్చని తెలిపారు. యాత్రాదాన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాలను కవర్ చేసే ప్రత్యేక టూర్ ప్యాకేజీలను రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేకంగా రూపొందించినట్లు వెల్లడించారు. దాతలు చెల్లించే విరాళం మేరకు కిలోమీటర్ల ఆధారంగా సూపర్ లగ్జరీ, ఎక్స్ ప్రెస్, పల్లె వెలుగు బస్సులను విహార యాత్రలకు సంస్థ ఏర్పాటు చేస్తుందని వివరించారు. టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాలని చెప్పారు. బుకింగ్ కొరకు 7382875119, 8340951329 నంబర్లకు సంప్రదించాలని తెలియజేశారు.

# పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా

**-పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం**

**(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**





తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇటీవల పలు కారణాలతో మరణించిన తిరుమలాయపాలెం మండల పరిధిలోని తాళ్ళచెరువు తిరుమలాయపాలెం పిండ్రిప్రోలు కేశవాపురం అజ్మీర తండా తెట్టెలపాడు దమ్మాయిగూడెం పాతర్లపాడు హైదర్ సాయిపేట చంద్రు తండా గోల్ తండా జోగులపాడు మేడిద పల్లి ఏలువారి బీరోలు బచ్చోడు బచ్చోడు తండా జూపెడ కాకరవాయి సోలిపురం సుద్దవాగు తండా రఘునాథ పాలెం సుబ్లేడు హస్నాబాద్ మహమ్మదాపురం ఇస్లావత్ తండా గ్రామాలకు చెందిన ఒక్కొక్క కుటుంబాలకు 10000 రూపాయలు చొప్పున 70 కుటుంబాలకు సుమారు 7 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్ కొప్పుల అశోక్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వనవాసం నరేందర్ రెడ్డి నల్లమల్ల ప్రతాప్ జడల నగేష్ , ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ బత్తుల రవికుమార్ ఉన్నం రాజశేఖర్ తాటికొండ కిరణ్ మాజీ రామసహాయం అరవింద్ రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి మిరియాల విక్రమ్ రెడ్డి ఎంపిటిసిలు గోళ్ళ లింగయ్య గుగ్గిళ్ళ అంబేద్కర్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ గుర్రాల శ్రీనివాస్ రెడ్డి షేక్ సైపుద్దీన్ లంజపల్లి శ్రీనివాస్ హలావత్ శ్రీనివాస్ పంది అంజయ్య కట్కూరి శ్రీనివాస్ రెడ్డి మోరపాక నాగయ్య గూడూరు ఉపేందర్ శ్రీనివాస్ రెడ్డి రావూరి యాకుబ్ రావు చామకూరీ శ్రీనివాస్ పప్పుల సుధాకర్ . బోడ బాలాజీ దొడ్డ గురవయ్య జడల రమేష్ సోమనబోయిన మహేష్. తిమ్మిడి వెంకట్ బెజ్జనబోయిన నరేష్ ఉపేందర్ యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ రాంబాబు శ్రీను పుసులూరి సురేష్ షేక్ సలీం చీకటి శ్రీను ఫయాజ్ బానోతు రాజేష్ సిమ్లా పోలే పొంగు నరసింహారావు . ఉపేందర్ . భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 933 యూరియా బస్తాల పంపిణీ

**- రానున్న రోజుల్లో మరింత సరఫరా**

**పాలకుర్తి/తొర్రూరు,(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :**





మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల రైతు వేదికలో ఆదివారం స్పెషల్ ఆఫీసర్ విజయచంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని రైతులకు యూరియా సరఫరా చర్యలను ఆయన వివరించారు.పిఏసిఎస్ తొర్రూరు ఆధ్వర్యంలో తొర్రూరు క్లస్టర్ పరిధిలోని చర్లపాలెం, గోపాలగిరి, వెంకటాపురం, వెలికట్టే క్లస్టర్‌లోని నాంచారి, మడూర్, కొమ్మనపెల్లి, చింతలపల్లి గ్రామాల రైతులకు 933 బస్తాల యూరియా పంపిణీ జరిగినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన రైతులకు కూడా రాబోయే రోజుల్లో యూరియా అందుబాటులోకి వస్తుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని హామీ ఇచ్చారు.మండల పరిధిలో మొత్తం 24 వేల ఎకరాల సాగు జరుగుతుందని, ఇప్పటివరకు 2200 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందజేశామని, ఇంకా రావలసిన యూరియా త్వరలోనే సరఫరా చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఏఓ శ్రీదేవి, తొర్రూరు సబ్ఇన్స్పెక్టర్ గొల్లపూడి ఉపేందర్, ఏఈఓలు, పిఏసిఎస్ సిబ్బంది, పోలీసు సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మార్కెట్ పాలకవర్గం స్టడీ టూర్

**హుజురాబాద్ సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక)**



అదివారం రోజున జమ్మికుంట మార్కెట్ నుండి చైర్ పర్సన్, వైస్ చెర్మన్, పాలకవర్గం అందరూ వివిధ మార్కెట్ లను సందర్శించటానికి వెళ్లారు. అక్కడ జరిగే క్రయ విక్రయ లను పరిశీలించడానికి స్టడీ టూర్ వెళ్లారు.ఉత్తర తెలంగాణ లో రెండవ అతిపెద్ద మార్కెట్ అయినట్టు వంటి జమ్మికుంట మార్కెట్ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశాలతో కమిటీ సభ్యులు అందరూ వివిధ రాష్ట్రాల - జిల్లాలో ఉన్నటువంటి మార్కెట్ లను సందర్శించటానికి వెళ్లారు. అక్కడ జరిగే క్రయ విక్రయ లను, మరియు అక్కడ రైతుల కొరకు తీసుకునేటువంటి అభివృద్ధి పనులను, ఈ సీజన్ లో తీసుకునే అభివృద్ధి పనులను పరిశీలించండానికి జమ్మికుంట కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న- సదానందం, వైస్ చెర్మన్ సతీష్ రెడ్డి, మన వీణవంక మండల డైరెక్టర్లు, కామిడీ శ్రీపతి రెడ్డి , నల్లగోని సతీష్ గౌడ్, మాదాసి సునీల్ , రషీర్ పాష ,మరియు పాలకవర్గం స్టడీ టూర్ వెళ్లారు. ఖరీఫ్ సీజన్ మొదలైతుంది కాబట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందు లను ఎదురు కాకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామాని తెలిపినారు.

## ఆలయంలో షెడ్డు నిర్మాణానికి చక్రధర్ గౌడ్ ఆర్థిక సాయం

**-రూ. 2.5లక్షల అంచనాతో నిర్మాణానికి భూమి పూజ**



**నంగునూరు, సెప్టెంబరు 14(తెలంగాణ పత్రిక):**

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని అభయాంజనేయ దేవాలయం లో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ కోసం అవసరమైన షెడ్డు నిర్మాణానికి ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్, భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర నాయకుడు గాదగోని చక్రధర్ గౌడ్ ఆర్థిక సాయం అందివ్వడానికి ముందుకు వచ్చారు. ఈ షెడ్డును రూ.2.5లక్షలతో నిర్మించనున్నారు. ఇటీవల భక్తులు అందించిన విరాళాలతో పురాతనమైన అభయాంజనేయ స్వామి ఆలయాన్ని పునర్నిర్మించారు. ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అవసరమైన స్థలం అందుబాటులో లేక పోవడంతో ఆలయం పక్కనే ఉన్న స్థలాన్ని భక్తులు అందించిన విరాళాలతో సేకరించారు. ఈ స్థలంలో అవసరమైన షెడ్డు నిర్మించేందుకు చక్రధర్ గౌడ్ ముందుకు వచ్చారు. దీంతో దీని నిర్మాణానికి అభయాంజనేయ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్, భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర నాయకుడు గాదగోని చక్రధర్ గౌడ్ తదితరులు ఆదివారం భూమి పూజ చేశారు. చక్రధర్ గౌడ్ తన సొంత డబ్బులతో షెడ్డు నిర్మాణం చేపట్టారని, అడిగిన వెంటనే సహకరించిన ఆయనకు నంగునూరు గ్రామ ప్రజలు, అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ ఆంజనేయ స్వామి వారి దర్శనం చేసుకొని షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు చక్రధర్ గౌడ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ కమిటీ అధ్యక్షుడు మెతుకు హన్మంత రెడ్డి, చక్రధర్ గౌడ్ యువసేన ప్రతినిధి గోనెపల్లి శివప్రసాద్ గౌడ్, గ్రామ పురోహితుడు ఆదిరాల సాయినాథ శర్మ, ఆలయ పూజారి రామాచారి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొదటి పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక**

నర్సంపేటనియోజకవర్గం,దుగ్గొండి మండలం రేబల్లే గ్రామానికి చెందిన చెల్పూరి రాకేష్ - ప్రవళిక దంపతుల కుమార్తె గాహ్నవి మొదటి పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చెల్పూరి రాజు,మండల ప్రధాన కార్యదర్శులు ఖాతారబాజి చిరంజీవి ,కొండపాక మధు ,మండల ఉపాధ్యక్షులు పొగాకు విఘ్నేష్ ,యాదగిరి నవీన్,పొగాకు అచ్యుత్,పొగాకు దేవేందర్,మండల కార్యదర్శి ఇజ్జగిరి వేణు,మండల సోషల్ మీడియా కన్వీనర్ బత్తుల నాగరాజు,ముప్పారపు జగదీష్,మాదం భాస్కర్,గొర్రె దూడలు,తప్పెట్ల శ్రావణ్,మంచాల సుమన్,బుస్సారి నరేష్,అంబరికొండ రాజు ,చాపర్తి రాజు,ఎద్దె వీరన్న,తిక్క పవన్,తిక్క సుభాష్,పులిచెరు రమేష్,గీసపాక చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఎంటీపీఆర్ ఉద్యోగుల సంక్షేమానికి పూర్తి మద్దతు ఎమ్మెల్యే

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 14:**



గాజులరామారం డివిజన్ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన "ఎంటీపీఆర్ ఎంప్లాయిస్ గెట్ టుగెదర్" కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కార్మికులే పట్టుకొమ్మలని, కార్మిక సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తమ మద్దతు నిరంతరం కొనసాగుతుందని భరోసా ఇచ్చారు. అనంతరం యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో అధ్యక్షులు వి.శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.నారాయణ, ప్రధాన కార్యదర్శి మాయ రాజయ్య, లీగల్ అడ్వైజర్ పందెం దామోదర్ రెడ్డి, సలహాదారులు బుచ్చిరెడ్డి, ఎల్లారెడ్డి, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, సమ్మయ్య, వెంకటేశ్వర రెడ్డి, టి.రాముడు, సంయుక్త కార్యదర్శులు శ్రీనివాసరావు, సిద్ధిరాములు, తిరుపతి నాయుడు, మణికుమార్, శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శులు మధుసూదన్ రావు, అనంతరావు, కీర్తి శ్రీనివాస్, సైలబ్, నరసింహారెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం



## ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతం

-రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు



కామారెడ్డి ,సెప్టెంబర్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో మైనారిటీ ఫంక్షనాల్లో ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగిందని ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు గయాజుద్దీన్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు,జమీల్ లు మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని లేవని రక్తదానం పట్ల అపోహలను విడనాడి రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.మహమ్మద్ ప్రవక్త బోధించిన నీతి న్యాయం ధర్మం సమాజ సేవ అనే సూత్రాలను నిజజీవితంలో పాటించి సన్మార్గంలో నడవాలని అన్నారు సేవా మార్గంతోనే మానవ జీవితానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు.రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు గయాజుద్దీన్ మరియు కమిటీ సభ్యులు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ శిబిరంలో 22 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యకులు ముక్రం, సయ్యద్ మీర్,అజీజ్ రెహమాన్,అహ్మద్ పాషా,కమిటీ సభ్యులు,ముస్లిం యువకులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం చెరువులో చెత్తను కలిపిన జిహెచ్ఎంసి సిబ్బంది

-పోలీసులకు ఫిర్యాదు చేసిన టీటిడిపి నేతలు



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక):-

ఇబ్రహీంపట్నంలో వందల సంవత్సరాల నుండి ఉన్న పెద్ద చెరువులో గత అర్ధరాత్రి జిహెచ్ఎంసి వాహనం ద్వారా చెత్తను చెరువులో పోయడానికి గమనించిన స్థానికుల సమాచారం మేరకు పోలీసులు రంగంలోకి దిగారు.కలుషిత వ్యర్ధాలను ఓల్డ్ సిటీ,చార్మినార్ పరిసర ప్రాంతాల నుండి తెచ్చి ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో రాత్రి సమయంలో డంపు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ టీటిడిపి మున్సిపల్ అధ్యక్షుడు గరిగె వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పోలీసులకు వినతి పత్రం ఇచ్చారు.రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్,జిల్లా నాయకులు జక్కా రాంరెడ్డి,మెట్టు దామోదర్ రెడ్డి,వీర చారి,యాచారం మండల అద్యక్షుడు గౌర నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర్ రావు చేతుల మీదుగా కనకదుర్గ సేవ సమితి కరపత్ర ఆవిష్కరణ



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 14 జగిత్యాల జిల్లా ప్రతినిధి

కరపత్ర ఆవిష్కరణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించిన ధరూర్ గ్రామ సభ్యులు దామోదర్ రావు మాట్లాడుతూ రెండోసారి ధరూరు గ్రామంలో నవరాత్రులు పూజలతో నియమనిష్ఠలతో పూజించాలని సూచించారు కుల మతాలకు అతీతంగా గణపతికి ఎలాగైతే ఉన్నారో అమ్మవారికి కూడా అలాగే ఉండాలని సూచించారు. నా వంతు ఎలాంటి సహాయ సహకారాలను మీకు ఉంటాయని చెప్పుకొచ్చారు కరపత్ర ఆవిష్కరణ ధరూర్ గ్రామ పెద్దల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి చేస్తున్న విమర్శలు బాధ్యత రహితానికి నిదర్శనం

-నీవు ప్రజా ప్రతినిధిగా పనికిరావు,వ్యాపారవేత్తగా పనికి వస్తావు

-అభివృద్ధి ముసుగులో అందినంత దోచుకున్నావ్, చల్లా ఇన్ఫ్రా పేరుతో ప్రజాధనాన్ని దోచుకుతున్నావు,

-నేను ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నా

-దొంగే దొంగ అని అన్నట్లుగా మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి విమర్శలు ఉన్నాయి,

-ప్రజల శ్రేయస్సు ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

-విలేకరుల సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ధ్వజం

పరకాల నియోజకవర్గం సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాజకీయ లబ్ధిపొందాలని కెసిఆర్ కుటుంబం నుండి మొదలు నియోజకవర్గ నాయకులకు ఫ్యాషన్ అయిపోయిందని అన్నారు.యూరియా కొరతపై బిఆర్ఎస్ నాయకులు రైతులను అయోమయంలో పడేలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని,బాధ్యతగల రాజకీయ పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించకుండా నిజాయితీగా ఉండాలని



అన్నారు.ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాకు మొత్తం 16 వేల మెట్రిక్ టన్నుల గాను 14వేల 500 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, మిగతా యూరియా మరి కొద్ది రోజుల్లో వస్తుందన్నారు.మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి చేస్తున్న విమర్శలు బాధ్యత రహితానికి నిదర్శనం అని, రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర మీదనీ, వడ్ల కుప్పల మీదనే గుండెపోటు వచ్చి రైతులు మరణించింది మీ టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్నారు.అభివృద్ధి గురించి అవగాహన ఉన్నదా అని అడిగే స్థాయి నీకు ఉన్నదా అని ప్రశ్నించారు. పరకాల ను విద్యా, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కృషి చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే పెండింగ్ బిల్లులను చెల్లించాము,49 వేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టి పోయిన దుర్మార్గపు ప్రభుత్వం మీ టిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు నెలకు 6వేల కోట్లతో సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెడుతూ 6500 కోట్ల అప్పును కడుతున్నామని అన్నారు.గత ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో దోచుకు తింటే ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలనే మేము కష్టపడి పనిచేస్తున్నామని అన్నారు.నియోజకవర్గంలో వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని వారి కోసం డైరీ, కుట్టు శిక్షణా కేంద్రాలు అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను తీసుకొని వచ్చి విద్యారంగంలో అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. అవసరం లేనిచోట చెక్ డ్యామ్ లను,రోడ్లను నిర్మించి దోచుకుతిన్నావు.టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి చేస్తున్నాం 863 ఇండ్లు ఇచ్చాం, మోడ్రన్ విలేజ్ గా అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. హాస్పిటల్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాస్పిటల్ బిల్లులు ఇప్పించలేని చేతకాని దద్దమ్మవు మాపై విమర్శలు చేస్తున్నావ్ 11.5కోట్ల నీ బిఆర్ఎస్ హాయంలో పెండింగ్లో హాస్పటల్ బిల్లులు ఉన్నాయని మా ప్రభుత్వం అట్టి బకాయిలు చెల్లించిందని అన్నారు.యూరియా సప్లై చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉందని, యూరియా పై బిఆర్ఎస్ నాయకులు ఎక్కడ కూడా కేంద్రాన్ని,బిజెపిని విమర్శించడం లేదని ఆ రెండు పార్టీలు ఒకటే అన్నారు.కేంద్రంపై కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని అన్నారు.

## ఇల్లంతకుంట మండలంలో హిందూ వాహిని నూతన కమిటీ ఎన్నిక

ఇల్లంతకుంట సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో యువజన సంఘాల అధ్యక్షుడు ఉప్పల అమరేందర్, అన్ని యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో హిందూ వాహిని నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన నాగసముద్రాల బాలకృష్ణ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వారితో పాటు గౌరవాధ్యక్షులుగా మామిడి సంజీవ్, కూనబోయిన బాలరాజు, కోహెడ



భాస్కర్, కొండ్ల వెంకట్ రెడ్డి ఎన్నుకోబడ్డారు. కమిటీ సభ్యులుగా అన్ని యువజన సంఘాల సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంలో కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ గారు మాట్లాడుతూ, గత 28 సంవత్సరాలుగా ఐక్యతతో అందరి ఏకాభిప్రాయంతో ఎన్నికలకు సహకరిస్తున్న గ్రామంలో అన్ని యువజన సంఘాల సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా గ్రామస్థులు, యువజన సంఘాల సహాయ సహకారాలతో రాబోయే దేవి నవరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘాల కమిటీ సభ్యులతో పాటు, అన్ని యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సభను విజయవంతం చేయండి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 14

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున తేదీ 16.09.2025 మంగళవారం రోజున జరిగే ఆత్మీయ సన్మాన సభ కరపత్రాన్ని విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మాదిగల ఐక్య వేదిక జిల్లా ఆధ్వర్యంలో మాదిగ ఆత్మీయ సమ్మేళనం,ఆత్మీయ సన్మాన మహోత్సవ సభ జరగబోతుందని ఈ కార్యక్రమానికి మాదిగ జాతి ముద్దు బిడ్డలు యస్ సి,యస్ టి, మైనారిటీ ,వికలాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరీంనగర్, మానకొండూర్ శాసనసభ్యులు కావ్వంపల్లి సత్యనారాయణ, మాదిగ జాతి శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు,వేముల వీరేశం,మందుల సామెల్ కాలే యాదయ్య కోనింట్ మాణిక్ రావ్,విజేయుడు తో పాటు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆత్మీయ అతిథి సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ






ఇన్చార్జి కె కె మహేందర్ రెడ్డి విచ్చేస్తున్నారు సందర్భంగా కార్యక్రమాన్ని విజవంతం చెయ్యడానికి మాదిగల ఐక్య వేదిక నాయకులు కత్తెర దేవదాస్, అంకని భాను, లక్ష్మినారాయణ, వెంకట్రాములు నేడు గంభీరావుపేట మండల కేంద్రానికి విచ్చేసి ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బరుకుటం తిరుపతి,ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ, ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్ , మాట్లాడుతూ మొదటి సారి మన జాతి ప్రజా ప్రతినిధుల సన్మాన సభ జరుపుకోవడం జరుగుతుంది కావున మండలం లోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు భారీ ఎత్తున జన సమీకరణ చేసి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసి జాతి ఐక్యతను నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గ్యార శంకర్,గొల్లపల్లి స్వామి, గొల్లపల్లి తిరుపతి, శనిగరపు శ్యామ్, శనిగరపు ఉదయ్, ఇరిగి సాగర్, రాఘవరాపురం రాము,తదితరులు పాల్గొన్నారు

## స్ టీ యూ జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఆరుకుటి మల్లేశం

ఇల్లంతకుంట సెప్టెంబర్ 14, ఇల్లంతకుంట



స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్లా జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఆరుకుటి మల్లేశం శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గాలిపల్లి గ్రామానికి చెందిన మల్లేశం మండలం లోని ఆరెపల్లి ప్రాథమిక పాఠశాల లో పనిచేస్తున్నారు. ఎస్ టీ యూ సంఘ బలోపేతానికి, ఉపాధ్యాయ సమస్యల సాధనకై తనవంతు కృషి చేస్తానని అన్నారు.

## మూడు కాళ్ల కోడిని చూసి ఆశ్చర్యపోతున్న స్థానికులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 14



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని తుమ్మనపల్లి రాజేష్ కుమార్(గాంధీ) పౌల్ట్రీ ఫామ్ లో వింత సంఘటన చోటుచేసుకుంది మూడు కాళ్ళు కలిగిన కోడిని చూడడం ఇంతవరకు తెలంగాణలో ఇన్ని సంవత్సరాల్లో పౌల్ట్రీ ఇండస్ట్రీ లలో దాదాపు 50 కంపెనీ కార్పెట్ సంస్థల్లో ఇలాంటి పౌల్ట్రీ కోడి మూడు కాళ్ల కార్పొరేట్ సంస్థలు చూడలేమంటూ సంస్థ యజమానులు ఆశ్చర్యపోతున్నారు ఇలాంటి మూడు కాళ్ల కోడి రావడం పట్ల రాజేష్ కు ఎంతోమంది ఫోన్ చేస్తూ నీవు ఎంతో అదృష్టవంతుడివి అంటున్నారు రాజేష్ కూడా ఇలాంటి కోడి నా పౌల్ట్రీ ఫామ్ లో చూడడం నా అదృష్టంగా భావిస్తున్నాను అంటున్నాడు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# సామాజిక సేవా కార్యక్రమాల్లో మంజీర విజ్ఞాన కేంద్రం కృషి అభినందనీయం







**-ఆమేదా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**-ఉచిత వైద్య శిబిరమును ప్రారంభించిన సీఐ వినాయక్ రెడ్డి**

పటాన్ చెరు నియోజకవర్గ సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

సామాజిక సేవా కార్యక్రమాల్లో మంజీర విజ్ఞాన కేంద్రం కృషి అభినందనీయమని పటాన్ చెరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినాయక్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్ చెరు పట్టణం లోని శ్రామిక భవన్ లో మంజిర విజ్ఞాన కేంద్రం, సిఐటియు ఆధ్వర్యంలో ఆమేదా హాస్పిటల్స్ సౌజన్యంతో అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్ డాక్టర్ల బృందం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంను పటాన్ చెరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినాయక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ వినాయక్ రెడ్డి. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో సిఐ వినాయక్ రెడ్డి ఇప్పుడున్న నేటి పరిస్థితుల్లో వైద్యం అతి ఖరీదైన ఈ రోజుల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుతో వారికి కొంత స్వాంతన చేకూర్చినట్లవుతుందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో మంజీర విజ్ఞాన కేంద్రం కృషి అభినందనీయమన్నారు. ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించడానికి ముందుకు వచ్చిన ఆమేదా హాస్పిటల్స్ మరియు అమెరికన్ లేజర్ కంటి హాస్పిటల్ డాక్టర్ల బృందమునకు అభినందనలు తెలియజేశారు. వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో ప్రతిదీ లాభాలతో చూడకుండా ప్రజలకు సేవా దృక్పథంతో వైద్యం అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపులను ప్రజలందరు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆమేదా హాస్పిటల్స్ డాక్టర్ రాజేంద్ర, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య, మంజీర విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు అర్జున్, భాసిత్ లు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతుగా ముందుంటామన్నారు. గతంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడంతోపాటు సామాజిక బాధ్యతలో భాగంగా మహిళలకు టైలరింగ్, కంప్యూటర్,స్పోకెన్ ఇంగ్లీష్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలలో ఏంవికే, సిఐటియు ముందుంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, మూర్తి , సురేష్, వెంకటేశ్, గిరి, నర్సింగరావు, డాక్టర్ బృందం, హాస్పిటల్స్ సిబ్బంది రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే బాధ్యత జర్నలిస్టులదే







**- మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు**

సిద్ధిపేట, సెప్టెంబరు 14(తెలంగాణ పత్రిక):

వివిధ రాష్ట్రాలకు అభివృద్ధి పాఠాలు నేర్పి... ప్రగతి ప్రయోగశాలగా నిలిచిన సిద్దిపేటలో నేడు అభివృద్ధి అర్ధాంతరంగా నిలిచిందని... సిద్దిపేట అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే జర్నలిస్టులు బాధ్యత తీసుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జరిగిన జర్నలిస్టుల ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కిందటి వరకు విజయ గాధలతో అభివృద్ధిపేటగా వర్ధిల్లిన సిద్దిపేటలో అభివృద్ధిపై సాగుతున్న అక్కసు ఆందోళన కలిగిస్తోందన్నారు. పదవులు ఉండొచ్చు పోవచ్చు... సిద్దిపేట ప్రజలకు నిత్యం జవాబుదారులుగా నిలువాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆనాడు సిద్దిపేటలో జరిగిన అభివృద్ధి విజయగాథలు రాసిన జర్నలిస్టులు ప్రస్తుతం అభివృద్ధి వెనుక పాటుపై ఆలోచించాలని కోరారు. జర్నలిస్టులకు తాను సమయాల్లో అండగా ఉంటానని తెలిపారు. కరోనా సమయంలో జర్నలిస్టులు చాలా ఇబ్బందులు పడ్డారని చెప్పారు. కరోనా సమయంలో తాను వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా అనేక మంది జర్నలిస్టులను కరోనా నుండి కాపాడినట్లు తెలిపారు. జర్నలిస్టులు తమకు ఎన్ని కష్టాలు ఉన్నా వాటిని దిగమింగుకుని ప్రజా ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేస్తారని చెప్పారు. జర్నలిస్టుల జీవితం బయటకు కనబడినంత సుఖమయం కాదని, వారికి చాలా కష్టాలు ఉంటాయని చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో జర్నలిస్టులకు అన్ని విధాల సహాయం చేసామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సిద్దిపేటకు చాలా రాష్ట్రాల నుంచి ఇక్కడ జరిగిన అభివృద్ధిని చూడడానికి వచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధిలో సిద్ధిపేటను దేశానికి ఆదర్శంగా నిలిపినట్లు చెప్పారు. సిద్దిపేటకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వారు తమకు సిద్దిపేట ప్రగతికి ప్రయోగ శాల మెచ్చుకోవడమే కాక, ఇక్కడి అభివృద్ధి నుంచి పాఠం నేర్చుకున్నామని పేర్కొన్నారని గుర్తు చేశారు. దేశంలోని చాలా మందితో పాటు, విదేశీయులు ఇబ్రహింపూర్ గ్రామాన్ని సందర్శించారని తెలిపారు. మన దేశంలో ఉండే బ్రిటిష్ అంబాసిడర్ సిద్ధిపేటను సందర్శించి చెత్త ద్వారా కంపోస్టు ఎరువు తయారి విధానాన్ని చూశారని తెలిపారు. "ఎంతో మంది సిద్దిపేట భేష్...!! అన్నారు. ఆయిల్ ఫామ్ గురించి తెలియని వారికి అ పంటను పరిచయం చేసి అత్యదికంగా దిగుబడి వచ్చేలా చేశాం. నాడు విజయ గాధల సిద్దిపేటపై జర్నలిస్టులు ఎంతో అద్భుత కథనాలు రాశారు. అలాంటి సిద్ధిపేటలో అభివృద్ధి పనులు ఆగిపోయి వెక్కిరించే విధంగా మారింది" ఆని అవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేటకు మంజూరు అయిన వెటర్నరీ కళాశాలను కొడంగల్ తరలించారు. సిద్దిపేట ప్రజల ఆరోగ్యం కొరకు నిర్మించిన వెయ్యి పడకల ఆసుపత్రి పనులు అర్ధాంతరంగా నిలిపివేశారు. చిన్నకోడూరు నాలుగు లైన్ల రోడ్ మధ్యలో అగిపోయాయి. రెండు సంవత్సరాలలో ఔటర్ రింగ్ రోడ్డులో ఉండే గుంతలను కూడా పూడ్చలేదు. శిల్పా రామం శిలాఫలకానికే పరిమితం అయింది" అని ఆవేదన చెందారు. "అనాడు విజయాలను వార్తలుగా రాశారు. ఇప్పుడు సిద్దిపేట అభివృద్ధి కష్టాలపై కూడా సిద్దిపేట జర్నలిస్టులు బాధ్యతగా ఆలోచించండి"అని కోరారు. సిద్దిపేట అభివృద్ధికి రెండు సంవత్సరాలలో ఒక్క రూపాయి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయలేదని చెప్పారు. కొత్త అభివృద్ధి పని ఒక్కటీ జరగకపోగా పాత వాటిని ఆపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు,జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు కె రంగాచారి నాయకులు కూతురు రాజిరెడ్డి, అరుణ కుమార్, కత్తుల శ్రీనివాస్ రెడ్డి, నాయిని సంజీవరెడ్డి, రంగధాంపల్లి శ్రీనివాస్ గౌడ్, పాండు, బబ్బురి రాజు, కాసర్ల మురళి, పోతరాజు రమేష్, అయిత శ్రీనివాస్, మజ్జూ, రఘు, ఇంద్ర, సాయి, సిద్దిపేట నియోజకవర్గ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పాల్వంచ మండల లంబాడి జె ఏ సి ఆధ్వర్యంలో లండాల ఆత్మ గౌరవ ర్యాలీలో పాల్గొన్న

**-పాల్వంచ జేఏసీ చైర్మన్. దేవీలాల్ నాయక్. వారి మిత్రబృందం**

కొత్తగూడెం ఆర్సి సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల మరియు టౌన్ నుండి పెద్దఎత్తున లంబాడా సోదరులు మహిళలు పాల్గొన్నారు. బంజారా సోదరులు పాల్వంచ సి కాలనీ గేటు నుండి బయలుదేరి అంబేద్కర్ సెంటర్ నందు అంబేద్కర్,విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీని కొత్తగూడెం వరకు కొనసాగించారు ఈసందర్భంగా జె ఏ సి అధ్యక్షులు గుగులోత్ దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ బంజారాలు 1976 లో ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా గాంధీ, ప్రధానమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా జలగం వెంగలరావు, కొనసాగిన సమయం లో ఆర్టికల్ 342 ప్రకారం రాజ్యాంగ బద్ధంగా ఎస్టీ జాబితాలో చేర్చ బడ్డామని తెలిపారు భారతదేశం లో 750 తెగలు ఉన్నాయని వాటిలో బంజారా లంబాడీలు అని తెలిపారు




లంబాడిలా జోకిలి రాకుండా 1/70 చట్టం, పేసా చట్టం, ఎస్టీ చట్టాలను బతికించుకుందామని మనలో మనం కొట్టుకోవడం సరి కాదని తెలిపారు. ఈకార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ ఉపేందర్, కన్వీనర్ కుశ నాయక్, భరత్, భద్రు, పరమేష్, సురేష్, బాబురావు, చందు నాయక్, దేవరాజ్, నందిని, రాము నాయక్, బాలు నాయక్, తులసిరామ్ నాయక్, గిరి, శ్రీను, రమేష్ ఇంకా వందలాది లంబాడా నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలో పాల్గొనాలి

# మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక):-

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలో పాల్గొనాలి అని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణం లో 35 వ సబ్ జూనియర్ బాల బాలికల కబాడి పోటీలు నిర్వహించగా 190 మంది పాల్గొనరూ. అనంతరం క్రీడలు ప్రారంబించారు. పాట్లాడుతూ క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉందని ప్రభుత్వపరంగా మన పట్టణ పరంగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. సెలక్షన్ అయిన క్రీడాకారులు ఈనెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా మున్సిపల్ పట్టణంలో జరుగు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పూల నాగయ్యా,కుమార్,విజయ్, గడసంతల మధుసూదన్, వెంకటరమణ, జోసఫ్, యాదయ్య, శ్రీలత, రమేష్ రెడ్డి ,సురేందర్ ,లింగస్వామి, చంద్రకుమార్ ,సందీప్ ,మనోహర్ ,ప్రతాప్ ,కరుణాకర్ ,రాకేష్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్త కుర్మ మంగమ్మ,శివకుమార్



తుర్కయంజాల్ మున్సిపాలిటీ సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక):-

తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి కి టీపీసీసీ రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివకుమార్,తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కూర్మ మంగమ్మ శివకుమార్ ఆదివారం కర్మన్ గట్ హనుమాన్ టెంపుల్ లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చల్లా నరసింహారెడ్డిని ఉద్దేశించి నిత్యం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే సేవకుడు అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ చల్లా నర్సింహారెడ్డి ఉద్దేశించి కొత్త కుర్మ శివకుమార్ అన్నారు.

## మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ను శాలువాతో సత్కరించిన

**-మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మెరుగు మల్లేశం గౌడ్**



వరంగల్ జిల్లా సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తొర్రూరు పట్టణానికి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆదివారం రోజు తొర్రూరు పట్టణానికి రాగా మర్యాదపూర్వకంగా ఆయనను శాలువతో సన్మానించిన మోకుదెబ్బ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మెరుగు మల్లేశం గౌడ్ తదితరులు. రాగా మర్యాదపూర్వకంగా ఆయనను శాలువతో సన్మానించిన మోకుదెబ్బ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మెరుగు మల్లేశం గౌడ్ తదితరులు.

## కేటీఆర్ కు త్వరలో బుద్ధి చెప్పేది కాయం

**-జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి**

కామారెడ్డి ,సెప్టెంబర్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)



గద్వాలలో కేటీఆర్ మాట్లాడిన గాలి మాటలను ఖండిస్తున్నామని, కేటీఆర్ కు త్వరలో బుద్ధి చెప్పడం ఖాయమని కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి హెచ్చరించారు. కేటీఆర్ ప్రతిపక్షంలో ఉండి ప్రజలకు భరోసా కల్పించవలసిన నీవు, సీఎం పదవినీ అగౌరవపరచి, నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకుండేది లేదని, ప్రజా ప్రభుత్వ అభివృద్ధిని చూడలేక, పిచ్చికుక్కలా మాట్లాడడం సరికాదని, ఇకనుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అవహేళన చేస్తే ఊరుకుండేది లేదని, నీవు కామారెడ్డి జిల్లాలో అడుగుపెట్టి చూడని సవాలు విసిరారు. కాంగ్రెస్ చేనులు నీవు బయటకెళ్తే ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. దొర బలుపుతో మాట్లాడితే, నీకు వాతలు తప్పవని హెచ్చరించారు. ప్రతిపక్షంలో ఉండి సమాజానికి ఇలాంటి సమాచారం ఇవ్వడం దుర్మార్గపు ప్రతిపక్ష నేత కుమారుడు ఉండడం మన దూరదృష్టమని పేర్కొన్నారు.

# సంగారెడ్డి డిగ్రీ మహిళా కళాశాలలో ఈనెల 15, 16వ తేదీలలో స్పాట్ అడ్మిషన్లు

సంగారెడ్డి సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



సంగారెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 15, 16వ తేదీలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ అరుణ బై తెలిపారు ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు నేరుగా కళాశాలకు సంప్రదించాలని అడ్మిషన్ పొందాలని. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# విశ్వకర్మ పురస్కారాలు అందుకున్న మండల విశ్వకర్మలు



చిగురుమామిడి,సెప్టెంబర్14 (తెలంగాణ పత్రిక):

సెప్టెంబర్ 17 నా జరగబోయే విశ్వకర్మ యజ్ఞమహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం హుస్నాబాద్ రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్లో జరిగిన విశ్వకర్మ జాతీయ పురస్కారాల కార్యక్రమంలో చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన శ్రీరామోజు రాజకుమార్ కు కళా రంగంలో, ఇందుర్తి గ్రామానికి చెందిన చెల్పురి శంకరచారి కి పురోహిత రంగంలో, బొమ్మనపల్లి గ్రామానికి చెందిన కనపర్తి బ్రహ్మానందచారికి విశ్వబ్రాహ్మణ సేవా రంగంలో, కొండాపూర్ గ్రామానికి చెందిన వేమునూరి సంపత్ కు నాటక రంగంలో గుర్తింపుగా ముఖ్య అతిథులు గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, పీఠాధిపతులు శ్రీవీరధర్మజ స్వామి,వంగాల శాంతి కృష్ణ ఆచార్య,నిర్వాహకులు పోలోజు రాజ్ కుమార్ గార్ల చేతుల మీదుగా వీరి నలుగురికి విశ్వకర్మ జాతీయ పురస్కారాలను అందజేయడం జరిగింది.పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ పురస్కారానికి ఎంపిక చేసిన విశ్వకర్మ పెద్దలకు,నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ ముస్ముందు కూడా ఆయా రంగాలలో ఇంకా ముందుకు వెళ్తు జాతి అభివృద్ధికై పాటుపడతామన్నారు.

# ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఘనంగా నిర్వహించారు

శివంపేట/తెలంగాణ పత్రిక 14



శివంపేట మండల కేంద్రమైన మహమ్మద్ ప్రవర్తక జన్మదిన సందర్భంగా శివంపేట గూడూరు గ్రామాల్లోని మహమ్మద్ ప్రవర్తక జన్మదిన సందర్భంగా గూడూరు గ్రామంలో ఉన్న దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అదేవిధంగా మండల కేంద్రమైన శివంపేట లో ఉన్న మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో భారీగా పచ్చ జెండాలు. ప్రదర్శిస్తూ మహమ్మద్ ప్రవక్తగా జన్మదినం సందర్భంగా శివంపేట మండల కేంద్రమైన చుట్టుపక్క గ్రామంలో ఉన్న ముస్లిం సోదరులు భారీగా ర్యాలీ నిర్వహించారు.. ఈ పర్వదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఆయా గ్రామాల నుండి వచ్చిన ముస్లిం సోదరులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట మండలంలో హిందూ వాహిని నూతన కమిటీ ఎన్నిక

ఇల్లంతకుంట సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలో యువజన సంఘాల అధ్యక్షుడు ఉప్పల అమరేందర్, అన్ని యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో హిందూ వాహిని నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన నాగసముద్రాల బాలకృష్ణ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వారితో పాటు గౌరవాధ్యక్షులుగా మామిడి సంజీవ్, కూనబోయిన బాలరాజు, కోహెడ భాస్కర్, కొండ్ల వెంకట్ రెడ్డి ఎన్నుకోబడ్డారు. కమిటీ సభ్యులుగా అన్ని యువజన సంఘాల సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంలో కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ గారు మాట్లాడుతూ, గత 28 సంవత్సరాలుగా ఐక్యతతో అందరి ఏకాభిప్రాయంతో ఎన్నికలకు సహకరిస్తున్న గ్రామంలో అన్ని యువజన సంఘాల సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా గ్రామస్థులు, యువజన సంఘాల సహాయ సహకారాలతో రాబోయే దేవి నవరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘాల కమిటీ సభ్యులతో పాటు, అన్ని యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రక్తదానమే ప్రాణదానం

-డిప్యూటీ డిఎం హెచ్ వో
-డా నీలారపు శ్రీనివాస్
-రక్త దాతలకు ఐఎంఏ జగిత్యాల తరపున ప్రశంసా పత్రాలు

మల్యాల మండలం(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 14



రక్తదానం ద్వారా మనం మరొకరి ప్రాణాన్ని కాపాడిన వారిమి అవుతామని, రక్త దానం చేయడం ప్రాణదానంతో సమానమని డిప్యూటీ డిఎం హెచ్ వో డాక్టర్ నీలారపు శ్రీనివాస్ పేర్కొన్నారు. మల్యాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో, ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. సమాజంలో రక్తదానం చేయాలనే అవగాహన రావాలని, దాని కొరకు ఐఎంఏ ద్వారా ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని డిప్యూటీ డిఎం హెచ్ వో డాక్టర్ నీలారపు శ్రీనివాస్ కోరారు. సీజనల్ వ్యాధుల సందర్భంగా వచ్చే జ్వరాలలో చాలామందికి రక్త కణాలు ఎక్కించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆ సందర్భంలో జిల్లాలో కొరత లేకుండా ఉండాలంటే రక్తదానం పట్ల మరింత అవగాహన పెంపొందాలని డిప్యూటీ డిఎం హెచ్ వో డాక్టర్ నీలారపు శ్రీనివాస్ కోరారు. వైద్యుని అందుబాటు ఎంత ముఖ్యమో అవసరమైన సమయంలో రక్తం లభ్యత కూడా అంతే ముఖ్యమని, ప్రజలకు అందుబాటులో రక్తదాతలు ఉన్నట్లయితే వారు ప్రాణదాతలుగా మారుతారని ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పేర్కొన్నారు.ప్రతి మనిషి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా తన ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచుకోవచ్చని ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రతినెల ఒక రక్తదాన శిబిరాన్ని నిర్వహించడానికి కంకణ బద్దులై ఉన్నట్లు ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.ఈ రక్తదాన శిబిరంలో మల్యాల, పరిసర గ్రామాలకు చెందినటువంటి 27 మంది యువత ఉత్సాహంగా పాల్గొని రక్తాన్ని దానం చేయడం జరిగింది. వారందరికీ ఐఎంఏ జగిత్యాల తరపున ప్రశంసా పత్రాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, ఐఎంఏ వైద్యులు డాక్టర్ వడ్లూరి శ్రావణ్ కుమార్, డాక్టర్ అగంతపు నరేష్, డాక్టర్ ఇనుగుర్తి రాజశేఖర్ , బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల ఈపీఎఫ్ పెన్షన్ పదివేల కు పెంచాలని డిమాండ్

-నూతన బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సత్యం

కామారెడ్డి సెప్టెంబర్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



బీడీ కార్మికులకు బీడీలు చేసి పదవి విరమణ పొందిన తర్వాత ఇచ్చే ఈపీఎఫ్ పెన్షన్ నెలకు పదివేలకు కేంద్ర ప్రభుత్వం పెంచాలని తెలంగాణ నూతన బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ సత్యం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు బీడీ కార్మికులు తమ జీవితమంతా బీడీలు చేరుతూ విద్యాప్రదశలో కుటుంబ పోషణకు సరిపోని పెన్షన్తో 800 పెన్షన్తో తాము బతకలేక పోతున్నాను యూనియన్ల ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజధాని ఢిల్లీలో సైతం ఆందోళన ధర్నాలు ఉద్యమాలు చేపట్టిన ఫలితంగా ఈపీఎఫ్ పెన్షన్ను పెంచాలని కమిటీ నిర్ణయం తీసుకోవడం హర్షినియమైనప్పటికీ పెన్షన్ ఇప్పటివరకు పెన్షన్ పెంచే విషయంలో సాగదీయడం తప్ప జరిగింది ఏమి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కార్మికుల బహుశా వెంటనే నెలకు పదివేల టెన్షన్ పెంచి వారిని విద్యాప్రదర్శనలో వారిని కాపాడాలని ఆయన కోరుతున్నాడు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజేందర్ అసేన్ నర్సింలు బాల మనీ లో పాల్గొన్నారు.

# వేలేరు మండలం స్టే?ఘనపూర్ నియోజక వర్గం..కమీషన్ల రాజయ్య ఖబర్దార్







-నాలుక కోస్తాం, కడియం శ్రీహరి మీద తప్పుడు వాఖ్యలు చేస్తే సద్దాం హుస్సేన్

తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్ 14

వేలేరు మండలంలో,రాజయ్య దిష్టి బొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు ఈ రోజు అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టి,రాజయ్య దిష్టిబొమ్మ దహనం చేశారు అనంతరం వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సద్దాం హుస్సేన్,మాట్లాడుతూ తాటికొండ రాజయ్య కడియం శ్రీహరి మీద ఇష్టం వచ్చిన వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు కడియం శ్రీహరి న నాభూతో నా భవిష్యత్ అనే విధంగా స్టే? ఘనపూర్ నియోజక వర్గంలో అభివృద్ధి చేస్తున్నారని ప్రతి సారి రాజయ్యకు కడియం శ్రీహరి ని తలుచుకోనిది నిద్ర పట్టడం లేదు ఢిల్లీ రోడ్ల వెంబడి వెళ్లి కాంగ్రెస్ పార్టీలో చేరుతాను అని కాంగ్రెస్ నాయకుల ఇండ్ల చుట్టూ తిరిగింది నువ్వు కాదా రాజయ్య అని ప్రశ్నించారు నువ్వు నిజంగా నికార్సైన నాయకుడివి అయితే నీకు సిగ్గు శరం ఉంటే నువ్వు మగాడివి అయితే నీకు BRS బీఫార్మ్ ఎందుకు ఇవ్వలేదు అని కెసిఆర్ ను ప్రశ్నించు, డిప్యూటీ సిఎం పదవి ఎందుకు తీసేసారో అడగు, వైద్య శాఖ మంత్రి పదవి ఎందుకు తీసేసారో అడగాలి అని ప్రశ్నించు నీ నీచమైన చరిత్ర గురించి నియోజక వర్గంలోని ప్రతి గడపకు తెలుసు ఇకనైనాఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడితే మంచిది కాదు,ఎద్దేవా చేసారు అని అన్నారు కార్యక్రమంలో వేలేరు గ్రామ శాఖ అధ్యక్షుడు కారం శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగుల రణధీర్ రెడ్డి, ఏసీ మండల అధ్యక్షుడు జోడుముంతల సంపత్, గొల్ల కృష్ణం పల్లి గ్రామశాఖ అధ్యక్షులు కన్నెబోయిన సంపత్, చింతల తండా గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్, కమ్మరిపేట గ్రామ శాఖ అధ్యక్షులు జరుపుల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం మాలిక్, పిండి భిక్షపతి, బైరి శ్రీనివాస్, ఇంద్ర రెడ్డి, కేదారి, జోడుముంతల రమేష్, అత్తేన గట్టయ్య, బైరి కుమార్, రమేష్, పోతార బోయిన వెంకన్న, శ్రీనివాస్ గజ్జెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర యువజన అధ్యక్షులను కలిసిన జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు

డోర్నకల్ సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మా అందరి యువజన రథ సారథి జక్కిడి శివ చరణ్ రెడ్డి వారి నివాసంలో మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విజయ్ నాయక్, నర్సింహులపేట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఓరుగంటి శ్రీకాంత్ రజక మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.శివ చరణ్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు పని చెయ్యాలని పిలుపునివ్వడం జరిగింది స్థానిక సంస్థల ఎన్నికలలో యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది కష్ట పడ్డవాళ్ళకే పదవులు అని చెప్పారు. రానున్న స్థానిక ఎలక్షన్లో మండల స్థాయి మరియు జిల్లాస్థాయి కమిటీలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ పథకాలు ప్రజలో తీసుకెళ్లాలా యువజన కాంగ్రెస్ నాయకులు కష్టపడి పని చేయాలని చర్చించడం జరిగింది. అదేవిధంగా మన ప్రియతమ నేత భావి భారత పౌరుడు రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు చోరీ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు వారి వారి బూత్ లెవెల్లో ఓటర్ లిస్టును పరిశీలించి చూడాలని ఓటు చోరీ జరగకుండా చూడాలని భావించారు. రానున్న స్థానిక ఎలక్షన్లో యువజన కాంగ్రెస్ నాయకులకు 20% స్థానిక సంస్థ ఎలక్షన్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తామని వారు చెప్పడం జరిగింది. ఈ విషయం పై చర్చించుకున్న యువజన నాయకులు మహబూబాబాద్ జిల్లా యువజనకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విజయ్ నాయక్ ,నర్సింహులపేట మండల ఉపాధ్యక్షులు ఓరుగంటిశ్రీకాంత, రజక ,వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మృతి చెందిన రైతులకు ఎక్స్గ్రేషియా చెల్లించాలి

-గూడూరు మండల భారత రాష్ట్ర సమితి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబరు 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల పరిధిలోని అపరాజ్ పల్లి క్రాస్ రోడ్ నేషనల్ హైవే 365 రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రైతు బానోతు లాలియా, తీవ్రంగా గాయపడ్డ ధరావత్ వీరన్న. ఈరోజు ఉదయాన్నే బొద్దుగొండ రైతువేదికలో యూరియా టోకెన్ల కోసం వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. ఈ దుర్ఘటనకు కారణం రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయకులు స్పందించి, వారి కుటుంబాలకు ఎక్స్గ్రేషియా మరణించిన వారికి 20 లక్షలు. ట్రీట్మెంట్ పొందుతున్న రైతుకు స్థానిక ఎమ్మెల్యే ఎంపీ సొంత ఖర్చులతో పూర్తిగా వైద్యం చేయించాలని, రైతుల కుటుంబాలకు న్యాయం చేయాలని గూడూరు మండల భారత రాష్ట్ర సమితి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్ లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అరే వీరన్న, మండల సీనియర్ నాయకులు వాంకుడోతు కటార్ సింగ్, బానోత్ రమేష్ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి రహీం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ ఎల్లయ్య, మండల కుమార్,చీదురు హరీష్, మాలోతు రాజారాం, భానోత్ విజయకుమార్, దోమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీసీల 42% రిజర్వేషన్స్ సాధన కె ఆమరణ నిరహారా దీక్ష

**-నారాయణ వరపు శ్రీనివాస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం నగరంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 26న తెలంగాణ రైతంగా సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని బీసీల కోసం ఆమరణ నిరహార దీక్ష చేస్తున్నట్లు శ్రీనివాస్ ప్రకటించారు . బీసీల కోసం ఏ త్యాగానికైనా సిద్ధం అని ఇక పోరాటం చేయకపోతే బిసీల తలరాతలు మారవని అటో, ఇటో తేల్చుకోవాల్సిన సమయం అసన్నమైంది అని అన్నారు . భవిష్యత్ తరాల కోసం ఈ పోరాటంలో అన్ని కుల సంఘాలు , రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కలిసి రావాలని పిలుపునిచ్చారు . రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా బీసీల కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని ఇక వెనకడుగు వేయబమని శ్రీనివాస్ తీసుకుని నిర్ణయం చాలా గొప్పదని శ్రీనివాస్ కి మద్దతుగా రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి సంఘం నాయకుల్ని సమీకరిస్తానని అన్నారు . జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు మాట్లాడుతూ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ సాధించడం ద్వారా భవిష్యత్ తరాలకు న్యాయం జరుగుతుందని అందుకోసం శ్రీనివాస్ తీసుకున్న నిర్ణయం ఖమ్మం జిల్లాలో ఒక పెను విప్లవానికి దారి తీయాలని ఈ పోరాటంలో నిత్యం తన వెంటే ఉంటామని అన్నారు . జిల్లా ఉపాధ్యక్షులు తేలూరి రమేష్ మాట్లాడుతూ ఈ ఉద్యమంలో ఈ పోరాటంలో విద్యార్థులు యువత పెద్ద ఎత్తున కదిలి రావాలి అన్నారు . ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ మాట్లాడుతూ పెద్ద ఎత్తున బీసీలను సమీకరించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శివ నాగేశ్వరరావు , ఖమ్మం పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు గాజుల శ్రీదేవి , కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మూడేపల్లి వెంకటాచారి , అమృతం మల్లికార్జున , కూరపాటి సతీష్ , బొల్లికొండ వెంకన్న , గడ్డంభాను కృష్ణమూర్తి , కమర్థపు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు .

## స్ఫూర్తి కుటుంబం తెలంగాణా ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఖమ్మంలో 'ఇన్నోవేట్ ది ఇన్నర్ సెల్ఫ్' ఆధ్యాత్మిక సభాకార్యక్రమం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





"మానవతా రక్షతి రక్షితా:" నినాదంతో, మానవతా సమాజ స్థాపనే లక్ష్యంగా ఆధ్యాత్మిక విశ్వ గురువు శ్రీ గురు విశ్వస్ఫూర్తి ఆశీస్సులతో, వారి భక్తులు "స్ఫూర్తి కుటుంబం - తెలంగాణ" ట్రస్ట్ ఏర్పాటు చేసి, పలు సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలోనే ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఖమ్మం పట్టణంలోని శ్రీ నగర్ కాలనీలోని ఎస్. ఆర్. కన్వెన్షన్ ఫంక్షన్ హాలులో, ' ఇన్నోవేట్ ది ఇన్నర్ సెల్ఫ్' పేరుతో సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధిదిగా గవర్నమెంట్ ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాస్ హాజరయ్యారు. సభనుద్దేషించి వారు మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులనీ, మానవతా విలువలు, మంచి అలవాట్లు బాల్యంలోనే చొప్పించాలని తెలియజేసారు. స్ఫూర్తి కుటుంబం-ట్రస్ట్ ద్వారా మానవత్వాన్ని ప్రచారించడం హర్షించదగ్గర విషయమని కొనియాడారు. శ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు సుమారు నాలుగు పదుల గ్రంథాలు రచించారు. మనిషి, మానవ సమాజానికి సంబంధించి అన్ని విషయాలు, అలాగే ఆధ్యాత్మిక సంబందిత విషయాలు, సాధన విధానాలు ఎన్నో పొందుపరచారు. వారందించిన ఆ జ్ఞానభండాగారాన్ని, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సభా కార్యక్రమాల ద్వారా మానవజాతికి అందిస్తున్నారని శ్రీ తంబూరి దయాకర్ రెడ్డి తెలియజేసారు. మనిషి, మనసు, జీవితం, కుటుంబం, సమాజం, నేటి బాలల పట్ల కుటుంబ సమాజ బాధ్యత, ప్రాక్టికల్ ఫిలాసఫీ, రిలీజియస్ హ్యూమానిటీ అనే అంశాలపై సభికులు ఉపన్యసించారు. మానవత్వం ఆచరణలో తీసుకురావాలని, ప్రతి మనిషి సాటి మనిషిని, మనిషిగ గుర్తుంచి, గౌరవించడం మానవత్వం అని, దాన్ని ఆచరణలో నిరూపించు కోవాలని, మానవత్వ సమాజ స్థాపన అనే మహా యజ్ఞం కొరకు అందరూ భాగస్వామ్యం కావాలని ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆళ్ళ రాజేష్ పిలుపునిచ్చారు. మనిషిలో పశుత్వం, క్రూరత్వంతో పెరిగి, మానవజాతి మనుగడకే ప్రమాదం పొంచి వున్న నేటి సమాజంలో, మనిషిలో మానవత్వం పెంపొందించాలనీ, సమాజంలో ఆత్మీయత స్థాపన జరగాలనేది శ్రీ గురు విశ్వస్ఫూర్తి ఆశయమని, డిప్యూటీ సివిల్ సర్జన్ డా. రామారావు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు కె. రాధాకృష్ణ, వి. విక్రమ్, ఎన్. సురేష్, జె. రవింద్రబాబు, రిటైర్డ్ స్కిన్ స్పెషలిస్ట్ డా. విమల, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ గోపాల్, జె. వెంకటేశ్వరరావు, జోనల్ ఇంచార్జి శ్రీ ఎన్. రవికుమార్ తదితరులు విచ్చేసి సభలో పాల్గొన్నారు.

# దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తాం

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్డాస్ మల్లేష్ గౌడ్.**

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 14



ఈనెల 17న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా అన్ని మండలాలలో సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షులు వాల్డాస్ రాధా మల్లేష్ గౌడ్ అన్నారు. ఆదివారం శివ్వంపేట మండలంలో సేవా పక్షం మండల స్థాయి కార్యాశాల కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు పెద్దపులి రవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు వాల్డాస్ రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు 15 రోజులు సేవా కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు, అమ్మ పేరుతో మొక్కలు నాటడం, కుల వృత్తుల వారిని, రిటైర్డ్ అధికారులను సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో రోగులకు, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పండ్ల పంపిణీ చేసే కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు ఆయన సూచించారు. అనంతరం బీజేపీ శివ్వంపేట మండల కమిటీని ఎన్నుకొని,పదవులు పొందిన నాయకులకు నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల ఇంచార్జి కవిత రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు, బీజేపీ జిల్లా కార్యదర్శులు అశోక్ సాదుల,ఎరుకలి భిక్షపతి,బాదే బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శిలు వినోద్ కుమార్, సుధాకర్, మండల ఉపాధ్యక్షులు శేఖర్, షాదుల్లా, సంజీవులు , కుమార్ గౌడ్, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, మండల్ కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్, యువ మోర్చా మండల అధ్యక్షుడు భాస్కర్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్, జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్, నర్సారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రత్నాకర్, యువ మోర్చా నాయకులు నాగరాజు, బూత్ అధ్యక్షులు శివ శంకర్, గణేశ్, నాగరాజు, రాంసింగ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు అమ్ముకున్న ఘనత బిఆర్ఎస్ పార్టీదే

**- నిరుద్యోగులపై హరీష్ రావు మొసలికన్నీరు**
**- నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే**
**- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక):



బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి టీఎస్ పిఎస్సీలో ఉద్యోగాలు అమ్ముకున్నారని, అంతే కాకుండా ప్రశ్న పత్రాలను లీకు చేసి కోట్లు సంపాదించారని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ... నిన్నటి జాబ్ మేళాలో హరీష్ రావు మాట్లాడుతూ టీ ఎస్ పి ఎస్ సీ లో ఉద్యోగులు మంత్రులు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. హరీష్ రావు ఆరోపిస్తున్న వాక్యాలను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హరీష్ రావు ప్రభుత్వంపై కానీ మంత్రులపై కానీ...నిరాదరణమైన వాక్యాలు కానీ, అనుచిత వాక్యాలు కానీ చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులుగా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ0 లో ఉద్యోగ నోటిఫికేషన్ వేసి, మళ్ళీ బీఆర్ఎస్ నాయకులే కోర్టులకు వెళ్లిన చరిత్ర మీదని దుయ్యబట్టారు. 10 సంవత్సరాలు నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగుల వయోపరిమితి దాటిపోయి అనేక మంది జీవనం దుర్లభం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది వయసు దాటినవారు ఆశతో ఎదురు చూసి ఉద్యోగ ప్రకటనలు రాక వారికీ నిరాశే మిగిలిందన్నారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వేళాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేనితనంతో కోర్టులకు వెళుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటంలాడుకుంటున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులూ ఎలాగో గత పది సంవత్సరాల తెలంగాణను దోచుకున్నారని, కేవలం రాజకీయ లబ్ది కోసమే హరీష్ రావు నిరుద్యోగులపై మొసలి కన్నీరు కారుస్తూ రాజకీయ డ్రామాలాడుతున్నరని మండిపడ్డారు. గతంలో సిద్దిపేటలో ఉద్యోగ నియామకాల్లో నిరుద్యోగులకు ప్రభుత్వం ద్వారా ఉచిత కోచింగ్ ఇప్పిస్తూ ,వారికీ ఉచిత భోజనన్నీ హరీష్ రావె తన స్వంత డబ్బులతో కలిపిస్తున్నట్లు బిల్డప్ లిస్తూ,పేపర్లలో టీవీలలో ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. ఎన్నికల్లో నిరుద్యోగుల ఓట్లకోసం డ్రామాలాడారని, కానీ ఆ ఉచిత భోజనాన్ని ప్రభుత్వం ద్వారా పెట్టారన్నారు.శకేవలం హరీష్ రావు స్వంత డబ్బాకొట్టుకోవడం తప్ప నిరుద్యోగులకు చేసిందేమిలేదన్నారు. హరీష్ రావు చేసిన కోట్ల రూపాయల అవినీతిపై ఇప్పటికే ప్రభుత్వం విచారణ జరిగిందని,త్వరలో జైలుకు వెళ్లడం కాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులూ ఎఫ్ ఎస్ సీ ఎస్ డైరెక్టర్ రెడ్డి మహేందర్ రెడ్డి , నాయకులు కల్లూరి నర్సింలు , మీసం రాజు , బర్ల స్వామి , కొరిమి రాజు, కోడెల నాగరాజు , కిసాన్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల బీజేవైఎం నాయకులు



వాంకిడి, సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక):-

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుని గా ఎన్నికైన సందర్భంగా కుందు గణేష్ ను భారతీయ జనతా విమోచన రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ బీజేవైఎం ఆధ్వర్యం లో వాంకిడి మండల బీజేపీ నాయకులు తన నివాసం లో ఆయనను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎలగతి సుచిత్ మాట్లాడుతూ... కుందు గణేష్ విద్యార్థి సంఘం నాయకుని నుంచి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉందని, బిజేపి పార్టీ బీసీలకు ప్రాధాన్యతా ఇవ్వడం రాష్ట్రానికి శుభ సూచకం అని త్వరలో తెలంగాణ రాష్ట్రం లో జరిగే స్థానిక ఎన్నికల్లో బీసీ కులాల వారికి బీజేపీ ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని, స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ రాష్ట్రం లో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుందని సూచిత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వికాస్, ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి దుర్గం అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## అబాగ్యుల ను ఆదుకుంటు అండగా నిలుస్తున్న ప్రభుత్వం

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర**

మోతె , సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక



రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో అబాగ్యులను ఆదుకుంటూ అండగా నిలుస్తున్న ప్రభుత్వం సామాన్య ప్రజల కొరకు ప్రజా పాలన కొనసాగించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు ఆదివారం కోదాడ క్యాంప్ కార్యాలయం లో సి యం ఆర్ యఫ్ చెక్కుల పంపిణి చేసిన అనంతరం అయన మాట్లాడుతూ మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 54 మందికి సుమారు 16 లక్షల 2 వేల 5వందల రూపాయల చెక్కులు పంపిణి చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమం లొ మాజీ జడ్పి టి సి పందిళ్ళ పల్లి పుల్లారావు రాష్ట్ర కిసాన్ సెల్ కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ పులి ఈదయ్య మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలుగు వీరన్న మండల నాయకులు గుండ్ల లక్ష్మారెడ్డి మామిడి వెంకటేశ్వర్లు గడ్డం రామ్ రెడ్డి లింగయ్య లకముడు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతోనే పురుగుల మందు తాగిన రైతు

**-యూరియా కోసం కాదు, కుటుంబ కలహాల వల్లే మా నాన్న పురుగుల మందు తాగాడు**
**-కావాలని కొంతమంది మా నాన్నతో అలా చెప్పించారు**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం లో నిన్న యూరియా దొరకలేదని మండల కేంద్రానికి చెందిన మల్లెల నరసయ్య పురుగుల మందు తాగి, ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని జరుగుతున్న ప్రచారంపై వారి కూతురు స్పందిస్తూ... "మా ఇంట్లో కుటుంబ కలహాల వల్లే మా నాన్న పురుగుల మందు తాగడని, దీన్ని రాజకీయ కోణంలో చూస్తూ కొంత మంది యూరియా దొరక లేదని పురుగుల మందు తీసుకున్నానని మా నాన్న తో చెప్పించారని" ఆమె తెలిపారు.ద

## నియోజకవర్గంహోత్మా బోమగొండేశ్వర్ గణేష్ యూత్ సభ్యులు మహాత్మా బోమగొండేశ్వర్ మినీ ఫంక్షన్ హాల్ కు లక్ష రూపాయలు

సంగారెడ్డి సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



జహీరాబాద్ నియోజకవర్గంహోత్మా బోమగొండేశ్వర్ గణేష్ యూత్ సభ్యులు మహాత్మా బోమగొండేశ్వర్ మినీ ఫంక్షన్ హాల్ కు లక్ష రూపాయలు విరాళాలు ఇస్తున్న మహాత్మా బోమగొండేశ్వర్ గణేష్ యూత్ సభ్యులు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ మాజీ ఎంపిటిసిలు శివానంద శ్రీపతి జగన్నాథ్ మహాత్మా బోమగొండేశ్వర్ ఆలయ కమిటీ అధ్యక్షులు బండప్ప సభ్యులు మారుతీ మానిక్ మహాత్మా బోమగొండేశ్వర్ గణేష్ యూత్ సభ్యులు శ్రీకాంత్ మహేష్ పవన్ నగేష్ సునీల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# అనసూయమ్మ దశదిన కర్మలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు

-శీలం సైదులు యాదవ్



మోతె , సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

ఆదివారం మండల పరిధిలోని రాఘవ పురం ఎక్స్ రోడ్ లో సీనియర్ న్యాయవాది పొదిల ప్రదీప్ కుమార్ తల్లి స్వర్గీయ అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి సామ ప్రభాకర్ రెడ్డి గంగులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ ఇంటర్నేషనల్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన మహిపాల్ నాయక్





తెలంగాణ పత్రిక

చారకొండ మండలంలోని తుర్కలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న హెచ్ఎం మైపాల్ నాయక్ లయన్స్ ఇంటర్నేషనల్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీలోని అన్నపూర్ణ గార్డెన్ లో ఆదివారం ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికైన ఉపాధ్యాయులకు లయన్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ పురస్కారాలు అందజేశారు. హెచ్ఎం మహిపాల్ నాయక్ మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో అత్యుత్తమ సేవలు అందించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతో లయన్స్ ఇంటర్నేషనల్ వారు హెచ్ఎం మైపాల్ నాయకులు గుర్తించి ప్లాన్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ మహేందర్ రెడ్డి ఆయనకు శాలువాతో సన్మానించి ప్రశంస పత్రంతో పాటు మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు హెచ్ఎం మహిపాల్ నాయక్ ను అభినందించారు.

# నందకుమార్ యాదవ్ నివాసానికి విచ్చేసిన బండారు దత్తాత్రేయ



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 14, (తెలంగాణ పత్రిక)

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ నందకుమాకుమార్ యాదవ్, సతీమణి శ్రీమతి అనురాధ, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసుకున్న కేంద్ర మాజీ మంత్రివర్యులు, హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శేరిలింగంపల్లి గ్రామం రేయిన్ ట్రీ అబాడ్ లోని నందకుమార్ యాదవ్, ఇంటికి వచ్చి వారిని పరామర్శించారు. వారి సతీమణి అనురాధ, త్వరగా కోలువాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, నాయకులు రాఘవేందర్ రావు, శాంతిభూషణ్ రెడ్డి, విజయలక్ష్మి, రమణీయమ్మ, రాధ మూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు..

# సీనియర్ పాత్రికేయులు శ్రీనివాసులుకు టియుడబ్ల్యూజె(ఐజెయు) ఘనంగా సన్మానం

-టియుడబ్ల్యూజె(ఐజెయు)కు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన శ్రీనివాసులు
-నాలుగు దశాబ్దాలుగా పత్రికాయ రంగంలో ఉంటూ నేడు యువ పత్రికేయులకు ఆదర్శం నమస్తే శీనన్న

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 14



పెబ్బేరు ఉమ్మడి మండలాలలో 37 సం.రాలుగా పాత్రికేయ వృత్తిలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్న ఎన్. శ్రీనివాసులు, 1988 సంవత్సరంలో తన పాత్రికేయూనిగా ప్రారంభం అయిన తన ప్రయాణం నేటితో 37 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో నేడు ఉదయించే సూర్యుడిలా ఉదయం పేపర్'లో కలమే ఆయుధంగా ప్రయాణం మొదలు పెట్టి. ఆంధ్రప్రభలో ప్రబోధించే పాత్రికేయుడిగా కాంతిని వెలిగించి. వాస్తవాలను వ్రాసే వార్త శీనన్నగా విరాజిల్లి. రాష్ట్ర ఆత్మగౌరవ పత్రికలో అందరిని ఆప్యాయంగా పలకరించే నమస్తే శీనన్నగా నడుస్తూ. శ్వాస ఉన్నంతవరకు కలం వదిలిపెట్టని విక్రమార్కుడిలా. నాడు వార్తాశీనన్నగా నేడు నమస్తేశీనన్నగా. యువ జర్నలిస్టులకు మార్గదర్శకంగా ఉంటూ, అందరి మనోభావాలను గౌరవిస్తూ. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా. పెబ్బేరుకు ప్రెస్ క్లబ్'కు వెన్నంటూ ఉంటూ పాత్రికేయ విలువలను కాపాడుతూ సలహాలు సూచనలు ఇస్తూ కలంతో ప్రజలు గళం విప్పేలా కథనాలు ఎన్నో రాస్తూ పాత్రికేయ వృత్తికే జీవితం అంకితం చేసిన 37 సంవత్సరాల సీనియర్ పాత్రికేయులు వార్తా-శీనన్నకు టియుడబ్ల్యూజె (ఐజెయు) కు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా పెబ్బేర్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఏర్పాటు చేసిన సన్మాన సభకు టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి జి.మధు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైనందున నారాయణదాస్. శ్రీనివాసులుకు జిల్లా అధ్యక్షులు మాధవరావు, ప్రధాన కార్యదర్శి రాజు, సీనియర్ పాత్రికేయులు బాలస్వామి, ప్రశాంత్, జిల్లా కోశాధికారి మన్యం, నియోజకవర్గ అధ్యక్షులు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి పి.బాలారాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి.బాలవర్ధన్, ప్రధాన కార్యదర్శి పరశురాం, ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా మెమొంట్'తో సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎనికైనా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఇచ్చిన పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని, జర్నలిస్టుల సమస్యలకు ముందుండి పోరాడుతానని, దేశంలోనే పెద్ద యూనియన్'లో(టియుడబ్ల్యూజె-ఐజెయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక చేసిన రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్, శ్రీరంగాపూర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా బీసీ రాజ్యాధికార సభ కోసం సమావేశం

- ప్రభుత్వానికి కులగణన చేయాల్సిందిగా డిమాండ్.
- గ్రామాన గడపగడపన బీసీ బావాజాలాన్ని తీసుకువెళ్లాలి.

హుజురాబాద్ సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక)



బీసీల బావాజాలాన్ని గ్రామ గ్రామాన గడపగడపకు తీసుకువెళ్తామన్నారు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు , సబ్బని వెంకట్ నేడు కరీంనగర్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ రాజ్యాధికార సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు, విశిష్ట అతిధి గా సబ్బని వెంకట్ హాజరై..బీసీ లను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కరీంనగర్ జిల్లాలో నేడు బీసీ రాజ్యాధికార సభ కోసం సమావేశం ఏర్పాటు చేశామని.. దీని ముఖ్యదేశం గత 75 సంవత్సరాలుగా బీసీలు ఎంతో నష్టపోతున్నారని ఇకనైనా మేల్కొని బీసీలు నష్టపోకుండా వారి హక్కులను సాధించే దిశగా పోరాటం చేయాలని.. వారు ఆత్మన్యూనత భావాన్ని వదిలి చైతన్యంతో పోరాడావలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఇప్పటికే బీసీలలో చైతన్యం నింపడం కోసం కోసం వివిధ పుస్తకాలు ఆర్టికల్స్ ను రాసినట్టు గుర్తు చేశారు. అదేవిధంగా గ్రామ గ్రామాన గడపగడపన బీసీ బావాజాలాన్ని తీసుకువెళ్లినట్టు తెలిపారు. గతంలో హైదరాబాదులో తాజ్ కృష్ణ హోటల్లో బీసీలందరూ కలిసి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని.. ప్రభుత్వానికి కులగణన చేయాల్సిందిగా డిమాండ్ చేయడంతో ప్రభుత్వం దిగివచ్చినదని .. అదేవిధంగా బీసీలకు 42% రిజర్వేషన్లను సాధించుకునేందుకు పోరాటం చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్లో పొందుపరచాలని వారి డిమాండ్ చేశారు. సబ్బని వెంకట్ మాట్లాడుతూ ఒక వ్యక్తికి పార్టీ అధ్యక్ష పదవి , లేదా ముఖ్యమంత్రి పదవి వస్తే బీసీలందరికీ న్యాయం జరగదని , మారుమూల పల్లె లో ఒక బీసీ నాయకుడికి కూడా పదవులు లభిస్తేనే న్యాయం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా 42% రిజర్వేషన్ అంశం రాజ్యాంగంలో 9 వ షెడ్యూలులో చేరిస్తేనే పార్టీలను , ప్రభుత్వాన్ని నమ్మగలం అని వెంకట్ గుర్తు చేసారు. కేటీర్ తన వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఒక బీసీ కి ఇచ్చి బీసీ సభలు పెడితే బాగుంటుందని చురకలు అంటించారు, ఈ కార్యక్రమంలో .. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, సబ్బని వెంకట్ తో పాటు.. బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఉరుమల్ల విశ్వం, ఎమ్మెల్సీ కంటెస్టెడ్ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, కరీంనగర్ జిల్లా బిసిఐఎఫ్ నాయకులు ఇప్పనపెల్లి సాంబాన్ మాజీ జెడ్పీటిసీ చొప్పదండి తో పాటు 1000 మంది బిసి మేధావులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన పత్తి రైతులు

తెలంగాణ పత్రిక, జిల్లా ఆర్సి తుడుం జితేందర్, సెప్టెంబర్ 14:



పత్తి రైతుల ఆశల్ని అకాల వర్షాలు కాయ దశలో తుంచేశాయి. అప్పులు చేసి భారీగా పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంట నీటి పాలవడంతో రైతులు లబో దిబో మంటున్నారు. మంచిర్యాల జిల్లా టిఏజీఎస్ నాయకుడు ఎస్కే అబ్దుల్లా మాట్లాడుతూ.... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 7.30 లక్షల ఎకరాల్లో పత్తి సాగవగా అకాల వర్షాలకు 3 లక్షలకు పైగా ఎకరాల్లో పంట దెబ్బతింది. పూత, పిందె, కాయలు నేలరాలడంతో పాటు, పంట చేలు కర్రే బారిపోయాయి. దీంతో రైతులకు సుమారు రూ. 500 కోట్ల మేర నష్టం వాటిల్లింది. ఉమ్మడి జిల్లాలో రైతులు మొక్కజొన్న పంటను వదిలేసి, పత్తి సాగుకు మళ్లారు. దీంతో పత్తి సాగు విస్తీర్ణం గతానికి భిన్నంగా సుమారు 7.30 లక్షల ఎకరాలకు చేరింది. ఉమ్మడి జిల్లాలో జూన్ మొదటి రెండు వారాల్లోనే సాగు పూర్తయింది. ఆగస్టులో పూతవస్తున్న దశలో కురిసిన రెండు అధిక వర్షాలకు సగం మేర పూత నేలరాలింది. అయితే పత్తి ఎదిగే దశలో ఉండటంతో రైతులు మరింత ఎరువులు, మందుల పిచికారి చేశారు. సెప్టెంబరులో పూత, పిందెలు, కాయలతో పత్తిచేలు చేతికి అంది వస్తున్న దశలో వరుస భారీ వర్షాలతో పూత, పిందె నేలరాలి పోయింది. పత్తి చేలల్లో నీరు నిల్వ ఉండిపోవడం, కొన్ని చోట్ల జాలు పట్టడంతో పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. మొక్కల కాండాలు నల్లబారడంతో పాటు, ఆకులన్నీ ఎర్రగా మారి రాలిపోయాయి. ఈ తరుణంలో తమకు పంట నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తెలంగాణలోనే ప్రత్యేకంగా విత్తన పత్తి సాగయ్యే జిల్లాలో సెప్టెంబరులో కురిసిన అకాల వర్షాలకు రైతులు భారీగా నష్టపోతున్నారు. జిల్లాలో సుమారు 40 వేల ఎకరాల్లో సీడ్ పత్తి సాగైంది. ఆగస్టులో కురిసిన వర్షాలకు 30 శాతం పంట దెబ్బతింది. సెప్టెంబరులోనే మళ్లీ వరుస వానలతో కాయల దశకు వచ్చిన పంట దెబ్బతింది. దీంతో 60 శాతం మేర పంట నేలపాలైందని రైతులు వాపోతున్నారు.

# కాచికల్ క్రాస్ నుండి మేచరాజు పల్లి వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

-రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన ఆటో యూనియన్,గ్రామస్తులు
-అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ సౌకర్యం కూడా నోచుకోలేకపోతున్నాం
-కాచికల్ క్రాస్ నుంచి మేచరాజుపల్లి వరకు రోడ్డు పనులు ప్రారంభించి వదిలేశార
-కాచికల్ ఎర్రబెల్లి గూడెం గ్రామ ప్రజలు

సెప్టెంబర్ 14, (తెలంగాణ పత్రిక)



మండలంలోని కాచికల్ ఎర్రబెల్లి గూడెం మీదిగా మేచరాజుపల్లి వరకు రోడ్డు మంజూరు చేయించి పనులు చేయించాలని ఆటో యూనియన్ అధ్యక్షుడు ఓంగాళా సోమయ్య ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు భూముల శ్రీనివాస్ గుండబోయిన బాలకృష్ణ మహిళా సంఘం నాయకులు సుర ఎల్లమ్మ మంజుల ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కోరారు. ఆదివారం కాచికల్ క్రాస్ రోడ్డు వద్ద మాట్లాడుతూ జిల్లా నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెం గ్రామంలో ఆటో యూనియన్, గ్రామస్తులు కలిసి రోడ్డు దుస్థితి మారాలంటూ రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రోడ్డు మరమ్మతులకై రోడ్డు త్రవ్వకాలు ప్రారంభించారు, ఆ త్రవ్వకాలతో గుంతల మయంగా రోడ్లు, పడి రాకపోకలకు ఇబ్బందులు కలిగే విధంగా ఉన్నాయని అన్నారు. అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్ ఈ గ్రామాలకు రావాలన్నా పోవాలన్న ఎంతో సమయం పడుతుందని దీంతో రోగాల పాడిన వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీసం ఆ రోడ్లపై ఆటో నడిచే పరిస్థితి కూడా లేదని పట్టించుకున్న నాథుడు లేడంటూ ఆ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చెందారు. కాచికల్ ఎర్రబెల్లి గూడెం మేచ రాజు పల్లి వరకు రోడ్డు సౌకర్యం కల్పించి ప్రజలను ఆదుకోవాలని అన్నారు. బస్సు సౌకర్యలేక గ్రామస్తులు అనే ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు చదువుకునేందుకు మండల కేంద్రానిక చేరుకునేందుకు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండల కేంద్రానికి ఏ పని మీద నైనా గ్రామస్తులు వెళ్తున్నారని కనీసం ఆరోగ్యం బాగా లేకపోయినా మండల జిల్లా డివిజన్ కేంద్రాలకి పోవడానికి కూడా సరైన టైంలో. బస్సు సౌకర్యం లేక రోడ్డు సక్రమంగా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీసం ఆటోలో వెళ్దాం అన్నా ఆటో వెళ్లే లేని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కాచి కాచికల్ ఎర్రబెల్లి గూడెం మేచరాజు పల్లి వరకు రోడ్డు మంజూరు చేయించి రోడ్డు తొందరగా పనుల ప్రారంభించి మా ప్రాంత ప్రజలను కాపాడాలని తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగాలని తంబళ్ల దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు

సంగారెడ్డి సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డి జిల్లానారాయణ ఖేడ్ నియోజకవర్గం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సమావేశా0 అంబేద్కర్ భవన్లో జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల తుకారం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు, డి వి ఎం సి మెంబర్ పంబల్ల దుర్గాప్రసాద్ గారు విచ్చేసి మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామ, మండలాల్లో సమిష్టిగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు సాగలని, సామాజిక చైతన్యం దిశగా పనిచేయాలని, రాజ్యాంగ లక్ష్యాలైన ఉచిత విద్య,వైద్యం, న్యాయం అందరికీ అందేలా





ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాలు నిర్వహించాలి,ప్రతి కుటుంబానికి భూమి, ఇల్లు ఉండే విధంగా ప్రభుత్వ బాధ్యతగా పనిచేసే విధంగా చూడాలని,ఉద్యోగ, ఉపాధి కోసం, రిజర్వేషన్ల పెంపుకై పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా నాయకులు ఉప్పరి దేవదాస్, జె. మోహన్ రాజ్,భీమ్ సేన, మారుతి రావు, కాన్సీరామ్, ప్రశాంత్,విట్టల్ మరియు వివిధ మండలాల గ్రామాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రశ్నించే గొంతును నొక్కడమే ప్రజాపాలన

**- రైతు స్వయంగా యూరియా అందకనే ఆత్మహత్య యత్నం చేసుకున్నట్లు మీడియా కి తెలిపాడు**

**-చిత్తశుద్ధి ఉంటే సరిపడ యూరియా అందించేలా కృషి చేయండి**

**-ప్రతిపక్ష పార్టీ లపై ఎందుకు అక్కసు**

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, పంట ను బతికించుకోవడం కోసం రైతులు అహర్నిశలు క్యూ లైన్ లో నిలబడి యూరియా కోసం యుద్ధం చేస్తుంటే, అధికార పార్టీ నాయకులకు కనబడటం లేదా? అని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్ విమర్శించారు.



యూరియా కోసం రైతులు రాత్రనక, పగలనక, ఎండకు ఎండి, వానకు తడిసి అన్నమో రామచంద్ర అంటుంటే!, అధికార పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని ఆరోపించడం అర్థహితం. శనివారం కొత్తగూడ మండల కేంద్రం లో మల్లెల నర్సయ్య అనే రైతు యూరియా లేక, పంట చేతికి రాదని మనస్థాపం చెంది, పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకుంటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్షం పార్టీ అడ్డగోలు ప్రచారం చేస్తుందని ఆరోపించడం సిగ్గు చేటని బానోతున్ని ఎవరు నాయక్ అన్నారు. రైతు మల్లెల నర్సయ్య ను కుటుంబ సభ్యులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించినప్పుడు, రైతు మల్లెల నర్సయ్య స్వయంగా మీడియాకు యూరియ కొరత వల్లనే ఆత్మహత్యయత్నం చేసుకున్నట్లు తెలిపాడని అన్నారు. అనవసర రాజకీయాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజాపాలన అంటూ ప్రజలను రోడ్డు పాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కే దక్కిందని కొత్తగూడ టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి బానోతు నాయక్ ఎద్దేవా చేశారు.

# అసాంఘిక శక్తులకు దొంగలకు సీసీ కెమెరాలతో చెక్

**-అర్బన్ జిల్లా ఉపాధ్యక్షురాలు స్రవంతి సహకారంతో,**

**-సీసీ కెమెరాలు ప్రారంభించిన రవికుమార్ యాదవ్,**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 14,

ఆల్విన్ కాలనీ డివిజన్ ,ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీ ఫేజ్ -2 లో ఈరోజు,రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షురాలు స్రవంతి సహకారంతో కాలనీలో దొంగతనాలు,ఆకాంఘిక కార్యక్రమాలు జరగకుండా నియంత్రించడానికి నూతనంగా ఏర్పాటుచేసిన సీ.సీ కెమెరాస్ ని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్



యాదవ్ చేతుల మీదుగా సీసీ కెమెరాలు ప్రారంభించడం జరిగింది.కాలనీలో దొంగతనాలు జరగకుండా మనల్ని మనం రక్షించుకోవడానికి మూడవ కన్నుగా సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పోలీస్ శాఖ వారి అభ్యర్థన మేరకు అన్ని కాలనీలో ఇలాంటి కెమెరాలను పెట్టినట్లయితే నేరాల శాతం తగ్గుతుందని రవి కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేరింత పార్టీ సీనియర్ నాయకులు రామరాజు, నర్సింగ్ యాదవ్, ఆంజనేయులు విష్ణు సురేష్ చాంద్ భరత్ ,సత్య మూర్తి ,హరి ,వేణు ,వంశీ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# కోతులకు భయపడుతున్న గ్రామ ప్రజలు

**- అరుస్తే కరుస్తాం అన్న చందంగా మారిన కోతులు...**

**- కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలి...**

**- రోడ్లపైకి వెళ్ళుటకు జంకుతున్న ప్రజలు...**

**- పాఠశాలకు వెళ్లడానికి భయపడుతున్న విద్యార్థులు...**

కొల్చారం, సెప్టెంబర్ 14 /తెలంగాణ పత్రిక/

కొల్చారం మండల వ్యాప్తంగా కోతులు జనవాసాలలోకి గుంపులు, గుంపులుగా ఇండ్లలోకి ప్రవేశించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.కోతుల బెడద రోజురోజుకు పెరిగిపోతుంది. కోతులకు భయపడతున్న వివిధ గ్రామాల ప్రజలు, అరుస్తే కరుస్తామన్న చందంగా మారిన కోతులు , ఆకలితో అలమటిస్తూ,అడవులను



వదిలేసి గ్రామాల్లో ప్రజలపై దాడులు చేస్తున్నాయి. కోతుల దాడులలో గాయపడిన వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గ్రామాల్లో ఇంటి తలుపులు వేయడం మర్చిపోతే ఇక అంతే సంగతులు కోతులు ఇంట్లోకి ప్రవేశించి వంట సామాగ్రి, దుస్తులు,ఆహార పదార్థాలు చిందర-వందర చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. తమ అవసరాల కోసం ప్రజలు రోడ్లపైకి వెళ్లడానికి జంకుతున్నారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి భయపడుతున్నారు. వసతి గృహాలలో ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు కోతుల బారినపడి గాయాలైన సందర్భాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడద వల్ల మండల వ్యాప్తంగా రైతాంగానికి, వ్యవసాయ రంగానికి రక్షణ లేకుండా పోయింది. కోతులు ఆగం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి రక్షించాలని కొల్చారం మండలం వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# మిలాద్-ఉన్-నబీ సందర్భంగా దౌల్తాబాద్ లో అన్నదాన కార్యక్రమం

నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ : 14 (తెలంగాణ దిన పత్రిక)

హత్నూర మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన దౌల్తాబాద్ గ్రామంలో ఆదివారం ముస్లిం మైనారిటీ సోదరులు ఖిద్మాట్ ఏ కల్క్ అధ్వర్యంలో మిలాద్-ఉన్- నబీ పండుగను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వృద్ధులకు. వితంతులకు.ఖిద్మాట్ ఏ కల్క్ సంస్థ ఆధ్వర్యంలో పెన్షన్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ సతీష్.,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎమ్.ఏ.హకీమ్, బీఆర్ఎస్ మండల నాయకుదు ఆమ్రాది జగదీష్.మాజీ వార్డ్ సభ్యులు గౌస్ పాషా. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా గంగా జమునా తహెజీబ్ లా కలిసి మెలిసి ఉండాలని అన్నారు.మహ్మద్ ప్రవక్త ఆయన చేసిన త్యాగాలు,సేవల గురించి ప్రజలకువివరించారు. ప్రతీ ఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రహీం.నసీర్ పాషా. హాశం అలీ.. రఫీ ఉద్దీన్ ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమం. హత్నూర మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన దౌల్తాబాద్ గ్రామంలో ఆదివారం ముస్లిం మైనారిటీ సోదరులు ఖిద్మాట్ ఏ కల్క్ అధ్వర్యంలో మిలాద్-ఉన్- నబీ పండుగను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వృద్ధులకు. వితంతులకు.ఖిద్మాట్ ఏ కల్క్ సంస్థ ఆధ్వర్యంలో పెన్షన్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ సతీష్.,కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి ఎమ్. ఏ.హకీమ్, బీఆర్ఎస్ మండల నాయకుదు ఆమ్రాది జగదీష్. మాజీ వార్డ్ మెంబర్ గౌస్ పాషా. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా గంగా జమునా తహెజీబ్ లా కలిసి మెలిసి ఉండాలని అన్నారు.మహ్మద్ ప్రవక్త ఆయన చేసిన త్యాగాలు,సేవల గురించి ప్రజలకువివరించారు. ప్రతీ ఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రహీం.నసీర్ పాషా. హాశం అలీ.. రఫీ ఉద్దీన్ ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ బీసీ హాస్టల్ సిబ్బందిపై దాడి

కామారెడ్డి, సెప్టెంబర్ 14 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతిగృహం సిబ్బందిపై యువకుడు దాడి చేసి నానా హంగామా సృష్టించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వసతి గృహం పరిసరాలలో కి అనుమతి లేకుండా హాస్టల్లోకి ప్రవేశించి హాస్టల్ సిబ్బంది పై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేసినట్లు బాధితుడు నైట్ వాచ్మెన్ రవి పై చెయ్ చేసుకున్నట్లు వారు స్థానిక విలేకరులకు తెలిపారు. హాస్టల్ విద్యార్థులను వివరణ కోరగా తమ బంధువుల పిల్లలను హాస్టల్లో ఉంచుతూ వారిచే ఇతర పిల్లలను కొట్టిస్తూ హాస్టల్లో తరచూ సమస్యలకు కారకులవుతున్నారని, వీరి వల్ల ప్రతిరోజు భయపడుతూ ఉండవలసింది అని, ఇటువంటి వ్యక్తులను ప్రోత్సహిస్తున్న వారిని కఠిన చర్యలు తీసుకోవాలని , తమకు రక్షణ కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు. దాడికి గల కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఉన్నతాధికారులు స్పందించి ఎంక్వయిరీ చేసి హాస్టల్లో జరిగే ఇబ్బందులను తొలగిస్తూ తమకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## నర్మెట ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి

**-దాత రాళ్ల బండి వెంకట రమణ చారి**

నంగునూరు, సెప్టెంబర్ 14(తెలంగాణ పత్రిక):



ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని దాత రాళ్ల బండి వెంకట రమణాచారి అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట గ్రామంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ద్వారం వద్ద రూ.4.5లక్ష లతో నిర్మిస్తున్న గేటు పనులను దాత రాళ్ల వెంకట రమణాచారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తగిరెడ్డి దేశి రెడ్డి మాట్లాడుతూ నర్మెట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు దాత రాళ్ల బండి వెంకట రమణాచారి చేస్తున్న కృషి , ఆర్థిక సహకారం అభినందనీయమన్నారు. ఇప్పటి వరకు పాఠశాలలో భోజన శాలకు రూ.8.5లక్షలు, ప్రహరీ గోడకు రూ.60 వేలు అందించారని తెలిపారు. ప్రస్తుతం పాఠశాల గేటుకు రూ.4.5 లక్షలు వెంకట రమణాచారి అందిస్తున్నారని తెలిపారు. వెంకట రమణాచారికి విద్య పట్ల ఉన్న శ్రద్ధకు ఆయన దాతృత్వం నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుప్పాల నారాయణ, టీచర్ ఎండి రఫీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ముత్తంగి కృష్ణవేణి పాఠశాలలో యూకేజీ మదర్ టీచర్గా, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్గా 2010-11 నుంచి విధులు నిర్వర్తిస్తున్న లలిత ఎంపికయ్యారు. ముఖ్య అతిథులుగా ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాజేష్ మాట్లాడుతూ, “భవిష్యత్తు భారత పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండేలా తీర్చిదిద్దడమే మా లక్ష్యం” అని పేర్కొన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు

**-సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి**



పటాన్చెరు నియోజకవర్గ సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక



భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు నియోజకవర్గమని సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబి పురస్కరించుకొని.. ఆదివారం పటాన్చెరు పట్టణంలో ముస్లిం యువత ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ పురస్కరించుకొని పట్టణంలోని మహాత్మా గాంధీ పార్క్ వద్ద సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డిల ఆధ్వర్యంలో శీతల పానీయాలు, త్రాగు నీటి పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ మతాల సారాంశం ఒక్కటేనని.. ప్రతి ఒక్కరూ పరమత సహనం రూపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## అంధకారమయమైన 15వ వార్డు లోని కండ్లపల్లి రోడ్డు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 14



15 వ వార్డ్ కండ్లపెల్లి రోడ్డు లో గత కొన్ని రోజులుగా వెలగని విద్యుత్ దీపాలు.తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి జగిత్యాల పట్టణంలోని 15వ వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ చీకట్లో పలు విష కీటకాల మధ్య తిరుగుతున్నామని ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించగలరని కోరుతున్నారు. రోడ్లు కూడా అద్వాన స్థితిలో ఉండడం మూలాన చీకటిలో,కుక్కల స్వైర విహారం వలన ఇబ్బందులు పడుతూ వృద్ధులు,చిన్నపిల్లలు అత్యంత తీవ్ర పరిస్థితుల మధ్య రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలరని వార్డు ప్రజలు కోరుతున్నారు.

## విలీన దినోత్సవాన్ని ప్రజాపరిపాలన దినంగా జరపొద్దు:కూనంనేని




సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 'సెప్టెంబర్ 17'ను గత ఏడాది తెలంగాణ ప్రజాపరిపాలన దినంగా నిర్వహించారని, ఈ ఏడాది కూడా అదే పేరుతో నిర్వహించనున్నట్లు తమకు తెలిసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు తెలిపారు. అయితే విమోచన దినోత్సవాన్ని ప్రజాపాలన దినంగా నిర్వహించడం వల్ల నాటి చారిత్రాత్మక పోరాటాన్ని ఏ మాత్రం ప్రతిబింబించడం లేనందున "తెలంగాణ విలీన దినోత్సవం"గానే నిర్వహించడం సముచితమని పేర్కొన్నారు. ఇందుకు తగు నిర్ణయం తీసుకోవాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆదివారం లేఖ రాశారు. ఈ మేరకు ఆ వివరాలతో కూడిన ఒక ప్రకటనను కూనంనేని విడుదల చేశారు. నాటి మహత్తర తెలంగాణ స్వాతంత్ర్యోద్యమ, రైతాంగ సాయుధ పోరాట చరిత్రను రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాఠ్యాంశాలలో చేర్చాలని ఆయన సిఎంకు సూచించారు. అమరవీరుల స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, అందులో ఆనాటి పోరాటంలో అసువులు బాసిన అమరుల పేర్లను, ఫోటోలను ప్రతి గ్రామం నుంచి అధికారికంగా సేకరించి భావితరాలకు మార్గదర్శకంగా ఉండేలా స్మారక కేంద్రంలో మ్యూజియం ఏర్పాటు చేయాలని ఆ లేఖలో కోరారు. హైదరాబాద్‌లో నాటి పోరాట యోధులు రావి నారాయణ రెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి ఒకే చోట, దొడ్డి కొమరయ్య, షేక్ బందగీ, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ లాంటి ఆనాటి సాయుధ పోరాట యోధుల విగ్రహాలను ముఖ్య ప్రదేశాలలో ఏర్పాటు చేస్తే తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని కూనంనేని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. తొలి సార్వత్రిక ఎన్నికల్లో నెహ్రూను మించిన మెజారిటీ పొందిన ప్రజానాయకుడు రావి నారాయణరెడ్డి విగ్రహాన్ని పార్లమెంటులో పెట్టాలని కోరారు. నాటి తెలంగాణ స్వాతంత్ర్య పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచే విధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు, ప్రాజెక్టులకు నామకరణం చేయాలని సూచించారు. పలు సభలలో నాటి కమ్యూనిస్టు పార్టీ, నాయకులు చేసిన వీరోచిత పాత్రను శ్లాఘించడం, అలాగే వీరనారి చాకలి అయిలమ్మ పేరును మహిళా యూనివర్సిటీకి, తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టినందుకు కమ్యూనిస్టు పార్టీ తరపున ప్రత్యేకించి అభినందనలు తెలియజేస్తున్నామని సిఎంకు తెలియజేశారు. చరిత్రపై సంపూర్ణ అవగాహన ఉన్న వారిగా పై ప్రతిపానలను కూడా సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నానని కూనంనేని వెల్లడించారు.

## యూరియా కోసం రైతన్న గోస

-ఒక సంచి యూరియా కోసం వేకువ జాము నుండి వరసలో

-కొనుగోలు చేసి బ్లాక్లో విక్రయాలు



సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

యూరియా కోసం రైతన్న గోస ఇంత అంత కాదు, ఇంటిలో ఉన్న భార్యాభర్తల తో పాటు, తల్లిదండ్రులు వరుసలో నిలబడి యూరియా కోసం గోస తప్పటం లేదు. మండలంలోని రెడ్డి పేట, అన్నారం గ్రామాల్లో యూరియా పోలీస్ పహారాలో పంపిణీ చేశారు. కొద్దిసేపు మహిళా రైతులు మధ్య తోపులాట జరిగింది. ప్రతిరోజు దినచర్యగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు అవసరం లేకుండా యూరియాను కొనుగోలు చేసి రూ 500 నుండి 700 వరకు బ్లాక్లో విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు వెంటనే స్పందించి అలాంటి వారిపై చర్యలు తీసుకొని, కావలసిన రైతులకు యూరియా అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# అధికారులనే సవాల్ చేస్తున్న అక్రమ నిర్మాణదారుడు

-కూల్చినా... కూలిపోని ధైర్యం - తిరిగి నిర్మాణం స్టార్ట్

-అధికారుల కఠిన చర్యలకే బహిరంగ సవాల్

-పేదవాడి గుడిసె కూలగొట్టి... పెద్దమనిషి భవంతిని వదిలేస్తారా?

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 14:

దుండిగల్‌లో మున్సిపల్ లో ఓ వ్యక్తి అక్రమ నిర్మాణానికి తెగబడ్డాడు. మున్సిపల్ అధికారులు కూల్చివేసిన భారీ నిర్మాణాన్ని తిరిగి గంటల వ్యవధిలోనే నిర్మించడం సంచలనంగా మారింది. అనుమతులు లేకుండా చేపట్టిన ఈ నిర్మాణంపై అధికారులు చర్యలు తీసుకున్నా, ఆ వ్యక్తి ఏమాత్రం వెనక్కి తగ్గకుండా పనులు ప్రారంభించాడు. మున్సిపల్ అధికారులకు ముడుపులు అందించి యధాతథంగా నిర్మాణాన్ని కొనసాగిస్తున్నాడు. సెలవు రోజులను అదునుగా చేసుకుని, అధికారులకు సవాల్ విసురుతున్నాడు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు చేసే వారి భరతం పట్టడం కోసం రేవంత్ సర్కార్ హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. హైడ్రా ఏర్పాటు తర్వాత నగరంలో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై కొరడా ఝుళిపిస్తున్నారు. అధికారులు. ఫిర్యాదు అందితే చాలు రంగంలోకి దిగి.. విచారించి అక్రమ నిర్మాణం అని తేలితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా కూల్చి వేతలు చేపడుతున్నారు. మరి పేదవాడు ఎక్కడైనా చిన్న



రూముకట్టుకుంటే అక్కడ క్షణాల్లో వాలిపోయి హడావిడి చేసి కూలగొట్టే మున్సిపల్ సిబ్బంది, మరి అక్రమంగా నిర్మిస్తున్న భారీ భవంతులను ఎందుకు కూల్చడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. స్థానిక నాయకుల అండదండలు పుష్కలంగా ఉండడంతో రెచ్చిపోతున్నారు. మునిసిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణం చేపట్టారనే కారణంతో దుండిగల్ మున్సిపల్ సిబ్బంది, అధికారులు గండిమైసమ్మ పరిధి పిస్తా హౌస్ ఆపోజిట్ లో అనుమతులకు మించి నిర్మించిన స్లాబులను హైడ్రాలిక్ కట్టర్ల సహాయంతో తొలగించారు. అయితే అధికారులు చర్యలు తీసుకుని కనీసం ఒక్క రోజు కాదు కదా హాఫ్ డే అనగా 12 గంటలు కూడా గడవకముందే.. సదరు అక్రమ నిర్మాణదారుడు కూల్చిన చోట నిర్మాణం మళ్లీ మొదలు పెట్టి.. అధికారులు సవాలు విసిరాడు. అతడి చర్యలు చూసి స్థానికులు ఆశ్చర్యపోయారు. అధికారులంటే కాస్త కూడా భయం లేదని చర్చించుకోసాగారు. అధికారులు అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేసి కనీసం 24 గంటలు కూడా గడవక ముందే.. ఆ వ్యక్తి దర్జాగా తిరిగి నిర్మాణ పనులు చేపట్టడం చూసి ప్రతి ఒక్కరు ఆశ్చర్యంతో ముక్కున వేలేసుకున్నారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో పనులు కొనసాగిస్తున్నారు. అందుకే సదరు నిర్మాణదారుడు ఇంత ధైర్యంగా తిరిగి నిర్మాణ పనులు మొదలు పెట్టాడా.. లేదంటే అధికారులు తనను ఏం చేయలేరనే ఉద్దేశంతో ఇలాంటి పనికి పూనుకున్నాడా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. మరి అధికారులు ఇతగాడి తీరుపై ఎలా స్పందిస్తారో చూడాలి అంటున్నారు. కనీసం సీడీఎంఏ అధికారులైన ఈ ఘటనపై స్పందించి అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని స్థానికులు కోరుతున్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం హిందు ముస్లీమ్ లది కాదు

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

మోతె , సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 79 వ వార్షికోత్సవం సందర్భంగా మండల పరిధిలోని బుర్కచర్ల , సిరికొండ , విబలాపురం , నాగయ్య గూడెం గ్రామాలలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్మారక స్థూపాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ నైజాం నవాబ్ నిరంకుశంత్వానికి వ్యతిరేకంగా భూమి కోసం , భుక్తి కోసం , వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం 1946 నుండి 1951 వరకు చారిత్రాత్మకమైన పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని అన్నారు.225 సంవత్సరాల పాటు హైదరాబాద్ సంస్థనన్ని నిజాం నవాబ్ పరిపాలన చేసినరాని అన్నారు.మీర్ ఉస్మాన్ ఖాన్ పాలనలో హైదరాబాద్ సంస్థనం లోనిప్రజలపై వేధింపులు , మహిళలను చిత్ర హింసలకు గురి చేశారాని అన్నారు.నైజాం నవాబ్ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడినరాని అన్నారు.ఉర్దూ భాషాను ప్రజలపై బలవంతంగా రుద్దలానే ప్రయత్నలకు వ్యతిరేకంగా పోరాడినారని అన్నారు.వెట్టిచాకిరీ తో ప్రజలను దోచుకునే వారని అన్నారు.రైతులు పండించిన పంటలను పన్నుల రూపంలో దోచుకునే వారని అన్నారు.భారత సైన్యాలు నిజాం రాజును లొంగదిసుకున్నారని , తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్రను హిందూ, ముస్లింల పోరాటంగా బీజేపీ చెప్తుందని అన్నారు. చరిత్రను వక్రీకరించి బీజేపీ పబ్బంగడుపుకోవాలని చూస్తుందని అన్నారు.ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ప్రజలు గ్రామాల్లో సంఘం ఏర్పాటు చేసుకుని ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు సాగినరాని అన్నారు.రైతుల పంటలకు కజేయాలనే నైజాం నవాబ్ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలు విరోచతంగా పోరాడినరాని అన్నారు.దొడ్డి కొమురయ్య అమరత్వంతో హైదరాబాద్ సంస్థణంలో ప్రజలు సాయుధ పోరాటాన్ని ఉధృతం చేసినరాని అన్నారు.తెలంగాణ రైతంగా సాయుధా పోరాటం 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిందని అన్నారు.4000 మంది ప్రాణాలు కోల్పోయినరాని అన్నారు.3000ల గ్రామాల్లో స్వయం పాలన ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. వెట్టిచ్చాకిరికి వ్యతిరేకంగా పోరాడి నరని అన్నారు. వడ్డీ రేట్లు తగ్గించారాని, అడవులపై గిరిజనులకు పూర్తి హక్కులు వచ్చినాయని అన్నారు.రజాకార్ల ఆగడలను అడ్డుకునేందుకు ప్రజలు పోరాటాలలోకి వచ్చారని అన్నారు.తెలంగాణ సాయుదా పోరాటం వలన దేశ వ్యాప్తంగా ఉన్న అనేక సంస్థలను భారత ప్రభుత్వంలో విలీనం చేసినరాని అన్నారు. దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలకు మార్గదర్శిగా తెలంగాణ రైతంగా సాయుధ ఉందని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఏనాడు బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాల్గొనలేదని అన్నారు.కానీ నేడు తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు.తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, నాగం మల్లయ్య, చెరుకు శ్రీను, కొండ రాములు, డివైఎఫ్ఐ మోతే మండల కార్యదర్శి వెలుగు మధు, నాయకులు కాంపాటి జానయ్య, బోడ పట్లహుస్సేన్, ములకలపల్లి నరసయ్య, పల్లె మరియమ్మ, వాడగల సామ్రాజ్యం, మక్కా అచ్చయ్య, ధరావత్ రామ్మూర్తి, వాడగల రామచంద్రు, మేకర బోయిన వెంకన్న, చేజర్ల కనకయ్య, ములకలపల్లి పాపులు, ఇరుగు మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ గెలల అన్లోడ్ కి అర్ధరాత్రి దాటుతుంది

దమ్మపేట తెలంగాణా పత్రిక సెప్టెంబర్ 14





దమ్మపేట మండలం, అప్పారావుపేట లో గల టీ.ఎస్ ఆయిల్ ఫెడ్ పామాయిల్ ఫ్యాక్టరీలో రాత్రి 10 గంటల దాటిన తర్వాత రైతులకు తీసుకువచ్చిన పామాయిల్ గెలలను అన్లోడ్ చేయడానికి అనుమతించక పోవడంతో ముందస్తుగానే రైతులు వెళ్తున్నప్పటికీ వారి గెలలు ఫ్యాక్టరీలో అన్లోడ్ చేసే సమయం ఎక్కువ అవుతుందని ఆవేదన పడుతున్నారు. రాత్రి తొమ్మిది గంటలకు రైతు వెళ్తే ఒంటి గంటన్నరకు అన్లోడ్ అవుతుంది అన్నారు. ఇన్ని గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితి తో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన సదుపాయాలు లేక తీవ్ర అవస్థల పడుతున్నాము అని, రైతులకు సరైన సదుపాయాలు కల్పించి గెలలను త్వరగా అన్లోడ్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని టిఎస్ ఆయిల్ యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# 26 మంది ప్రాణాలకంటే డబ్బే ఎక్కువైందా.. అసదుద్దీన్ ఒవైసీ

సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక



పహల్గాం దాడి తర్వాత పాక్‌తో క్రికెట్ మ్యాచ్ ఎలా ఆడుతారని ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. మతాన్ని అడిగి మరీ 26 మందిని దారుణంగా కాల్చి చంపారని ఆయన గుర్తు చేశారు. ఆయన ఓ మీడియాతో మాట్లాడుతూ పాకిస్తాన్, భారత్ క్రికెట్ మ్యాచ్‌పై తీవ్రంగా స్పందించారు. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని చెప్పిన మోడీ మాటలను ఆయన గుర్తు చేశారు. క్రికెట్ మ్యాచ్ ఎలా జరుగుతుందో చెప్పాలని అసదుద్దీన్ ప్రధాని మోడీని నిలదీశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది అమాయక పౌరులు మరణించిన నేపథ్యంలో ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని ప్రతిపక్షాలు, బాధిత కుటుంబాలు డిమాండ్ చేసున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ 26 మంది పౌరుల ప్రాణాల కంటే డబ్బే ఎక్కువ విలువైందా? అని నిలదీశారు. దీనికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాకిస్థాన్‌తో అన్ని సంబంధాలు తెంచుకున్నప్పుడు, నీటి ఒప్పందాలు కూడా రద్దు చేసుకున్నప్పుడు క్రికెట్ మ్యాచ్ మాత్రం ఎందుకు ఆడుతున్నారని ప్రశ్నించారు. పహల్గాం బాధితులకు మోడీ ఏం సమాధానం చెబుతారని అన్నారు.